
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



28-11-80

ఒక రూపాయి



"అమృతకలశం" లో
కవిత, మంజుభార్గవి

అర్థాంతరంగా ఏమన్నా వస్తే మీరు తట్టుకోగలరా?



రేపటి సంగతి ఆలోచించండి. మీ జీవితంలో కేవలం అది మామూలు రోజే కావచ్చు. ఒకవేళ అనుకోకుండా ఏదైనా జరుగుతే మరి. అనుకోకుండా ఏదైనా వ్యాధి, ప్రమాదం ఎదురయితే, జరూరుగా ఏమైనా బిల్లులు చెల్లించవలసివస్తే. అలాంటి సందర్భాల్లో పని జరగడానికి మీ చేతిలో డబ్బుండాలి ఎక్కడో ఇరుక్కుపోయి చేతికందని డబ్బుకాదు. సులభంగా, త్వరగా మీ చేతిలో పడే డబ్బు కావాలి.

అందుకే మరి మీరు బ్యాంక్‌లో పొదుపు చేయాలి. మీకు కావాల్సినప్పుడు మీరు ఋణం తీసుకోవచ్చు లేదా మీ డబ్బునంది తిరిగి తీసుకోవచ్చు. మీకు బాగా అవసరం కలిగినప్పుడు సులభంగా డబ్బు చేతిలో పడే అనువు.

నేడే పొదుపు చేయడం మొదలెట్టండి. రేపు అర్థాంతరంగా ఏమైనా రావచ్చు. భారతదేశంలో 30,000 పైగా బ్రాంచీలు గల ఏ ప్రభుత్వ యాజమాన్య బ్యాంక్‌లోనైనా సరే పొదుపు చేయండి.


జాయింట్ పబ్లిసిటీ కమిటీ
ప్రభుత్వ యాజమాన్య బ్యాంకులు


మెంబర్ బ్యాంకులు

అలహాబాద్ బ్యాంక్ • ఆంధ్రా బ్యాంక్ • బ్యాంక్ ఆఫ్ బరోడా • బ్యాంక్ ఆఫ్ ఇండియా • బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర • కెనరా బ్యాంక్
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా • కార్పొరేషన్ బ్యాంక్ • దేనా బ్యాంక్ • ఇండియన్ బ్యాంక్ • ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ • న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ • పంజాబ్ నేషనల్ బ్యాంక్ • పంజాబ్ & సింద్ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ & జైపూర్ • స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ • స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ • స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా • స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర • స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్కూర్ • సిండికేట్ బ్యాంక్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా • యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా • యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ • విజయా బ్యాంక్.

ప్రభుత్వ యాజమాన్య బ్యాంకులు–మీ దైనందిన జీవితంలో ఎడతెగని బంధం, ఆత్మీయం.

Imageads-JFC-80312 A/TL







ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 28–11–'80
రౌద్రినామ సం. కార్తీక బ. సప్తమి
సంపుటము 74 : సంచిక 11
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 54-60
ఆరు మాసాల చందా రు. 27-30
విడి ప్రతి వెల ఒక రూపాయి
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ—520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ
'వంశవృక్షం'లో జ్యోతి

కథలు :

పొగ మంచు ...
ప్రేమిస్తే ఏమౌతుంది?
(పెద్ద కథ ప్రారంభం!) ... 34
బొద్దెంకలు ... 40
సలహా ... 45
తప్పెవరిది ? ... 52

సీరియల్ కథలు :

ప్రేమ తీర్థం ... 12
స్పందన ... 20

వ్యాసాలు, శీర్షికలు :

లోకం పోకడ — 4, వారఫలం, ఉత్తరాలు — 5, ఫాలాక్షుని డైరీ — 11, బొమ్మల మహాభారతం — 19, సినిమా — 26, ప్రశ్నావళి — 49, హైదరాబాద్ నోట్ బుక్—50, ధర్మపథం—56, అవీ-ఇవీ-అన్నీ-58.

వారఫలం

28-11-1980 శుక్రవారం మొదలు
4-12-1980 గురువారం వరకు

మేషం : ఆలోచనలు క్రమంగా ఒక రూపానికి వచ్చి ఫలించే అవకాశాలున్నాయి. రాజకీయవాదులకు ఉత్తమ ఫలదాయకమైన వారం. వ్యాపార లోపం లేదు. రావలసిన ధనం అందే మార్గమున్నది. రాశికి ఆరింటగల 'శని' సర్వ విధాలా మీకు అనుకూల దాయకుడే. స్త్రీలకు:— నూతనోద్యోగావకాశాలు, ఒక వేళ కొత్తగా ఉద్యోగం లభించటం చెప్పదగిన వారం.

వృషభం : ఆరోగ్య భంగం కనిపించే గ్రహ స్థితి ఉన్నా, మనస్సు ఉత్సాహంగా ఉంటుంది. ధనాదాయానికి ఆక్షేపణ లేదు. అప్రయత్నంగా ధనాదాయమున్నది. వ్యాపారం బాహాటంగా చేయ వచ్చు. క్రయ విక్రయాలలో లబ్ధి గలదు. స్త్రీలకు ప్రయాణం ద్వారా కార్య సాధన, విద్యా యోగ్యత సిద్ధించే వారం.

మిథునం : నేత్ర వ్యాధిగాని, కండ్ల మూలాన యిబ్బందిగాని చెప్ప వీలైనవారం. అంటే వయసు మీరిన వారు యింకా జాగ్రత్త వహించాలని అర్థం. ఇక వ్యాపారం చేసే వారికి యిబ్బందులున్నా, లాభ సంపాదనకు అనుకూల వారమే. హితుల వలన లాభం గల వారం. స్త్రీలకు : ఉన్నత విద్యాయోగ్యత ఉద్యోగ లాభం సమకూర్తుతుంది.

కర్కాటకం : వ్యవహార దక్షతగల వారు, వ్యాపార దక్షత ఉన్న వారు, రచనా విధానంలో పటిష్టత గలవారు, భావనా విధానంలో నేర్పరులు బాగా విజృంభించి, కృషి చేయండి. రచనలమూలాన, రాజకీయ వ్యవహారాలలో అధికంగా జోక్యమున్న వారికి లాభ దాయక వారం. ధనాదాయమున్నది. స్త్రీలకు : వ్యాపార వ్యవహార రంగాలలో, గ్రంధకర్తృత్వంలో ప్రగతి కన్పిస్తుంది.

సింహం : పేరు అభివృద్ధి చేందేమార్గమున్నది. సంఘ సేవలో పేరు తెచ్చుకుంటారు. వస్తువులు పోగొట్టుకునే అవకాశం, జంతు భయమో, వాహన ప్రమాదమో ఉండగలదు. జాగ్రత్త! ఆరోగ్యం కూడా బాగా చూచుకోవాలి. స్త్రీలకు: కోర్టు వ్యవహార జయం, నష్ట ద్రవ్య ప్రాప్తి, నూతనోద్యోగాభిలాష ఫలించే మార్గమున్నది.

కన్య : 'శని' రాశిస్థితుడు. ఆరోగ్యం చూచుకోవటం అవసరం. కుటుంబవ్యవహారాలు ఒక రేవుకు రాగలవు. దూరదృష్టి అవసరం. ప్రయాణాల్లో వస్తువులుపోగొట్టుకుంటారేమో! జాగ్రత్త! వ్యాపార మూలకమైన ఆదాయం ఒక విధంగా ఆశాజనకమే. స్త్రీలకు : కుటుంబానందం, పేరు పెంపులుండే వారంగా భావించాలి. అధికారుల అభిమానాన్నిపొంద గల వారం.

తుల : ఏడున్నర సంవత్సర 'శని' బాధ చవి చూడగలరు. శత్రు రోగ ఋణ బాధ అధికం. ఆరోగ్యం బాగా లోపిస్తుంది. అనవసర గొడవలుండ గలవు. 'హాని జరుగుతుందేమో!' అనే భయంకూడా కనిపించే వారం. ముఖ్య గ్రహ చలనం ఏవిధంగా ఉపకారిగాదు. స్త్రీలకు : ఉద్యోగాభివృద్ధి, పత్రికా గౌరవం, సభా కార్యక్రమంలో జోక్యం ఉండగలదు.

వృశ్చికం : మీ తాలూకు వ్యాపార వ్యవహారాలు బాగా అభివృద్ధికి తీసుకపోయేలాగుంటాయి.అనవసర మైన వ్యవహారాలలో తల దూర్చకండి. కుటుంబ సభ్యులతో శుభ కార్యాచరణను గూర్చి ఆలోచించ గలరు. దాయాదులను గూర్చిన వ్యవహారాలు కూడ మీపైన పడే అవకాశమున్నది. ఎలాగైనా ధనాదాయంగల వారంగా గ్రహింపగలరు. వృధా త్రిప్పట కూడా సంభవమే. స్త్రీలకు : శారీరక శ్రమ, మానసికాందోళన, స్వల్పాదాయంగలవారం.

ధనస్సు : ఆత్మీయులు యిల్లు చేరుతారు. చాల కాలంగా విరోధపడిన వారు దగ్గరకు రాగలరు. అనవసరంగా వ్యాపార రంగాన ఏవో పేచీలు తల ఎత్తనున్నవి. శత్రు వర్గీయుల బెడద కూడా ఉండ వచ్చు. వాహన ప్రమాదము ఉండగలదు. బహు జాగ్రత్తగా రాకపోకల్లో సంచరించాలి. స్త్రీలకు : వారం మొదటి రెండు రోజుల్లో ధనాదాయం, గౌరవం సంభవం.

మకరం : ఆలోచించి చేసే పనులలో మీకు న్యాయమే చేకూరుతుంది. కళా రంగ ఖ్యాతి అతిశయింపగలదు. లలిత కళలలో ప్రావీణ్యం ఉన్న వారికి నతనావకాశాలుంటాయి. కొత్త వస్తు సేకరణకు అనువైన వారం. అష్టమ శని గ్రహ బాధ తొలగింది. స్త్రీలకు : వ్యాపార, వ్యవహార, కుటుంబ వ్యవహారాలలో ప్రగతి కనిపిస్తుంది.

కుంభం : చాలా కాలంగా ఆగిపోయిన వ్యాపారానికి ఒక విధంగా అనుకూల వాతావరణం అమరే సూచన కలదు. భారీ వ్యాపారమయితే, బహుముఖాలుగా లాభదాయకం. జాయింట్ వ్యాపారం కూడా ఫలితమివ్వనున్నది. స్త్రీలకు : ఉన్నత విద్యార్హతకు అనుకూలం.ఆదాయంగలదు.ఆనందకరమైన వారం.

మీనం : పదిమందిలో పేరు తెచ్చుకుంటారు. వ్యాపారంలో లోపంగాని, వ్యవహారాలలో పొరపాట్లు గాని, దొర్లే మార్గం లేదు. గ్రహానుకూలతగల వారం. పది మందిలో మీకు పెద్ద పీట వేయవలసిన సమయం. కళా కారులకు అవకాశాలుంటాయి. స్త్రీలకు : అర్జన, లాభం శుభ సూచన, గృహానందం గల వారమే.

— విద్వాన్ కోట సత్యారంగయ్యశాస్త్రి



ముఖచిత్రం

7.11.80 సంచికమీద మీరు ప్రచురించిన కథాకళి ముఖచిత్రం చాలాబాగుంది. సినిమా నటుల ముఖచిత్రాలు చూసిచూసి విసిగిపోయిన మాకు ఇది ఆనందాన్ని కలుగజేసింది.

మువ్వల మురళి సీరియల్ ముగింపు ఏమంత బాగాలేదు. దోమలు అనే కథ చక్కగా ఉంది. డా. సి. నారాయణరెడ్డిగారి కవిత కోకిలలు క్యూలో చాలా బాగుంది. కొన్నివంటింటి చిట్కాలు శీర్షిక పని తలకు ఉపయోగకరమైనది. వారం వారం ఇటువంటి చిట్కాలు ప్రచురిస్తే బాగుంటుంది.

గవిని రామలక్ష్మి [అత్తిలి]

* * *

"కథాకళి" ముఖ చిత్రంతో వెలువడిన 7—11—80 నాటి ఆంధ్రపత్రిక ఆహా ! ఏమి చూడముచ్చటగా ఉందో ! తలచుకుంటేనే నాలో కోటి ఆనందపు తరంగాలు వెల్లివిరిశాయి. అప్పుడప్పుడు ఇలాంటి ముఖచిత్రాలు అందించి మాకు రిలీఫ్‌ను కల్గించండి !

"నమ్మలేని నిజం" చదివి చాల బాధపడ్డాను. సీత ఇష్టంలేని వానిని చేసుకుని సుఖపడలేక పోయింది. ప్రేమించిన వానితో అన్ని సుఖాలు పొందాలని కట్టుకొన్న భర్తని చంపించింది. చంపినా ఫలితాన్ని దక్కించుకోలేక పోయింది. ప్రేమించినవాన్ని పొందలేక పోయింది. ఇటు కట్టుకున్నవాన్నిదూరం చేసుకుంది.లోకంలో ఇలాంటి మనస్తత్వం కలవారుంటారా ? అని పించింది.

కందిగట్ల ప్రభాకర్ [జనగామ]

దీపావళి సంచిక

14—11—80నాటి దీపావళి సంచిక కార్టూన్ ముఖచిత్రంతో ముస్తాబై, కడుపుబ్బ నవ్వించే కార్టూన్లతో మమల్ని ఆనందపరిచింది. సామాన్యుడి సుఖగుడులో వీరాజీగారి దీపా లెవడెట్టగలడు? కవిత బాగుంది. లక్ష్మీకొండ,రాణి [పెద్దచెల్మెడ]

కథలు

7.11.80 నాటి కథాకళి ముఖచిత్రం ఎంతో ఆకర్షణీయంగా ఉన్నదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. ఇందులోని ధర్మపథం చాలబా వుంది. కథలు మంచివి ప్రచురించినందుకు ధాంక్సు. కొత్త సీరియల్ స్పందన మా అందరికి నచ్చింది.

మూర్తి సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ [గుడివాడ]

* * *

కథలలో నమ్మలేని నిజం, మనుషులు—విలువలు ఈ రెండు కథలు చాల బాగున్నాయి.

సి.హెచ్. కమాల్, పట్నాయక్ [జయపురం]

(58 వ పేజీ చూడండి)

సాగనంపు



భాగవతుల గాయత్రి

"మమ్మీ ... రేష్మాకి మమ్మీ ఆయీ" కేక వేశాడు హాల్లోంచి సుధీర్.

"ఆయియే... సుష్మాజీ... ఆయియె..." అంటూ చెయ్యి తుడుచుకుంటూ వంట గది లోంచి వచ్చిన సుశీల ఆమెను లోనకాహ్వానించి కూర్చోపెట్టింది.

"ఏమ్చి సేస్తుంట్రి ?..." యాసగా తెలుగు ఉచ్ఛరిస్తూ వంట గదిలోకి తొంగి చూసింది సుష్మాశర్మ.

"ఏమీ లేదు... ఈ రోజు సుధీర్ యింటర్వ్యూ కని బొంబే వెళ్ళాలి కదా! అందుకని యిడ్లీ చేస్తున్నాను—" అంది సుశీల.

"అఛ్ఛా !..." అంది సుష్మా. ఆ పైన సంభాషణ ప్రాంతీయ భాషైన హిందీలోనే సాగింది.

ఆ యిద్దరి స్త్రీలకు సుమారు నలభై అయిదు సంవత్సరాలకు అటూ యిటూగా వుంటుంది. కాని, సుశీల అనబడే ఆమె మరి అయిదేళ్ళు పెద్దదాని లాగాను, సుష్మా 'శర్మ' అనబడే స్త్రీ మరి పదేళ్ళు చిన్నదాని లాగనూ కనబడుతారు. వారి భర్తలు గత పాతికేళ్ళుగా ఒకే ఫర్మ్‌లో బాధ్యతగల పెద్ద ఉద్యోగాల్లో ఉన్నవారే. సుశీలకు సుధీర్ ఒక్కడే కొడుకు. సుష్మకు ఇద్దరు... అమ్మాయి రేష్మా, అబ్బాయి బాబీ పదేళ్ళవాడు. మోహన్‌శర్మ అచ్చమయిన తెలుగువాడు. బెనారస్‌లో చదువుకునేటప్పుడు పంజాబీ సుష్మను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. వారి వివాహం యిరు కుటుంబాల వారికీ అంత ఆమోదయోగ్యం కాకపోవడంతో వారికి బంధు ప్రేమలు లేవు. వున్నదల్లా మిత్రులే. ఇరువురూ ముచ్చటయిన జంట... ఆదర్శదంపతులనీ... అధునాతన భావాలు కలిగి పరస్పర అవగాహన కలిగి కాపురంచేస్తున్నారని మిత్రులందరి అభిప్రాయం.

"నేనిక వెళతాను. రాత్రికి బాదంఖీర్ చెయ్యమని రేష్మా గొడవచేస్తోంది. వాళ్ళడాడీ 'సన్‌డే' కదా సరోతాల్లు మటర్ పనీర్ చెయ్యమని చెప్పి వెళ్ళేరు. నే వెళ్ళి వాటి ప్రయత్నం చూడాలికదా. ఎంత 'కుక్' వున్నా మనం చూడకపోతే వాళ్ళు సరిగ్గా చెయ్యరు" అంటూ లేచింది.

'కూర్చోండి, రెండు ఇడ్లీలు తిని వెళ్ళవచ్చు' అంది సుశీల ఆప్యాయంగా.

"నో థాంక్స్. మీరు ఆ ఇడ్లీలకు రుబ్బి అంత శ్రమపడి మళ్ళీ చెట్నీచేసి—బాప్‌రే ! నేనైతే చెయ్యాలేను, తినాలేను." అంది గల గల నవ్వుతూ పెద్ద జోక్ చేసినట్టు.

సుశీలమొహం చిన్నబుచ్చుకొంది. బలవంతం మీద 'టీ' తాగి వెళ్ళింది సుష్మ. ఆవిడని సాగనంపి తిరిగి పనిలో పడుతూ అనుకొంది సుశీల— 'ఈవిడెప్పుడూ యింతే. అం తా సూకిరాలు— పాపం ఆ శర్మకి పెడితే కళ్ళకద్దుకు తినేవాడు... ఏంచేస్తాంలే, చేసుకున్నవారికి చేసుకున్నంత మహదేవ! అన్నారు ఆ వెర్రి బ్రాహ్మడు తెలుగు తిండంటే

ప్రాణం పెడతాడు. పెళ్ళయిన క్రొత్తలో తన భార్యకు తెలియకుండా వచ్చి నాచేత గోంగూర పచ్చడి, వంకాయ మెంతికూర చేయించుకొని తిని వెళ్ళేవాడు. కానీ ఎన్నాళ్ళని ? ఇప్పుడు అతడు కూడా వాళ్ళ పంజాబీ తిండికే అలవాటు పడిపోయాడు. ఎంతసేపూ 'మేమైతే అంత నెయ్యి వేసి చేస్తాము—ఇంత రుబ్బి కలిపి వండుతాము' అని గొప్పలేగానీ భర్తకేని యిష్టమో నేర్చుకు చేసి పెడదామనే చింత లేదాయె ఆమెకు! పైగా 'మద్రాసీ' వంటలన్నీ చవక బారువని అమూల్య అభిప్రాయం వెలుబుచ్చుతూ వుంటుంది.'

'అమ్మా ! నాకు టైమయిపోతోంది.' అంటూ సూట్‌కేస్ పట్టుకొని తయారయ్యాడు సుధీర్.

'ఆఁ ఆఁ వచ్చే ఇదిగో ఈ డబ్బాలో ఇడ్లీలు,చట్నీ వేశాను. ఇందులో రవ్వలడ్డూలు పెట్టేను.' అంటూ అందించింది.

'మమ్మీ! ఏంటివన్నీ? నేనేం చిన్నపిల్లడినా, తోవంతా తింటూ కూర్చుందికి ? ఆకలేస్తే ఏ స్టేషన్లోనో కొనుక్కుంటాలెద్దూ'' అంటూ డబ్బాలని టేబులుమీద పెట్టేశాడు.

'అయ్యోరామా నేను ప్రొద్దుట నుంచీ గుండా పిండీ అయి చేస్తే పట్టికెళ్ళకుండా వెళ్ళిపోతావా' అంది కోపం, బాధ మేళవిస్తూ.

'సరేలే. తే' అంటూ వాటిని ఎయిర్ బేగ్‌లో వేసుకొని తల్లికి నమస్కరించి సాగిపోయాడు.

* * *

సుధీర్‌కి ఉద్యోగం దొరికి ఆరునెల్లయింది. దసరా పండుగకి సెలవు తీసుకొని వస్తానని రాశాడు. వచ్చినప్పుడు అతడి వుద్దేశం తెలుసుకొని ముహూర్తం పెట్టించమని, తమ్ముడికి రాయాలని సుశీల అభిప్రాయం. ఆమె తమ్ముడి కూతురు సుభద్రను సుధీర్‌కి చేసుకోవాలని ఆమె కోరిక. కాని సుధీర్ పట్నంలో పెరగటంవల్లా... మేనరికాలంటేఅయిష్టతవల్లా మనసులో ఆపిల్లంటే అట్టే యిష్టం పెంచుకోలేదు. ఎవరికివారు సమయం వచ్చినప్పుడు చెప్పవచ్చులెమ్మని ఆ విషయం ప్రస్తావించలేదు.

పండగకు నాలుగు రోజులు ముందుగానే వచ్చేడు సుధీర్. అతడి రాక ముందే తెలిసిన దానిలా అతడు దిగిన అరగంటకే వచ్చి వాలింది రేష్మా. తెల్లగా మిసమిసలాడుతూ స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లో బాబ్డ్ హెయిర్‌తో అచ్చు తల్లి పోలికలోనే సుష్మకి చెల్లిలా వుంటుంది రేష్మా.

'అరె... ఆగయక్యా... మేరీ చిట్టీ మిలీ క్యా సుధీర్...' అంది వస్తూనే.


సుశీల మనసులో తృళ్ళి పడింది. 'ఈపిల్ల వీడికి వుత్తరమెందుకు రాసింది ? !' అని ఆమె మనసులోనే బాధపడింది. 'ఆ... చిన్నప్పటి నుంచీ కలిసి ఆడీపాడీ పెరిగేరు. ఇంతలోనే ఏమయ్యింది?' అని సమర్థించుకొంది మళ్ళీ. 'అంతే అయి వుంటుంది. అయినా యీ కాలంలో యిలాంటివి మామూలే.' అని సర్ది చెప్పుకొంది. అయినా ఆమె తల్లి మనసు వారిని గమనించడం మానలేదు. ఇదివరకటిలా చూడలేక పోతోంది వారి చనువును. 'అప్పుడంటే చిన్న పిల్లలు. ఇప్పుడు యుక్తవయస్సు వచ్చి కూడా హద్దు లేకుండా ఏమిటి చనువు? 'అని విసుక్కుంది తనలో తానే. చటుక్కున సుష్మ... శర్మల వివాహం గుర్తుకొచ్చింది ఆమెకు.

'కొంపతీసి వీడు కూడా ఆ శర్మ లాగే మోజులోపడి...ఛీఛీ వాడలాంటి వాడు కాదు. ఏమో ఎవరు చెప్పగలరు ? వీడికి అల్ట్రా మోడరన్ అమ్మాయిలన్నా, ఇప్పటి కల్చరన్నా తగని మోజు. రేపు 'అమ్మా, నేను రేష్మనే పెళ్ళాడుతాను' అని వాడంటే తనేం చెయ్యగలదు ? పూర్వం వాళ్ళలా నూతిలో దూకుతాను, ఉరిపోసుకుంటాను అంటే లొంగే ఘటాలు కారిప్పటి పిల్లలు.

పైగా అభ్యంతర పరచడానికి తనకేసిగ్గు ! 'అంత సంకుచితురాలా మిసెస్ రాఘవ' అని నలుగురూ నవ్వరూ ? ఇంత పెద్ద స్టేటస్‌లో వుండి సొసైటీ లేడీగా చెలామణి అవుతూ కొడుకు పెళ్ళికి తగువేలా పెట్టుకుంటుంది తను 'పిర్లీ' గా ! కులాంతర మతాంతర వివాహాలకు తను విరోధి అని కాదుగాని వాటిని అర్థం చేసుకొని సదవగాహనతో ఒకరి అలవాట్లనూ, సాంప్రదాయాలనూ మరొకరు గౌరవించినప్పుడే వాటి సార్థక్యత !. లేకుంటే ప్రతిదానికీ ఒకరినొకరు కించపరుచుకొంటూ తమ ఆధిక్యతనే నిలుపుకోవాలని ఆరాటంతో యిల్లుని నరకంగా చేసుకొనేవారు ఎందరు లేరు ? "రేష్మ తల్లి పోలిక ! ఎంతసేపూ ఆడంబరం తప్ప ఆలనా పాలనా తెలియదు. రేపు సుధీర్, అతని సంతానం సుఖపడతారా ఈమెతో!'' సుశీల మనసంతా గందరగోళమైపోయింది.

ఆమె మనసు గతాన్ని తవ్వుతోంది. 'సుష్మ కాపురానికొచ్చినప్పుడు ఒకేక్వార్టర్స్‌లో వుండే తాము తరచు కలుసుకొనేవారు. శర్మ కూడా తన భార్యకు తెలుగు నేర్పమనీ, తెలుగు వంటలు చెప్పమనీ అనేవాడు. సంతోషంతో ఒప్పుకొంది సుశీల. కానీ రాను రాను సుష్మకి సుశీలకు స్వభావాల వైరుధ్యం వల్ల ఆత్మీయత పెరగలేదు ఇద్దరి మధ్యా. ప్రతిదానికీ సుష్మ గొప్పలు చూస్తే ఒళ్ళు మండేది సుశీలకు. "మా పంజాబ్‌లో యిలా తినరు. మా వాళ్ళు మీరు కట్టే చీరలని 'ధోతీ' అంటారు. చాలా ఖరీదయిన వాటినే మేం 'సాడీ' అంటాము. మీరు కట్టే చీరలని మా 'దేశం'లో దాసీలు కూడా కట్టుకోరు!''

''మీ శర్మభాయీతో నేను పెళ్ళయిన



పొగమంచు

కొత్తలో వాళ్ళ ఊరు వెళ్ళేను. అక్క ప్రొద్దుటే వాళ్ళ ఆంటీ నాకు బెడ్‌కాఫీపట్ట కొస్తే ఆవిడను నేను 'దాసీ'దనుకొన్నాన నిజం. మీరు నమ్మరు గానీ ఆ ఊళ్ళో ఆయ బంధువులందరూ చాలా మోటుగా అనహ్యం వుంటారు.''ఇలా సాగేది ఆమె ధోరణి. శర ఎదురుగుండానే ఆమె అతని బంధువుల ములకనగా మాట్లాడుతున్నా నవ్వుతు భరించే అతడినిచూసి 'ఎంతసహనం ఈమా వుడికి ?' అనుకొనేది తను.

రేప్పొద్దున్నసుధీర్ కూడా అలాగే...రేష మాటలనుభరిస్తూ సమర్థిస్తూ...ఛఛతలు కుంటేనే అవమానంగావుంది. వాడు ఆమెత సర్దుకుపోగలడా? ఆమె వీడిదారి కొస్తుందా అనునిత్యం ఘర్షణపడే సంసారాల్లో సాం దాయాన్ననుసరించి పెద్దలు చేసిన వివా లెన్నో వున్నాయి. కానీ చూస్తూ చూస్తూ సుష్మ భావాలు తెలిసిన తను మాట్లా కుండా ఎలా వూరుకోగలదు? అలా అ ఏమైనా చెప్తే 'ఇంత చదువుకొన్న మ నన్ను అర్థం చేసుకోలేదు.' అని సుధీ బాధపడతాడు. తన నోటితో చెప్పకుండా వాడు తెలుసుకొనేలా చెయ్యాలి. దాని ఒక్కటే మార్గం. పెళ్ళయ్యాక కంటే పెళ్ళికి ముందే వారిద్దరూ ఒకరి అభిప్ర యాలను మరొకరు గౌరవించగలరో లేద తెలుసుకోవాలి. మన సాంప్రదాయాలనూ సంస్కృతినీ అర్థం చేసుకొనే మంచిమనసు రేష్మకుంటే అదృష్టమే. లేదూ...ఆమెపై పిచ్చి వ్యామోహముండి ఆమెతో సర్దుక పోగల ప్రేమ సుధీర్‌కున్నా తనకు ఫరవా లేదు. కానీ అనునిత్యం ఘర్షణతో... వివాద లతో, మనస్పర్థలతో కాపురం చేసేకంటే నరకం వేరొకటి వుండదు. ఈ పట్నంలో నలుగురి మధ్యనా రేష్మ భావాలు అర్థం చేసుకోవడం కష్టం. నోటితో చెప్పేవాళ అందరూ సంస్కర్తలే... తమదాకా వస్తే గానీ తెలియదు. వచ్చి రెండు రోజులైంది. ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరు వుండటం లేదు. సినిమాలకనీ, పిక్నిక్‌లకనీ రోజంతా తిరుగుతున్నారు. వారిది హద్దుమీరని స్నేహ మని తనకు తెలుసు. కానీ కీడెంచి మేలెంచ మన్నారు. వాళ్ళిప్పుడు పొగమంచులో వున్నారు. తామున్న పరిస్థితిలో ఎదుట

వున్నది అర్థం కాదు. మరొకరు చెప్తే తెలుసుకోరు. అందుకే వాడి నోటంట 'ఆ పిల్లనే పెళ్ళాడుతా'ననే నిర్ణయం వినకముందే స్వంత వూరయిన తోటపల్లి పంపించాలి. అక్కడి నుంచి తిరిగి వచ్చాక వారిద్దరూ యిప్పట్లాగే వుంటే చూడొచ్చు' అని నిశ్చయానికొచ్చింది సుశీల.

'ఒరేయ్ సుధీర్' మీ అమ్మమ్మ నిన్ను చూడాలని కలవరిస్తోంది. చూసి రెండేళ్లయ్యింది కదా ! పోనీ ఈ ఏడు పండుగకి అక్కడికే పంపిస్తామలే అని రాశాను వాళ్ళకి. నువ్వు ఒక్కసారి వెళ్ళి నాలుగురోజులక్కడ గడిపిరా. సుభద్ర కూడా నిన్ను చూడ్డానికి ఉబలాట పడుతోందిట' అంది నాందిగా.

'అబ్బా! ఆ పల్లెటూర్లో బోర్ మమ్మీ.' అన్నాడు విసుగ్గా.

'అలాకాదు, రేష్మ కూడా మన ఊళ్ళు చూడాలని సరదాపడుతోంది. ఆమెనూ నీ వెంట తీసికెళ్ళి చూపించి తీసుకురా' అంది.

'రేష్మను తోడుగా తీసుకెళ్ళ'మని తల్లి అనగానే ఎగిరి గంతేశాడు సుధీర్. సంతోషంగా 'సరే' అన్నాడు.

'ఒరే! నేను మీ అమ్మమ్మకు ఉత్తరం రాసిస్తాను పట్టుకెళ్ళు. అన్నట్టు చూడు, మీ మామయ్య పెళ్ళి మాటేమైనా ఎత్తితే నువ్వు తొందరపడి ఏ నిర్ణయం చెప్పకు. ఇక్కడికొచ్చాక ఆలోచించుకొని నాకు చెప్పు. ఆ తరువాత విషయం నేనుచూసుకుంటాను. సుభద్ర ఇప్పుడు బాగాపెరిగింది. ప్రైవేటుగా డిగ్రీ కూడా చదువుతోంది. నువ్వు చూసిరా అంతే' అంది.

ఆమె, సుధీర్‌ని తన నిర్ణయం చెప్పిరావా అని బలవంతం చెయ్యకపోవడం వల్ల చాలా సంతోషించాడు. తిరిగి రాగానే తనే రేష్మ మీద తన కున్న మక్కువ గురించి నెమ్మదిగా తల్లి చెవిన వెయ్యవచ్చని నిర్ణయించుకున్నాడు.

చాలా సంతోషంగా బయలుదేరి వెళ్ళేరు రేష్మ, సుధీర్. తోవలో తన చిన్నతనం పల్లెటూర్లో ఎలా గడిచినదీ, అమ్మమ్మ మావయ్యలు, తనవెంత గారాబం చేసేది, తోటల్లో ఆటలూ, కాలవల్లో ఈతలూ అన్నీ గుర్తుచేసుకుంటూ రేష్మకి చెప్పేడు సుధీర్. రేష్మ చాలా ఉత్సాహంగా వింది. మధ్యమధ్య సుభద్రను గూర్చి చెప్పినప్పుడు మాత్రం ఆమె చూపుల్లో కోపం తొంగిచూసేది.

త్వరలో

రాగబంధితులు

సీరియల్

అది చూసి నవ్వుకునేవాడు సుధీర్. "ఇప్పటి నుండే అంత అసూయా? అయినా ఆడ వారికి అసూయే అందం!' అనుకొనేవాడు జాలిగా.

*   *   *

వెళ్ళిన వారం రోజులకే తిరిగి వచ్చారు యిద్దరూ. పైకి చాలా సంతోషంగా వున్నట్టు కనిపిస్తున్నా, లోలోపల యిద్దరూ దేనికో మధనపడుతున్నట్లు గ్రహించింది సుశీల.

వచ్చి రెండు మూడు రోజులైనా యిద్దరూ బైటపడలేదు. ఆఖరికి ఉండ పట్టక సుశీల ఒకనాడు అడిగేసింది ...

'ఏంరా సుధీర్... అంతా బాగా జరిగిందా మీ ప్రయాణం? పదిరోజులుంటామని వెళ్ళి వారానికే వచ్చేశారేం? బోరుకొట్టి పోయిందా నీకూ... రేష్మకీ?' అంది.

'ఆ... బోరేంలేదు. కొబ్బరి బోండాలు తాగి, పనసతొనలూ, పూతరేకులూ తినితిని, యింకా అమ్మమ్మ రోజుకో పిండివంట చొప్పున చేసి పెడుతూ వుంటే వారానికే ఒళ్ళు కొవ్వెక్కి పోయింది...! ఇంకా వుంటే మెడపట్టి గెంటే పరిస్థితి వస్తుందని వచ్చేశాను' అన్నాడు నవ్వుతూనే. కానీ అతని స్వరంలో ఏదో అపశృతి తోచింది సుశీలకు.

'కొవ్వెక్కడ మేమిట్రా? వారానికే చిక్కిపోయి వస్తేనూ! అది సరేగానీ మెడపట్టి గెంటడమంటా వేమిటీ? ఆడపిల్లని వెంటేసుకొని వెళ్ళేవని అమ్మమ్మా, మామయ్యా ఏమైనా అన్నారా? నేను రాశానే... స్నేహితుల అమ్మాయనీ... పల్లెటూరు చూడ్డానికి సరదాపడుతూ వుంటే పంపేననీ...?'

'నువ్వురాశావు సరే ... వాళ్ళు నెత్తిమీద పెట్టుకొని దేవతలాచూసేరు ఆవిడని...కాని ఎంత హిందీ రానివాళ్ళకైనా ఆవిడ విసుగూ కోపం అర్థం కావూ? పైగా సుభద్రఏమైనా పనిపిల్ల అనుకుందా ఈవిడ అడుగులకి మడుగు లొత్తడానికి?' అన్నాడు విసుగ్గా.

రేష్మని 'ఆవిడ' అంటూ సంబోధించడం చాలా విచిత్రంగా తోచింది సుశీలకు. అక్కడి పరిస్థితి కొంచెం అర్థమయినట్టే తోచింది.

"అది పల్లెటూరి పిల్ల. నువ్వూ, రేష్మని ఏమైనా అందా ? దానికేమీ తెలియదురా, అదుట్టి అమాయకురాలు— నువ్వూ, ఆ అమ్మాయినీ అవమానించినట్లు ఏమీ అనలేదు కదా !"

"సుభద్రేమీ అమాయకురాలు కాదులే.



పొగమంచు

ఇంత సోషల్ బిహేవియర్ నేర్చిన ఈవిడే ఆమెను చూసి ఈర్ష్యపడటంగానీ, పాపం! సుభద్ర తన నెక్కడ పల్లెటూరి మొద్దను కుంటుందోనని మాకు పిక్నిక్‌లు ఎరేంజ్ చేసీ, ఊరంతా తిప్పీ, బోరు కొట్టకుండా కంపెనీ ఇచ్చి, అతి చెలాకీగా అన్నీ అమర్చి పెడితే ... దసరా పండుగల్లో వచ్చే గంగిరెద్దులా వుందట సుభద్ర!" కాస్త ఆగి నవ్వేడు సుధీర్. అతని కళ్లల్లో ఎరుపు తొంగి చూసింది. సుశీలేమీ మాట్లాడకుండా వింటోంది.

'పండుగ కదా అని పట్టుపరికిణీ వేసుకొని, లోలకులూ నెక్లెసూ పెట్టుకుంది. అత్తయ్యేమో పువ్వులజడ కుట్టింది. అమ్మమ్మకి దండం పెట్టడానికి వస్తూ వుంటే, నేను చూసి పల్లెపడుచు అందం చూసి సంబరపడుతుందని 'రేష్మా! చూసేవా మా మరదలి పల్లె సింగారం' అన్నాను. చటుక్కున మొహం అటుతిప్పుకొని ఫకాలున నవ్వుతూ, 'ఆఁ ఆఁ ప్రొద్దుట వచ్చిన గంగిరెద్దులా వుంది' అంది మొహం ముందే. ఏంత హిందీ రానిదైనా చదువుకున్న పిల్ల కాపాటి అర్థం కాదూ ? కళ్లనీళ్లతో గదిలో కెళ్లిపోయి, అన్నీ తీసేసింది పాపం, అత్తయ్య ఏంత వారిస్తున్నా వినకుండా. మన అమ్మమ్మ కంటే వాళ్ల 'కుక్' మంచి చీరలుకడుతుందట. మామయ్య కంటే వాళ్ల కారు డ్రైవరు శుభ్రంగా వుంటాడుట! అమ్మమ్మగారి ఇల్లు కంటే వాళ్ల సర్వెంట్ క్వార్టరు విశాలంగా వుంటుందట...' అలా అలా ఒక్కొక్క విషయం బైట పెట్టేడు నెమ్మదిగా.

'తగలవలసిన చోటే తగిలింది వాడికి. వాళ్ళ అమ్మమ్మ అన్నా, మామయ్య అన్నా తగని అభిమానం! గౌరవం వాడికి. సుభద్ర అన్నా లోలోపల యిష్టమే. వాళ్లనివన్నెత్తు మాటంటే సహించడు. ఇంత జరిగినా ఇంకా రేష్మమీద వాడి అభిప్రాయం మార్చుకోనక పోతే వాడి ఖర్మ!' అనుకుంది సుశీలమనసులో.

"సరేలే. మన ప్రాంతం చూస్తానందికదా అని నీతో పంపేను. ఆ పిల్ల ఏమంటే మాత్రం... మన ఆచారాలూ, వ్యవహారాలూ మారిపోవు. అభిమానాలూ, ఆత్మీయతలూ మాసిపోవు" అంటూ అక్కడి నుంచి తప్పుకుంది.

అన్యాయం

అన్యాయం–అక్రమం
చూపిస్తోంటే పరాక్రమం
చెలరేగుతున్న మంటలు తప్ప
కనపడదు అంటించే హస్తం.
నిర్విరామంగా సాగుతున్న దోపిడీలో
ఎందరో మహానుభావులు పోటీదార్లు
పారిపోవడానికి ఎన్నో దారులు
పట్టుకోవలసినవాళ్లుకూడా వాటాదార్లు.

– వంగల రంగాచారి

అక్కడితో మరి ఆ విషయం ప్రస్తావించడం మానుకుంది. సుధీర్ తిరిగి ప్రయాణమై వెళ్లిపోయాడు.

వెళ్లిన రెండు నెలలకు రేష్మతో–

'బేటీ... సుధీర్ దగ్గర నుంచి ఒక్క లెటర్ కూడా రాలేదు. నీకేమైనా రాశాడా?' అంది సుశీల.

'లేదాంటీ... పల్లెటూరు వెళ్లి వచ్చాక మీ అబ్బాయికూడా పల్లెటూరి బడుద్దాయిగా తయారయ్యాడు... నాకూ రాయలేదు.' అంది నవ్వుతూ.

'ఒక్క ప్రయాణంలోనే మీరిద్దరూ వేరయిపోయారు. ఇంక జీవితమంతా కలిసెలా ప్రయాణించగలరు?' అనుకుంది సుశీల. వెంటనే సుధీర్‌కొక జాబు రాసింది– 'మీ మామయ్య తొందర పడుతున్నాడు...వచ్చే శ్రావణంలో ముహూర్తాలు వున్నాయని రాశేడు... సుభద్ర గురించి నువ్వేమని నిశ్చయించుకున్నావు ? నీ వుద్దేశం వ్రాయి. అన్నట్టు రేష్మ నువ్వు 'లెటర్సు' రాయడం లేదని నిన్ను 'పల్లెటూరి బడుద్దాయి' అని కోప్పడుతోంది వ్రాయి" అంటూ వ్రాసింది.


వెంటనే సుధీర్ దగ్గర నుండి జవాబు వచ్చింది–

"మీ యిష్టప్రకారమే లగ్నాలు పెట్టండి. ముందుగారాస్తే సెలవుకు ఎప్లై చేస్తాను.

పల్లెటూరి బడుద్దాయి పెళ్లికి ... మళ్లీ పల్లెనూ, గంగిరెద్దునూ చూడాలనుకుంటే రేష్మని తప్పక తీసుకెళతామని చెప్పు."

సుశీల తృప్తిగా నిట్టూర్చింది.

ఫాలాక్షుని షైరి



కన్నీటి పందెం !

కన్నీళ్ళు కారడం కంటికి ఎంతో మంచిదనీ, రోజుకు కనీసం చిన్న చెంచాడు కన్నీళ్ళయినా వొస్తే ఆ కన్నులు పువ్వుల్లా ఉంటాయనీ, యీ కన్నీరు పోవడం వల్ల కళ్ళనుంచి కొంత కల్మషం బయటికి వచ్చేస్తుందనీ కంటి డాక్టర్లు చెప్తున్నారట. ఇటీవల అమెరికాలో కన్నీటిపోటీ పెట్టే మారియో డిసెల్వా అనే సుందరాంగి వో కప్పుడు కన్నీరుకార్చి మొదటి బహుమతిని గెల్చుకుని, నవ్వు కుంటూపోయిందట.

అమ్మాయిల పరుగు పందెం !

మరాట్హన్ పరుగు పందెం అని వో పెద్దపరుగు పోటీలు లండనులో జరిగాయట. ఇవి కేవలం స్త్రీలకేనట. పరుగు పందెంలో 27 దేశాలకు చెందిన 243 మంది స్త్రీలు పాల్గొన్నారట. న్యూజిలాండ్‌కు చెందిన 25 ఏళ్ల లొరైన్‌పోలర్ అనే అమ్మాయి రెండుంపావు గంటలలో 27 మైళ్ళు పరుగెత్తి మొదటి బహుమతి గెల్చిందట.

అకాల మృత్యువు !

మెట్టూరుకు చెందిన దురైయప్పన్ అనే అతని 8 ఏళ్ల కొడుకు దేవసేనన్, 6 ఏళ్ల కొడుకు మోహన్ కలిసి ఇంట్లో కూర్చుని ఆడుకుంటుండగా ఈ రోడ్డు నుంచి మెట్టూరువెళ్తున్న లారీ ఒకటి గతి తప్పి ఆ ఇంటినిఢీకొని,గోడపగులకొట్టి అంతతో ఆగక లోపలకుప్రవేశించి, దేవసేనన్ని నలిపి చంపి, మోహన్ని కాలుపచ్చడి చేసి, స్థిరపడ్డదట. అకాల మృత్యుతాండవమన నిదే!

రక్తశుద్ధితో ప్రాణదానం !

రక్తంలో విషం కలిసినందువల్ల చావబోతూన్న వ్యక్తి శరీరంలోని రక్తాన్ని బయటికి తీసి, దాన్ని శుద్ధపరచి తిరిగి ఆ వ్యక్తి శరీరంలో ప్రవేశపెట్టి తద్వారా అతనికి ప్రాణదానం చేయవచ్చునసీ, యీ పద్ధతిలో కొంచెంకొంచెంవిష పూరితమైన రక్తాన్ని తీసిదాన్ని శుద్ధపరచి శరీరంలోకి పంపుతూ, మరి కొంచెంతీస్తూ ఉండాలని రష్యా డాక్టర్లు అన్నారట. పెరిగే సైన్సిహ మనిషిని చావనివ్వదా ఏం ?

భూత గుడి !

దేవుళ్ళకూ, దేవతలకూ కోవెలలుండడంఅంతా ఎరిగినదే. ఆశ్చర్యపడే విషయమేమీ కాదు. కానీ కేరళకుచెందిన త్రిచూరుకు20మైళ్ల దూరంలో ఉన్న పెరిక కొట్టాక్కార అనే వూరిలో వో భూత గుడి ఉన్నదట. ఈ భూత కోవెలలో పూజారులు, పూజలూ అన్నీ జరుగుతున్నాయటీనాటికి. రోజుకు మూడు పూట్ల అర్చనలూ, ఆరాధనలూ అన్నీ జరుగుతున్నాయట.

ఉద్యోగం ఎరతో వ్యభిచారపు ఉచ్చు !

సేలం జాన్సన్‌పేటకు చెందిన 19ఏళ్ల మరియమ్మ తిరుచ్చిలో వో మేదరి కొట్లో పనిచేసి, ఆ పని నచ్చక తిరిగి సేలం వచ్చేసిందట. సేలంలో ఒకామె మరియమ్మతో స్నేహం చేసి, నీకు మంచి పని చూపిస్తాను నాతో రా అని తీసుకువెళ్ళి వో ఇంట్లో దింపి, యిక్కడి యింటిపని చేస్తే రెండు పూట్లా భోజనం పెట్టి జీతంకూడా యిస్తారని చెప్పిందట. ఆ రాత్రి గడిచి తెల్లారి మళ్లీ రాత్రి అవబోతున్న ఆమెకు ఏ పనీ ఎవరూ చెప్పలేదట. చక్కని భోజనం బట్టలూ యిచ్చారట. దీపాలవేళ కుప్పాయి అనే ఆమె అసలు సంగతి బయట పెట్టిందట. ఇంత అందముగాన్నదానివి నీ అందాన్ని విందు చేసిరెండు చేతులా డబ్బు సంపాదించవచ్చు అన్నదట. దానికి మరియమ్మ ఒప్పుకోకబోయేసరికి, కుప్పాయి రత్తినమ్ అనే అతని సహాయంతో ఆమెను వివస్త్రలను చేసి, చితకబాది, పిరుదులమీద వాతలు పెట్టిందట. గుడ్డలిప్పేస్తే యిహ ఎలా పారి పోతుందనే ధైర్యంతో వాళ్ళు ఆమెను గదిలోపెట్టి వెళ్లిపోయారట. ప్రాణానికి తెగించి మరియమ్మ నగ్నంగానే అర్థరాత్రి రెండు గంటలవేళమేడమీంచి దూకేసిందట. ఆ దూకడంలో ఆమె కుడికాలు కొంచెం విరిగిందట. ఈ దృశ్యం చూసిన జనం గమ్మున పోగై, ఆమె స్థితి చూసి పక్కయిల్లు తట్టి వో చీరా, జాకెట్టు యిచ్చారట. సేలంలో చాలా ఎక్కువయిన యీ వ్యభిచార వృత్తికి బలైపోతూన్న అమాయక స్త్రీలను రక్షించేదెలా అని పోలీసు ఆలోచిస్తూన్నదట.

తాళంచెవి ఆచారం !

18వ శతాబ్దం నుంచే పెళ్లికూతురు చేతికి మొదటిరాత్రే పెళ్లికొడుకు తన యింటి తాళం చెవి యిచ్చే ఆచారం ఉన్నదట. ఈ తాళంచెవి పైభాగం హృదయంఆకారంలో ఉంటుందట. దీని అర్థం—వో నా అర్థాంగి, నీకు నా హృదయమూ, నా సర్వస్వమూ కూడా యీక్షణంలో అంకితం చేసేశాను అనిఅట. ఈ ఆచారం యీనాటికి ఉన్నదట. కాపోయినా ఆ రాత్రి మాట్లాడే మాటలకు అర్థాలూ, విలువలూ యివ్వకూడదంటారు కదా!

సోమవారం గండం !

గుండె జబ్బు ఎందుకు వస్తుందో, ఎప్పుడు ఎలా వస్తుందో వైద్యశాస్త్రం చెప్పలేకపోతోంది. అదలా ఉండగా గ్యారంటీగా యీ రోగాన్ని నేను కుదర్చగలనని కూడావైద్యశాస్త్రంచెప్పలేకపోతోంది. బతికినంత కాలంబ్రతగ్గలరంతే అనితేల్చిచెప్పేసింది. అయితే కెనడా దేశానికి చెందిన వో విఖ్యాత డాక్టరు మాత్రం వో విషయంవెల్లడించారట. ఈవ్యాధి వల్ల నూటికి తొంభై మంది సోమవారంనాడు చనిపోతారని ఆయనన్నారట. గుండె జబ్బు వారికి సోమవారం గడం దినంగా పరిగణించవచ్చని కూడా ఆయన అభిప్రాయపడ్డారట.

పాముల్లో రకాలు !

ప్రపంచంలో మొత్తం రెండువేల ఏడువందల రకాల పాములున్నాయట. ఇందులో ఎనిమిదివందల రకాలపాములవిషపాములనీ, ఆ ఎనిమిదివందల రకాలలో రెండు వందల రకాల పాముల విషం అతి భయంకరమైనదనీ లెక్కలు తేలాయట. తూర్పు ఆసియా ఖండంలో యీ భయంకర సర్పాలు ఎక్కువగా ఉంటున్నాయనీ, ఆ ఖండంలో ఏటికి కనీసం 20వేలనుంచి 30వేల వరకూ పాము కరచి చనిపోతున్నారనీకూడా లెక్కలు తేలాయట. వైద్య విజ్ఞానమింత అభివృద్ధి చెందిన యీ రోజుల్లో కూడా కేవలంపాముకాటువల్ల ప్రపంచంలో ఏటికి ముప్పయివేల మందిమరణించడం చాలా విచారకరమైన విషయమని శాస్త్రవేత్తలే ఒప్పుకొని,దీనికి నివారణోపాయాన్ని కనిపెట్ట సంకల్పించారట.

(గతసంచిక తరువాయి)

సీత కొత్తవాళ్ళ వంక భయంగా చూస్తూ ఏడుపు మొదలు పెట్టింది. అతని చేతి నుంచి అతనిభార్య తీసుకొంది. కాని సీత శృతి తగ్గించలేదు. ఇదంతా ప్రేక్షకురాలిగా చూస్తూ నిలబడ్డ దీప చటుక్కున వచ్చి పాపని ఎత్తుకుంది. సీత దీప చేతుల్లోకి వస్తూనే నెమ్మదించింది. దీప బుజం మీద తల వాల్చి పడుకుంది. దీన్నిచూసి చంద్రం చాలా ఆశ్చర్యపడ్డాడు. భరత్‌నివేలేసి ముట్టని దీప, ఈ అనాధ పిల్లలమీద ఎంత ఆపేక్ష చూపిస్తోంది!

"పాపకి ఒంట్లో బాగా లేదాండి!" మెల్లగా అడిగింది మీనాక్షి.

"ఔనండి. పొద్దున్నుంచే మొదలైంది, జలుబు జ్వరం. పోనీ మీరు మరొక పాపని ఎంచుకోండి..."

"వద్దండి. నాకు ఆ పాపే కావాలి. ఇంటికి తీసుకువెళతాం. మా ఫ్యామిలీ డాక్టర్‌కి చూపిస్తాం. మీరేం భయపడక్కర్లేదు. మా ఇంటికి తీసుకెళ్ళాక మా పిల్లి అన్నమాటే!" అంటూ మీనాక్షి చొరవగా మాట్లాడింది.

చంద్రం క్షణం ఆలోచించాడు. ఈ రోజైనా రేపైనా వాళ్ళు తీసుకెళ్ళకమానరు. ఇక్కడకంటె సీతకి అక్కడే మంచి వైద్యం అదీ జరగచ్చు. 'బాల విహార్'కి వచ్చి ట్రీట్ చేసే డాక్టర్, సహజంగా చంద్రం మంచి ఏమీ ఆశించడు. నాది కూడా ఓ ఉడతాభక్తి అనుకో అంటూ ఓర్పుగా పిల్లల ఆరోగ్య విషయంలో చాలా శ్రద్ధ చూపిస్తాడు. కాని అతను ఇచ్చే మందులు చాలా నెమ్మదిగా తగ్గిస్తాయి. అంతకంటె మంచి ఖరీదైన మందులు వ్రాసిమ్మని చంద్రం అడగడు. బాలవిహార్‌కి మందులకి గాను కమిటి నిర్ణయించిన డబ్బు చాలదని చంద్రానికి తెలుసు.

"ఏమిటి, మీరేం మాట్లాడటంలేదు. ఈరోజు చాలా మంచి రోజట. మా మిసెస్‌కి అలాంటి సెంటిమెంట్ ఎక్కువ. మీరేమి అనుకోకపోతే ఆ పాపని ఈరోజేతీసుకెళతాం" అన్నాడు అతను.

"అలాగే. దీపా! పాపని వారికిచ్చెయ్యి."

అప్పటికే సీత దీప భుజాల మీద నిద్ర పోయింది. దీప చేతుల్లోంచి మీనాక్షి చేతుల్లోకి మారింది సీత. ఏదో అపురూపమైన

సీరియల్

ప్రేమతీర్థం

—కళ్యాణీ సోమరాజ్

వస్తువుని తాకినట్లు మీనాక్షి మొహం ఆనందంతో వికసించింది.

సెక్రటరీ, "సార్ మన డొనేషన్ విషయం" అంటూ చంద్రంతో గట్టిగానే నపిగాడు.

"సారీ, సార్. ఆ విషయం మర్చే పోయాను" అంటూ జేబులోంచి చెక్‌బుక్ తీసాడు.

చంద్రానికి ఆ విషయం గుర్తు లేదు. డొనేషన్ ఇంత ఇవ్వాలి, అంత ఇవ్వాలి అని చంద్రం ఎవర్నీ బలవంతం పెట్టడు. ఆ విషయంలో సెక్రటరీకి కూడా గట్టి వార్నింగ్ ఇచ్చాడు. వాళ్ళు సంతోషంగా ఎంత ఇస్తే అంతే తీసుకోవాలని చంద్రం అభిప్రాయం. అసలు డొనేషన్ ప్రవేశపెట్టింది కూడా బాలవిహార్‌లోని సభ్యులే! ఎవరో ఒకళ్ళు త్రుణమో ఫణమో డొనేట్ చేయకపోతే ఈ విహార్ మన ఫండ్స్ మీదే నడపటం సాధ్యం కాదు. ఖర్చు పెరుగుతున్న కొద్దీ మన ఆస్తి పాస్తులు హరించుకుపోతాయి. కాబట్టి ఇలాటి సంస్థలకి ముందు ఆదాయం, చాలా అవసరం అంటూ అందరూ కలసి నిర్ణయించాక చంద్రం కాదనలేకపోయాడు.

"ఇదిగోనండి. ఏదో నా శక్తి." అంటూ చెక్‌ని చంద్రానికి అందించాడు అతను.

"పదివేలు" మనసులోనే అనుకున్నాడు. "చాలా థాంక్స్" అన్నాడు పైకి.

"ఆ విషయం మీరు అనకూడదు. నాకు మీరు చేసిన ఉపకారంలో ఇదేనుంత."

చివరిసారిగా చంద్రం సీతని ప్రేమగా ఎత్తుకొని ఆమె కందించాడు. "ఇక సీత గురించి నేను నిశ్చింతగా వుండచ్చనుకుంటా!"

"తప్పకుండా. ఇక ఈ సీత మా ఆస్తికి, అనురాగానికి వారసురాలు" అంటూ అతను స్నేహపూర్వకంగా చంద్రం చేయి నొక్కి వదిలేసాడు.

సీత అదృష్టవంతురాలో, దురదృష్టవంతురాలో తెలియదు కాని అనాథ కాదు ఇక నుంచి. మనస్సులో చాలా తృప్తి కలిగింది చంద్రానికి.

"సీతని డాక్టర్‌కి చూపించటం..."

"వెళుతూనే డాక్టర్ దగ్గరికి వెళతాం." మీనాక్షి చంద్రం మాట పూర్తి చేయనివ్వ లేదు.

* * *

"నువ్వు సరిగ్గా భోజనం చేయలేదని నాచేత పాలు పంపింది అదెమ్మ. తీసుకో దీపా!" అంటూ చంద్రం దీప ప్రక్కనే పిట్టగోడమీద వుంచాడు.

దీపకి సీత వెళ్ళాక చాలా బెంగ కలిగింది. "ఈరోజే పంపించకపోతే యేం, ఆవిడ సెంటిమెంట్ కంటే మన పాప ఆరోగ్యం మనకు ముఖ్యం కాదా!" అంది చంద్రంతో.

"వాళ్ళు సీతకి తల్లిదండ్రులు ఇకనుంచి. ఇక్కడ కంటే వాళ్ళదగ్గర సీత బాగ కోలుకుంటుందనిపించింది."

దీప ఆ తరువాత ఏమీ మాట్లాడలేదు



జరిగినకథ—10 : పెళ్ళి కాకుండానే తల్లి కాబోతున్న కూతురు దీపను పురుడు అయ్యేవరకు తనదగ్గర వుంచుకోమని న్యూయార్క్‌లో ఉంటున్న చెల్లెలు భానుమతి, అక్కయిన శారదమ్మకు ఉత్తరం వ్రాస్తుంది. ఆమె అనుమతితో శారదమ్మ పొలం వ్యవహారాలను చూస్తున్న చంద్రం ఏర్‌పోర్ట్‌కి వెళ్ళి దీపను తీసుకువస్తాడు. దీప వేషధారణను చూసి ఆ పల్లెలోవాళ్ళు ఆశ్చర్యంతో వింతజంతువును చూసినట్లు ప్రవర్తిస్తుంటారు. చంద్రం ప్రతీనెలా దీపను తీసుకెళ్ళి విజయవాడలోని లేడీడాక్టర్‌కు చూపించి తీసుకు వస్తుంటాడు. తనకు పుట్టబోయేబిడ్డను ఏ అనాథాశ్రమంలోనో జేర్పించి, తన తల్లిదండ్రుల వద్దకు వెళ్ళిపోతానని చెప్పిన దీపనుచూసి నివ్వెరపోతాడు చంద్రం. అలా ఆమె వదలివెళ్ళిపోయే పక్షంలో, పుట్టబోయే ఆ బిడ్డను తాను పెంచుకుంటానని చంద్రం శారదమ్మతో చెప్తాడు. దీప బలవంతంమీద, తనకూ సీతకు గల పూర్వ వృత్తాంతాన్ని ఆమెకు చెప్తుంటాడు చంద్రం. చదువు ముగించుకొని ఇంటికి వస్తున్న చంద్రానికి రైల్వేస్టేషన్‌లో సీత పరిచయం అవుతుంది. ఆ తరువాత వాళ్ళ పరిచయం దినదినాభివృద్ధి చెందుతుంది. ఓ నాడు చంద్రం తన తల్లిదండ్రులతో సీత అనే పేదపిల్లను ప్రేమిస్తున్నాననీ, ఆమెనే పెళ్ళి చేసుకొంటాననీ చెప్పగా వారు నిరాకరిస్తారు. ఎవరి తరఫువారూ అంగీకరించకపోవటంతో, యాదగిరి గుట్టమీద తమకు సన్నిహితులైన కొంతమంది స్నేహితుల సమక్షంలో నిరాడంబరంగా పెళ్ళి చేసుకుంటారు చంద్రం సీతలు. కొంతకాలం తరువాత, చంద్రం అమ్మమ్మ చనిపోతూ అతని పేర వ్రాసిన ఆస్తిపాస్తులు ఉన్న పల్లెటూరు వెళ్ళి కాపురం సాగిస్తుంటారు. పురుడు పోసుకోవటానికి పల్లెటూరిలో వున్న తన పుట్టింటికి వెళ్తుంది సీత. నెలలు నిండకముందే నెప్పులు రావడం, ఆ పల్లెటూరి నుండి బందర్ తీసుకువెళ్తుండగా మార్గ మధ్యలో ఓ ప్రాణం లేని శిశువుని కని ప్రాణంవిడుస్తుంది. ఈ విషాద కధనం అంతావిన్న దీప, తనకు పుట్టబోయే బిడ్డను చంద్రానికి ఇవ్వటానికి అంగీకరించగా అతను తన కృతజ్ఞతను తెల్పుతాడు. దీపకి అబ్బాయి పుట్టాడు. చంద్రానికి డాక్టర్ ఈ సుభవార్తతో పాటు దీపకి మరి ఇక పిల్లలుపుట్టే అవకాశం లేదనిచెప్పగా అతను కృంగిపోతాడు. అమ్మ వ్రాసిన ఉత్తరం చూసి, వెంటనే వెళ్ళిపోవడానికి నిశ్చయించుకుని చంద్రాన్ని వీడ్కోలు చెప్పమంటుంది దీప. దీపను తనతోపాటు తను నడుపుతున్న 'బాల విహార్'కు తీసుకు వెళ్తాడు చంద్రం. అక్కడవున్న అనాధలపై ఆమె జాలి చూపగా, 'కళ్ళు మూసుకుని పొగరెక్కి వెధవపన్లు చేసి ఇలా దిక్కులేని వాళ్ళను చేయకపోతే చేసేముందు తెలీదా' అన్న అయా మాటలు ఎందుకో తననే సూటిగా అడిగినట్లు బాధ పడుతుంది దీప.

ఆ విషయం గురించి. భోజనం ఏదో చేశానని పించి పైకి వచ్చేసింది.

"ఈ రెండు రోజుల్లో సీత బాగా అల వాటైందిలా వుందే నీకు." దీపని మాట్లా డించాలని అన్నాడు.

"ఔను. ఎందుకో నాకు సీతంటే చాల ఇష్టం ఏర్పడింది. అదిసరే, ఇంతకీ ఆ పేరు ఎందుకు పెట్టావ్ !"

"సీతనా !"

"ఆఁ ఔను. అదే."

"ఆరోజు సీత పుట్టినరోజు. మామూ లుగా బాల విహార్ పిల్లలందరికి బట్టలు, స్వీట్స్ పంచి పెడతాను. ఆరోజు అలాగే పిల్లలంతా వరసగా వచ్చి బట్టలు, స్వీట్స్ తీసుకొని వెళుతున్నారు. అంతలో సెక్రటరీ బయటు నుంచి ఈ పాపని తీసుకొని వచ్చాడు. ఆరోజే దొరికిన ఈ పాప 'సీత'ని పెట్టాలని పించింది."

"ఇప్పుడు బెంగగా అన్పించటం లేదూ!"

"నిజం చెప్పాలంటే లేదు. నేను కోరు కునేది ఆ పాప చక్కటి భవిష్యత్తు. అంతే కాని మన మధ్యే వుంటూ అనాధలా బ్రతకా లని మాత్రం కాదు."

"ఇంతమంది మధ్య వుంటూ అనాధ ఎలా అవుతుంది."

"దీపా! చిత్రంగా మాట్లాడుతున్నావు. నేను ఈ సంస్థ స్థాపించింది గాలికి, ధూళికి తిరిగే పిల్లల కంత నీడ, తిండి, చదువు ఇవ్వటానికి. అంతే. అంతకంటే నిజానికి వాళ్ళు ఇక్కడ పొందుతున్నది ఏముంది ? ఎవరు వాళ్ళని ప్రేమగా, ఆపేక్షగా దగ్గరకు తీసుకుంటున్నారు. నేనుగాని, సెక్రటరీగాని వాళ్ళకోసం పెట్టిన ఆయాలు ఎవరికీ వాళ్ళ మీద నిజంగా ప్రేమ లేదు. అందరూ కేవలం బాధ్యతగా అన్ని పనులు చేస్తారు. పిల్లలకి నీళ్ళు పోసినా, నిద్రపుచ్చినా, చదువు చెప్పినా, కేవలం నా డ్యూటీ నేను చేస్తు న్నాను అని తప్ప, నా స్వంత పిల్లలకి చేస్తున్నానన్న భావన ఎవరిలోను వుండదు. అది తప్పనికాదు. సహజం. అసలు తల్లి ఒడి నుంచి జారటమే వాళ్ళ దురదృష్టం. ఇక ఆ రాలిన పువ్వు గాలికి ఎగిరి ఏ బురద గుంట లోనో పడక, ఈ మాత్రం నీడ ఇచ్చే చోటుకుచేరటం దురదృష్టంలోఅదృష్టం."

చంద్రం ఒక్కసారి దీపవంక చూసాడు. చంద్రం గమనించలేదు, దీప ఎప్పుడో పిట్ట గోడ వదిలి, కుర్చీలో కూర్చుని పరధ్యానంగా వింటోంది. ఆమె ఏం ఆలోచిస్తోందో చంద్రం ఊహించగలడు. "నిన్ను విసిగిస్తు న్నానా దీపా..." అన్న చంద్రం ప్రశ్నకి బదులు రాలేదు. అలా అని చంద్రం ఆపనూ లేదు. తన దీర్ఘోపన్యాసం తుదివరకు సాగవల సిందే అన్నట్టు మళ్ళీ పాత ధోరణిలోనే మాట్లాడాడు.

"సృష్టిలో మాతృత్వం కంటే తీయని అనుభూతి మరొకటి లేదు. 'అమ్మ' అన్న రెండక్షరాలో చెప్పలేని ఆనందం వుంది. బాధల్లో, సంతోషంలో మన నోటి నుంచి వచ్చేమాట 'అమ్మ' అనే! అలాటి అమ్మ నుండి వేరైన ఈ చిన్నారి దీనులు వీళ్ళు. వీళ్ల బోసినోటి నవ్వులు చూచి సంతోషిం చేందుకు, తప్పటడుగుల ప్రాయంలో చేయూత నివ్వటానికి వీళ్ళెవ్వరికి అమ్మలేదు..." మాట్లాడుతూ వెనక్కు తిరిగిన చంద్రానికి బోసిగా మిగిలిన కుర్చీ వెక్కిరించింది.

చంద్రం ఒక్కసారి భారంగా నిట్టూర్చి కుర్చీలో కూర్చుండి పోయాడు.

*   *   *

ఆ రోజు చంద్రం వెంట దీప కూడా బయుబుదేరింది. ఎయిర్ లైన్స్‌లో తనకు తెలుసున్నవాళ్లుండటం వలన టిక్కెట్టు కొనటంలో అట్టే శ్రమ పడలేదు చంద్రం. ఇద్దరూ ఆ ఆఫీస్ నుండి బయటకు వొచ్చే సరికి మధ్యాహ్నం ఎండ తీవ్రంగా వుంది. చంద్రం పక్కనే వున్న స్టాలు నుండి చల్లటి డ్రింక్స్ తెచ్చి దీప కొకటి ఇచ్చి తనొకటి తీసుకొన్నాడు.

హార్లిక్స్
మీకు ఎక్కువగా అవసరమయినప్పుడు శక్తినిచ్చే కీలకపోషక పదార్థం.







గర్భవతిగా ఉన్న కాలంలో

గర్భిణీ స్త్రీకి మంచి సమతూకంలో ఉండి, తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం అవసరం. అందువల్లనే గర్భిణీగా ఉన్నప్పుడు హార్లిక్స్ ఆదర్శప్రాయమయిన ఆహారం. ఇది తల్లికి, పిల్లకి కూడా శరీర నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు, కార్బోహైడ్రేట్లు సరిఅయిన సమ తూకంలో సమకూరుస్తుంది. రాత్రిపు సేవించిన మలబద్ధకం ఉండదు. ఉదయమే నిస్సత్తువగా ఉండటం

అస్వస్థత / అస్వస్థనుంచి కోలుకునే కాలంలో

జబ్బు చేసినప్పుడు మీ శరీరం ఎంతో విలువయిన మాంసకృత్తులు, పోషక పదార్థాలు కోల్పోతుంది. దీనివల్ల నిస్సత్తువ ఏర్పడుతుంది. ఈ నష్టాలన భర్తీ చేసేందుకు హార్లిక్స్ తేలిగ్గా జీర్ణమయ్యే రూపంలో శరీర కణాల నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు, శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు ఖనిజాలు సమకూరుస్తుంది. దీనివల్ల మీరు త్వరగా కోలుకొంటారు. మళ్ళీ జబ్బు పడకుండా తట్టుకునే శక్తి ఏర్పడుతుంది.

ప్రపంచమంతటా డాక్టర్లు సిఫార్సు చేశారు
హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్

Hx-4559 Tel 1

ప్రేమ తీర్థం

"ఇంకా రెండు నెలలు వుండాలి." దీప పైకే అంది.

"కష్టమే మరి."

"అదేంలేదు. టిక్కెట్ బుక్ అయ్యాక ఇండియా వదలాలని లేదు." దీప చంద్రం ఏమంటాడో అన్నట్లు అతని వంక చూస్తూ అంది.

చంద్రం దానికేం సమాధానం చెప్పలేదు.

"ఇంటికి వెళదామా, ఎక్కడైనా వెళదామా!" చంద్రం, కర్చీఫ్‌తో మొహం తుడుచుకుంటూ అడిగాడు.

దీప కప్పుడే ఇంటి కెళ్ళాలని లేదు.

"ఇక్కడెక్కడైనా ఇండియన్ ఆర్ట్‌ని, స్కల్ప్చర్‌ని తెలియచేసే బొమ్మలు కాని ఏమైనా..."

"అర్థమైంది. లేపాక్షి బాగా ప్రసిద్ధి. అక్కడ చూద్దాం."

ఇద్దరు కారువైపు నడిచారు. చంద్రం స్నేహితులనడిగి కారు తీసుకురావటంతో టాక్సీల కోసం పడిగాపులు తప్పాయి! కారు లేపాక్షి ముందు ఆగింది. దీప లోపల కడుగు పెడుతూండగానే కళ్ళు తిప్పి నలువైపులా చూసింది. ఎటు చూసినా బొమ్మలు. చక్కని శిల్పాలు, కొయ్య, రాగి, ఇత్తడి, గంధం, దంతం అన్ని రకాల్లో అందంగా తీర్చి దిద్దిన శిల్పాలు. చక్కని చేతి పనిని ప్రదర్శించే గాజులు, కుంకుమ భరిణలు. ఇండియా గురించి తనవాళ్ళకు పరిచయం చేయటానికి ఇవి బాగా తోడ్పడుతాయి అనుకొంది గర్వంగా.

"ఏం దీపా! ఏమైనా నచ్చాయా!"

"చాలా బాగుంది చంద్రా. అన్నీ కొనేయ్యాలని వుంది డబ్బుంటే!"

"నువ్వు ఇంకో షోరూమ్ తెరవాలి అన్నీ కొంటే!"

"ఏయ్ చంద్రా! అటు చూడు ఆ రాధాకృష్ణుల బొమ్మ చాలా బాగుంది కదూ! రేట్ కనుక్కోవూ!"

"అలాగే. వుండు."

చంద్రం వెళ్ళి అక్కడున్న సేల్స్‌మన్‌ని రేటు కనుక్కొని చెప్పాడు.

"అయ్యబాబోయ్. అంతే! నేను చాలా కొనాలి. అవన్నీ అయ్యాక వీలైతే చూద్దాం."

దీప మొత్తానికి స్నేహితులకని, తల్లికని, పెద్దమ్మ కంటూ చాలా కొంది. తనకి మాత్రం పోచంపల్లి పట్టుచీర ఎన్నిక చేసుకొంది. బిల్లు అంతా ఇచ్చాక పర్స్‌లో నూరు రూపాయ నోట్లు రెండు మిగిలాయి. 'ఇంకో రెండొందలుంటే కాని ఆ రాధాకృష్ణులు కొనలేము' అనుకుంటూ కారు దగ్గరకు నడిచింది.

చంద్రం ప్యాకెట్స్ అన్నీ తీసుకొని కొంచెం ఆలస్యంగా వచ్చాడు.

"ఏమిటింత లేటు?"

"ఒక కౌంటర్‌లో బిల్, ఇంకొక కౌంటర్‌లో డబ్బు, మరొక కౌంటర్‌లో వస్తువులు... అన్నీ కావాలా! సరే ఏమిటంత డల్‌గా అయిపోయావు." చంద్ర దీపవంక చూస్తు నవ్వుతూ అన్నాడు.

"ఏమిలేదు."

"ఈ చిన్న కానుక నాది" అంటూ ఓ చిన్న ప్యాకెట్ దీప ఒళ్ళో పడేసి కారు స్టార్ట్ చేసాడు.

దీప ప్యాకెట్ విప్పుతూనే ఖంగారుపడింది.

"మై గాడ్! ఏమిటిది. ఎందుకంత ఎక్స్‌పెన్సివ్‌ది కొన్నావు. పైగా చిన్న కానుకా!"

"చిన్నదిగా లేదూ."

దంతంతో చెక్కిన రాధాకృష్ణులు, ఉయ్యాల ఊగుతున్న చక్కని బొమ్మ! ముఖ్యంగా దీప మనసును దోచిన బొమ్మ. దీప కళ్ళు ఆనందంతో రెప రెప లాడినా, అది చంద్రం కొనివ్వటం నచ్చలేదు.

"నాకోసం ఇంత ఖర్చు పెట్టటం ఏం బాగాలేదు."

"ఏం చేసుకోమంటావ్ డబ్బుని..."

"చాలామంది పిల్లలున్నారు నీకు. ఇలా దుబారా చేస్తే ఎలాగా!"


చంద్రం నవ్వి "చెప్పు. ఎక్కడికి?"

"మంచి చెప్పుల షాపుకి తీసుకెళ్ళు. మా కక్కడ మంచి చెప్పులే దొరకవు. రెండు మూడు జతలు తీసుకెళతాను. అమ్మ కూడా మరీ మరీ చెప్పింది."

"అలాగే! ఆ తరువాత బిర్లామందిర్ కెళదాం. కొత్తగా కట్టిన గుడి, నీకు నచ్చుతుంది."

దీప ప్రక్కమీద పడుకున్నా నిద్ర రాలేదు. తను కొన్న బొమ్మలు, చీరలు, చెప్పులు గదంతా చిందర వందరగా పడున్నాయి. చంద్రం ప్రెజెంట్ చేసిన రాధాకృష్ణుల బొమ్మ మాత్రం తల ప్రక్కన టేబుల్ మీద పెట్టి అలా చూస్తు పడుకొంది. ఇవన్నీ చూసి తన స్నేహితులు 'అబ్బ ఇండియా' అనుకోవాలి. మళ్ళీ ఒక్కసారి మనసు తనవారి మీదకు మళ్ళింది. టిక్కెట్లు బుక్ అయిందగ్గర నుంచి దీప మనసు చాలా తొందర పడుతోంది. ఎంతో భయంకరంగా వుంటుందనుకున్నతన ఇండియా యాత్ర ఆనందంగానే ముగిసింది. ముఖ్యంగా పెద్దమ్మ ప్రేమ, చంద్రం స్నేహం అవి లేకపోతే ఇంకాభారంగా గడిచేదేమో! చంద్రం లాటి స్నేహితుడు ఇండియా తియ్యటి గుర్తుగా మిగిలిపోతాడు. ఎంతో సిన్సియారిటి కనిపిస్తుంది అతని మాటల్లో, చేతల్లో! భరత్ గురించి తను బెంగ పడక్కర్లేదు. అతని చక్కటి వ్యక్తిత్వపు నీడలో హాయిగా పెరుగుతాడు' అక్కడికి వెళ్ళగానే తనేదో ఉద్యోగం






పెన్సిళ్ళన్నీ ఆకారానికి సమానమే
కాని ఈ రకం మట్టుకు దీర్ఘకాలం వ్రాస్తాయి.

నటరాజ్ పెన్సిళ్ళు

గ్యారంటీ : చెక్కుతున్నప్పుడు విరగదు.
ఎందుకంటే, దీని "బాండెడ్ లెడ్", మిగిలిన వాటి కంటె ధాటీగా పని చేస్తుంది. మరి పెన్సిల్ ఎంత తక్కువ విరిగితే అంత ఎక్కువ కాలం మన్నుతుందన్న విషయం మీకు తెలుసుకదూ !



గ్యారంటీ: అతి మృదువుగా, అతినల్లగా వ్రాస్తుంది.
ఎందుకంటె, నటరాజ్ అసమానమైన లెడ్ ఫార్ములా కలిగివుంది. మైక్రొనైజ్డ్ గ్రాఫైట్ మరియు క్లేల మిశ్రమము.
ఇంకా, అతి ప్రత్యేకమైన శ్రేణిలో అప్సరా పెన్సిళ్ళు ! రాయుటకు, రంగులు వేయుటకు, డ్రాయింగుకు మరియు గ్లాస్ మార్కింగ్ ల కొరకు.

నటరాజ్ దీర్ఘజీవంగల పెన్సిళ్ళు

హిందుస్థాన్ పెన్సిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 79 పాల్టన్ రోడ్, బొంబాయి 400 001.

(OBM/4030/TL)

వెతుక్కోవాలి. అమ్మా, నాన్నలని ఒప్పించి పెళ్ళి ప్రయత్నానికి నాంది వెయ్యాలి... ఆలోచనలతో దీప కళ్ళు మెల్లగా మూతలు పడ్డాయి. అలా ఎంతసేపు నిద్రపోయిందో తెలియదు. ఎవరో తన గదితలుపులు 'దబదబ' బాదుతుంటే మెలుకువ వచ్చింది.

"ఎవరూ" అంటూ ఆవలిస్తూ తలుపు తీసింది.

"నేనే దీపా! టెలిగ్రాం వచ్చింది భరత్‌కి సీరియస్‌గా వుంది, వెంటనే రమ్మని. బట్టలు సర్దుకో. నే వెళ్ళైనా కారో, టాక్సీయో చూసి వస్తాను." గాలిదుమారంలా దూసుకుపోయాడు చంద్రం.

దీప మనస్సు ఒదిలింది. ఈ అర్ధరాత్రి ఎలా వెళతాం. అయోమయంగా చూస్తూ ఒక్క నిముషం ఏమీ తోచని దానిలా నిలబడింది. మరో క్షణం భరత్ మోహం కళ్ళముందు మెదిలింది. చటుక్కున లేచి ప్రయాణానికి సిద్ధం కాసాగింది.

చంద్రం టాక్సీకోసం, తెలిసినవాళ్ళ కార్ల కోసం పరుగులు పెట్టాడు. చంద్రం కావాలంటే కార్లు ఇచ్చేవాళ్ళు చాలమందేవున్నారు. చంద్రం సహాయంగా ఏమీ అడగడు. ఎప్పుడో తప్పనిసరి అయితే తప్ప. చంద్రం ఖంగారుగా ఇటు అటు తిరుగుతుండగా, మూడుకార్లు, రెండు టాక్సీలు వచ్చి వాకిట్లో వాలాయి. చంద్రం ఆ డ్రైవర్ని దగ్గర్కి పిలిచి "ఎవరు తక్కువ టైంలో మమ్మల్ని విజయవాడ చేరుస్తారు!" అంటూ అడిగాడు.

ప్రేమతీర్థం

కొంతమంది ఆరుగంటలు, అయిదు గంటలంటూ వసిగారు. ఒక అతను మాత్రం "నే తీసుకెళతాను రండి, నాలుగ్గంటల్లో" అని ఉత్సాహంగా చెప్పాడు.

మిగిలిన వాళ్ళంతా వెళ్ళి పోయారు.

కారు విజయవాడ పొలిమేర్లలోకి వచ్చేసరికి తూరుపు అప్పుడే తెల్లవారుతోంది! చంద్రం, దీప ఒక్కసారి తృప్తిగా గాలి పీల్చారు. ఇంత సేపు దిగులుగా, భయంగా కూర్చుని "భరత్ కెలా వుందో?" అనుకుంటూ బెంగతో గడిపారు. కారు అతను చెప్పినట్లు నాలుగు గంటల్లోనే చేరింది. అయితే కారు రోడ్డు మీద నడిచింది అనేకంటే ఆకాశంలో పరిగెత్తింది అనటం న్యాయం. అట్టే ట్రాఫిక్ లేకపోవటం వలన కారు ఎదురు లేకుండా దూసుకు వచ్చింది

కారు దీప పురుడు పోసుకున్న నర్సింగ్ హోమ్‌కే పోనివ్వమన్నాడు చంద్రం. చంద్రం ఊహ తప్పుకాలేదు. భాస్కర్, శారదమ్మ గారు వరండాలో కన్పించారు.

దీపని, చంద్రాన్ని చూడగానే వాళ్ళు ఆనందంగా ఎదురొచ్చారు.

"భరత్ కెలావుంది?" ఇద్దరు ఒకేసారి అడిగారు.

"భగవంతుడి దయవల్ల గండం గడిచింది. ఈ రాత్రి గడిస్తే గాని చెప్పలేం అన్నారు డాక్టర్. అందుకే మీకు టెలిగ్రామ్ ఇచ్చాం. ఇప్పుడే నిద్రపోతున్నాడు." శారదమ్మ నిశ్చింతగా వున్నట్లు అన్పించింది.

"ఏమైంది పెద్దమ్మా నే వెళ్ళేటప్పుడు బాగానే వున్నాడుగా!"

"నువ్వెళ్ళిన మరునాడు నుంచే విరోచనాలు మొదలైయ్యాయి. ఏదో తగ్గిపోతాయి కదా! డబ్బాపాలు కొత్త చేసాయెమో అనుకున్నాను. మర్నాడు వాంతులుకూడా మొదలైయ్యాయి. నాకేం తోచక చంద్రం స్నేహితుడు భాస్కరావికి కబురుచేసాను. అతను పాపం దైవంలావచ్చి ఆదుకున్నాడు. వెంటనే ఇక్కడకి తీసుకొచ్చి జాయిన్ చేసాం. డాక్టర్ మందులు వాడుతున్నా తగ్గనేలేదు. ఎంత భయపడ్డానో దీపా, నువ్వు నాకిచ్చిన బాబుని మళ్ళీ నీ కందించగలనో లేదో అనుకుంటూ! ఏది ఏమైనా మనబాబు మనకి దక్కాడు. అంతే చాలు. రండి చూద్దురుగాని, చాలా పాడైయ్యాడు. చూస్తే మీరే గుర్తు పట్టరు." శారదమ్మ కారిడార్ నుంచి బాబు వున్న గదిలోకి దారి తీసింది. బాబు నీరసంగా సొమ్మసిల్లినట్లు నిద్రపోతున్నాడు. శారదమ్మ చెప్పినట్లు బాబు గుర్తు పట్టనంతగా చిక్కిపోయాడు. దీప మనసు మొట్ట మొదటి సారిగా భరత్ గరించి మూలిగింది. వీడు తల్లి వుండి 'అనాధ' అయ్యాడు. ఒక్కసారి తనెందుకిలా కఠినంగా మారిపోయిందో దీప కర్థంకాలేదు.


"బాబుని డిస్టర్బ్ చేయద్దు, పడుకో నివ్వండి" అంటూ నర్స్ హెచ్చరించటంతో అంతా నిశ్శబ్దంగా బయటకు నడిచారు.

డాక్టర్ అప్పుడే కారువైపు నడవబోతున్న దల్లా వీళ్ళను చూసి ఆగి విష్ చేసింది. భరత్ ఆరోగ్యం గురించి కనుక్కుందామని దీప, చంద్రం ఆమె దగ్గరకు వెళ్ళారు.

"ఏమ్మా! పసిగుడ్డుని అలా వదిలేసి భార్యభర్త లిద్దరూ ప్రేమ యాత్రకి వెళ్ళారా!" మొట్ట మొదటి నుంచి దీప వైఖరి డాక్టర్‌కి చిరాగ్గానే వుంది.

"డాక్టర్!" అంటూ చంద్రం 'దో చెప్పాలని చూసాడు. డాక్టర్ ఆ అవకాశం ఇవ్వకుండానే, "మీవారు మీకీ విషయం చెప్ప లేదా! బాబు పుట్టినప్పుడు మీకు పిల్లలు ఇక పుట్టకుండా ఆపరేషన్ చేయాల్సివచ్చింది. ఆ విషయం తెలుసుకొని, బాబు విషయంలో చాలా జాగ్రత్త వహిస్తారనుకున్నాను. మీరంత

(44వ పేజీ చూడండి)



(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]

స్పందన

మంథా వెంకట రమణారావు

(గత సంచిక తరువాయి)

ఈ సంఘటన తరవాత అప్పారావుచాలా మారి పోయేడనిపించింది చంపకి. క్లాసులో అల్లరి తగ్గించేడు — మాష్టారు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినేవాడు. తక్కిన కుర్రాళ్లు ఎప్పుడన్నా రెచ్చగొట్టినా తిరిగి కలబడేవాడు కాదు.

"ఎలా ఉన్నాడు నీ అప్పారావు ?" అంటూ నాన్న చంపాని అడిగేవారు.

"నా అప్పారావేమిటి ?"

"నీ ఫ్రెండేగా ?"

చంపా సిగ్గుపడేది నాన్న మాటలకి. "అల్లరి తగ్గించేడు ... పాఠాలు శ్రద్ధగా వింటున్నాడు !"

"చూసేవా ఎలా మారిపోయేడో ? ఎంత చెడ్డవాడిపట్ల అయినా మనం మంచిగా ప్రవర్తించినట్లయితే అతడి హృదయంలో మార్పొస్తుంది. లోకమంతా శత్రువులని అనుకోడు !" అంటూ లెక్చరిచ్చేరు నాన్న

ఒకనాటి సాయంత్రం అప్పారావు అమ్మ వచ్చింది చంపా ఇంటికి. వెంట అప్పారావున్నాడు. ఆమెను చూసి చంపా ఆశ్చర్యపోయింది. నీరసంగా, అస్థిపంజరంలా ఉంటుంది అనుకుంది చంప. ఆమె ఎంతో ఆరోగ్యంగా కనిపించింది. నుదుట పెద్ద బొట్టు చెవులకి పొళ్ల దుద్దులు. చేతులకి నిండుగా గాజు గాజులు. ఎంతో కళగా, అందంగా అగుపడింది ఈమె ఇంత బాగుండగా, మరో పెళ్లెందుకు చేసుకున్నట్టు అప్పారావు తండ్రి ? కాని మగాడికి చపలత్వం ఎక్కువనీ, భార్య పదేళ్లు కాపురం చేసి పిల్లల్ని కనగానే మగాడి దృష్టి మరో ఆడదానివేపు మొగ్గుతుందనీ, అప్పారావు కులంలో మగాడికి ఇద్దరు పెళ్లాలుండడం సహజమేననీ నాన్న అనగా చంపా వింది

అప్పారావు తల్లి నాన్నతోనూ, అమ్మతోనూ మాట్లాడింది తమ కుటుంబ విషయాలు చెప్పింది. చంపా పుట్టిన రోజుకి అప్పారావుని పిలిచినందుకు కృతజ్ఞతలు చెప్పింది. చంపాని దగ్గరకు తీసుకొని బుగ్గ పుణికింది.

"అప్పారావుని సదువు మానిపించి, ఆడ్ని పనిలో యెడదామని జూస్తున్నాడయ్య ! యేవో రాయడం సదవడం ఒచ్చినాయి గావా... మరి సదువుకుని నాబం ఏటంటాడు — తమరేటి సెలవిస్తారు బాబూ ?" అని సలహా అడిగింది —

ఓ సిగరెట్టు వెలిగించి, అంతా విన్నారు నాన్న. అంతా విన్నాక అన్నారు... "మెట్రిక్ పాసయినా ఉద్యోగాలు దొరికిపోవడంలేదు ! ఏదన్నా టెక్నికల్ చదువు చదవాలి. అంటే టైపు చెయ్యడమో... షార్ట్‌హేండో... ఓవర్సీరు కోర్సో చెయ్యాలి — అంతవరకూ ఆగే పరిస్థితి కాదు మీది. నన్నడుగుతే ఎనిమిదో క్లాస్‌లో చదువు చాలు. లారీ, కారు మెకానిజమ్‌లో ట్రెయినింగు వీడి తండ్రి ఇస్తానంటూ ఉంటే అంతకన్న ఏం కావాలి ? ఆ పనిలో పెట్టడమే మంచిది !" అని సలహా ఇవ్వగా, ఆమె ముఖం ఆనందంతో వెల్లివిరిసింది —

ఆమెకి బొట్టుపెట్టి, రవికలగుడ్డ ఇచ్చిందమ్మ. దాంతో అప్పారావు తల్లి ఎంతో ఆనందించి, సంబర పడిపోయి అమ్మ కాళ్లకి మొక్కింది.

* * *

అప్పారావు మరుఏడు చదువు మానేసేడు. తండ్రికి సాయంగా, తండ్రి పనిచేసే వర్క్‌షాప్‌లో మెకానిక్‌గా చేరేడు.

ఆ సంగతి నాన్న అమ్మతో చెప్తూ.. "మన రామిగాడ్ని కూడా అలా మెకానిక్‌గా చేయిస్తే బాగుణ్ణు ! వాడిని కాలేజిలో చేర్చి ఏం లాభం ?"

అమ్మ ముక్కుమీద వేలు వేసుకుంది "అదేమిటి మరీ చోద్యం ? ఇంకెప్పుడూ అలా అనకండి ! కాలేజిలో చేర్పించలేకపోతే టైపో ఏదో నేర్పించండి కాని ఆ మాల మంగలి పనిలో పెడతారా ?"

"నీ మొహం ! ప్రతి పనీ కష్టపడి చేసేది, దొంగపని కానిదీ గౌరవమైనదే మరలు బాగు చెయ్యడం, నడపడంలోనే భవిష్యత్తుందే ! ఈ గుమస్తాగిరీలూ, ఆఫీసర్ గిరీలూ లాభంలేదు ! స్వంతంగా ఒక వర్క్‌షాపు పెట్టుకుంటే ఎవరిమీదా ఆధారపడక్కర్లేదు !"

అమ్మ ఆ మాటలు చెవిని పెట్టలేదు !

9

రామానికి, నాన్నా, అమ్మా, శ్రీనూ, చంపా, నాన్నమ్మా తదితర బంధువర్గం వీరంతా తన ఉనికి కోసం, తన మంచీ, తన బాగూకోసం ఉన్నట్టనిపించేవారు ! ఇంటికి పెద్దకొడుకు .. అవడాన చిన్నప్పట్నించీ అమ్మా, నాన్నా ఏం కావలిస్తే అది అమర్చిపెట్టేవారు దాంతో రామానికి ఈ సంసారంలో తన స్థానం ప్రత్యేకమైనది అన్న అహంభావం పెరిగింది. ఆ అహంభావం పైకి కనిపించేది కాదు. అణగిమణగి మనసు లోతులలో ఉండి అతడ్ని ప్రభావితుడ్ని చేసేది

శ్రీను పుట్టేక తల్లిదండ్రుల ప్రేమ శ్రీను మీదకి మళ్లింది. తన మీద కుప్పించవలసిన ప్రేమానురాగాల్లో కొంతభాగం శ్రీనువేపు మళ్లడం సహించలేక పోయేవాడు రామం ఆ చిన్నవయసులో తల్లిదండ్రుల ప్రేమని పరీక్షకు పెట్టేవాడు. ఏదో ఒకవస్తువు కావాలనేవాడు — ఆ వస్తువు కొనడానికి తండ్రి దగ్గర డబ్బుండేది కాదు. అందుకోసం ఎంతం పట్టి ఏడ్చేవాడు. "తమ్ముడు కయితే కొంటారు కాని, నాకు కొనరు !" అనేవాడు. కలిగి ఉన్న వాళ్ల కుటుంబంలోని అబ్బాయిల దగ్గర ఆ వస్తువు చూసేవాడు. అది కావాలని కూర్చొనేవాడు. ఎంత బోధ పరచ ప్రయత్నించినా లాభం ఉండేది కాదు.

ఎనిమిదేళ్ల వయసు వరకూ అలా నడిచింది తమ్ముడంటే ఒక విరోధ భావం మనసులో ఉండేది. వాడు నాలుగేళ్ల బాలకుడిగా ఉన్నప్పుడు గిల్లి, కొట్టి, ఏడిపించేవాడు. వాడు 'గీ'పెట్టి ఏడుస్తే తల్లిదండ్రులు పడే గాబరా, ఆవేదనా చూసి ఆనందించేవాడు.

కాస్త ఎదిగాక, ఆటల్లోకూడా తమ్ముడు శ్రీనుని తనతో సమానంగా ఆటలలో ఆడించేవాడు కాదు తన స్నేహ బృందంలోకి శ్రీనుని చేరనిచ్చేవాడు కాదు. "నువ్వు నీ స్నేహితులతో ఆడుకో ! నేను నా స్నేహితులతో ఆడుకుంటాను!" అనేవాడు.

దాంతో శ్రీను ఏడుపు లంకించుకొనేవాడు "నాన్నా ! చూడు ! రామం నన్ను వాడితో ఆడనివ్వడంలేదు !"

నాన్న కేక పెట్టేవారు. "ఒరే రావుడూ ! వాడినీ ఆడనివ్వరా!"

"అలాగే నాన్నా !" అంటూ కేక పెట్టేవాడు తిరిగి శ్రీను ఆటల్లో కలుస్తే, వాడు దొంగాటలో దొంగయితే ఎవ్వరూ దొరక్కుండా తప్పించుకొనేవారు. బంతాటయితే వాడిదగ్గరికి బంతి ఎప్పుడూ పోయేదికాదు చెడుగుడు ఆటే అయితే వాడు వెంటనే అవుటయిపోయి బయట కూర్చునేవాడు గోళీకాయలూ, గోటీబిళ్లా ఆటయితే వెంటనే ఓడకొట్టబడేవాడు ఇంతలా అవమాన పరచబడ్డా, బహిష్కరించబడ్డా, శ్రీను బంకలా పట్టుకు వదిలేవాడు కాదు అన్న రామం ఎక్కడికిపోతే, శ్రీను కూడా లక్ష్మణుడిలా వెంట తగిలేవాడు.

వేసవికాలం శెలవల్లో శ్రీను పోరు మరీ ఎక్కువగా ఉండేది రామానికి ఏటికి వెళ్తే వెంట శ్రీనుగాడు — తోటకి వెళ్తే వెంటపడుతూ వాడే !

శ్రీను వెంటనుంటే తన స్వతంత్రత పోయినట్టుండేది రామంకి తను చేసే ప్రతీ పనీ, అనే ప్రతి మాటా గమనించడం వల్ల, స్వేచ్ఛగా స్నేహితుల మధ్య ప్రవర్తించడానికి స్వేచ్ఛకి భంగం కలిగేది


తన బృందంలో కొందరు రౌడీ కుర్రాళ్ళుండేవారు వరో బృందంతో తగువు వచ్చినప్పుడు, వారు ధారాళంగా బూతుపదాలను వాడి, తిట్ల బాణాలని వదిలేవారు ఆ బూతు మాటలు తాను వినొచ్చును కాని, తమ్ముడు వినడానికి పనికిరాదనే భావం ఉండేది రామంకి. తమ్ముడి ముందు బూతు మాటలు వినడానికి ఎంతో ఇబ్బందిగా ఉండేది రామానికి.

వయసు పెరిగేకొద్దీ, చదువులో బాగా నిమగ్నుడయినప్పట్నించీ, ఆ రౌడీ కుర్రాళ్ల స్నేహం వదిలిపోయింది రామానికి. తన క్లాసు, తన పైక్లాసు కుర్రాళ్ల పరిచయం స్నేహం పెరిగింది తిట్లు, బూతులు మాట్లాడుకొనే బృందాలకి దూరంగా ఉండేవాడు — మర్యాదరామన్నయేడు —

అయినా సరే, ఆ కంపెనీలోకీ, తమ్ముడు పనికొచ్చేవాడు కాదు. తనమీద కురిపించవలసిన ప్రేమానురాగాలని తల్లిదండ్రులు శ్రీనుమీద కుప్పిస్తున్నారన్న రోషం, ఎనిమిదోక్లాస్‌కి రామం వచ్చినప్పటినించీ ఆధిక్యతా భావంగ మారింది. శ్రీనుగాడు ఎందులోనూ నాకు సమానుడు కాదు. అందువల్ల వాడు నాతోకాని, నా స్నేహితులతో కాని తిరగడానికి వీల్లేదు అన్న అహంభావం.

చంపా పుట్టేక తల్లిదండ్రుల ప్రేమ చంపా

జరిగిన కథ-3 : చంప నాన్న కాశీపతి చారీ చాలని జీతంతో ఆ ఇంటిని అలానే నెట్టుకొస్తున్నాడు మధ్య తరగతి కుటుంబంలో ఉండే చికాకులు, సమస్యలు ఆ ఇంట్లోనూ వున్నాయి చంప నాన్నమ్మకి వోపిక ఉన్నంత కాలమూ చాకిరీ చేయించుకొన్న కొడుకులూ, కూతుళ్ళూ ఆమెకు వోపిక తగ్గడంతో ఆమెను పోషించటానికి వంతులు పడ్డారు చంప మామ అవధానివల్ల నాన్నకి ఏర్పడ్డ చిలుము గొట్టం అలవాటులో అమ్మా, నాన్నల మధ్య వాదోపవాదాలు చెలరేగేవి చంప అన్న రామంని కాలేజీలో చేర్పడానికి అమ్మ గాజులు అమ్మక తప్పలేదు ఖర్చులు పెరగడంతో నాన్న సిగిరెట్లు మానివేయగా చంప బాధపడుతుంది. గతంలో తన కంపాస్ బాక్స్ దొంగిలించిన అప్పారావ్‌ని తన పుట్టినరోజు అని చెప్పి తన ఇంటికి నాన్న చెప్పగా ఆహ్వానిస్తుంది చంప. అతను వెళ్ళిన తర్వాత అలా దొంగిలించడం అతని తప్పుకాదని ఆ విషయంమీద ఓ లెక్చర్ ఇచ్చాడు నాన్న.



మీదికి మళ్ళింది. దాంతో రామానికి కొద్దిగా ఊరట కలిగింది. చంపాతో అతడికి విరోధంలేదు. చంపా ఆడపిల్ల! తనతో ఎలానూ సమానురాలు కాలేదు. ఆమెని ఎత్తుకు ఆడించేవాడు, తిప్పేవాడు. వాత్సల్యం చూపించేవాడు కాని అమ్మ, "ఒరే రామం! చంపాని కొంచెం ఆడించు బాబూ!" అని, పనిలా తగులుస్తే మాత్రం, ఆ పని చెయ్యడం తన తాహతుకు తక్కువగా భావించేవాడు. "నేను క్లాసు లెక్కలు చేసుకుంటున్నాను! శ్రీనుగాడ్ని ఆడించమను!" అని తమ్ముడి మీదకా పని నెట్టేవాడు. శ్రీను సంతోషంగా చంపని ఆడించేవాడు. అతడికి ఆ చిన్న వయసులో చంపా అంటే స్పెషల్ అభిమానం.

చంపా పెద్దదయి, తనవెంటా, శ్రీనువెంటా ఆటలకి వస్తానసరికి, ఆమెని తప్పించుకోడం గగనం అయ్యేది మగాళ్ళతో సమానంగా, మగాళ్ళ మధ్య ఇదెందుకు? నాన్నా, అమ్మా చంపాకి సపోర్టు! అప్పుడు శ్రీనూ, రామం చంపని తప్పించుకుందుకి ఎత్తులు వేసేవారు.

"నువ్వు ఆడదానివి! మాతో నీకు ఆటలేమిటి?" అంటే చంపకి అర్థం అయ్యేది కాదు — ఆటలు ఆటలే... అందులో ఆడేమిటి? మగేమిటి? అన్న భావం ఉండేది ఆమె మనసులో — ఆమెకి అన్నలమీద విపరీతమైన అభిమానం, భరోసా, హీరోవర్షిప్పు. కాని ఆమె అభిమానం, వారికి అవసరం లేకపోయేది. ఈమె బాదర బందీ మాకు లేకపోతే చాలు అనిపించేది.

నాన్నమ్మే ఉంటే, చంపాని తప్పించుకోడం సులభం అయ్యేది నాన్నమ్మకి చంపని అప్పజెప్పేస్తే చాలు, ఏవో చిన్న చిన్న పనులు పురమాయించేది. "నీ కెందుకే మగాళ్ళతో సమానంగ తిరుగుళ్ళు? ఇలా రా! నాకు కాస్త వంట సాయం చెయ్యి మడిబట్టలు కట్టుకొని!" అంటూ పని తగిల్చేది. పొరుగింటికెళ్ళి కరివేపాకు రెమ్మలు తెమ్మనేది లేదా చెంపని వెంటపెట్టుకొని పెద్దకూతురు ఇంటికో, బుచ్చికూతురు ఇంటికో వెళ్ళేది నాన్నమ్మ

రామానికి ఈ మేనత్తలంటే ప్రత్యేక అభిమానం ఉండేవి కాదు — బుచ్చి అత్త ఒకే ఒక కొడుకు సుబ్బడ్ని తనకన్న ఎన్నో రెట్లు తక్కువగా చూసేవాడు అవధాని మామ నున్యాలనించి వచ్చినప్పుడు మాత్రం, నాన్న వెళ్ళినప్పుడు తనూ వెళ్ళేవాడు వాళ్ళ ఇంటికి అవధాని మామ ఒక ఎట్రాక్షను! మావని రామం అడవినించి వచ్చిన జంతువుని వింతగా చూసినట్టు చూసేవాడు. అవధాని మావ చిలుముగొట్టం పీలుస్తున్నప్పుడు రామానికీ ఓసారి ఆ చిలుముగొట్టం పీల్చాలి అనిపించేది. అవధాని మావ లేనప్పుడు ఆ చిలుము గొట్టం తీసి వాసన చూసేడు ఆ గంజాయి వాసనకి కడుపులో తిప్పింది. తల గిర్రున తిరిగింది. ఎలా పీలుస్తారు చెప్మా ఈ పొగని? నాన్న కూడా పీలవడం ఆరంభించేరు! ఇందులోని ప్రత్యేకత ఏమిటో?

గుమ్మడి పాదుకాని, బీర పాదుకాని ఎండిపోగా, దాని వలంపటి ఎండు తీగెలని విరిచి, నీళ్ళ పొయ్యి దగ్గర నిప్పుతో ముట్టించి చుట్టలా కాల్చి పొగ వదిలేవాడు — ఏదో ఘనకార్యం చేస్తున్నట్టనిపించేది. చంపా ఓసారి చూసి, "నన్నూ కాల్చనియ్యవా అన్నయ్యా!" అంది—"ఛీ! ఫో! నువ్వు ఆడదానివి!" అన్నాడు — చంపా ఏడ్చింది —





'రీగా' లో కుక్కల ప్రదర్శన

సోవియట్ యూనియన్‌లోని రీగాలో శునకప్రియుల సంఘం వారు నిర్వహించిన ప్రదర్శనలో 50 జాతుల కుక్కలను ప్రదర్శించారు. స్కూలు పిల్లలనుంచి విద్యావేత్తలవరకూ దాదాపు 3 వేల మంది సభ్యులుగా ఉన్న ఈ సంఘం గత 6 సంవత్సరాలుగా పనిచేస్తూంది. 11 కుక్కల సంవర్థక క్లబ్బులు యిందులో ఉన్నాయి. ఈ సంఘం ఊర కుక్కలను సంరక్షించే నిమిత్తం నిధిని ప్రోగుచేసింది. ఈ సంఘంవారు పోషించే కుక్కలను దేశ సరిహద్దుల కాపలాకోసం, నీటిలో మునిగిపోయేవారిని రక్షించడంకోసం, అంధులకు దారిచూపే నిమిత్తం వినియోగిస్తున్నారు. [సో. వా. సం.]

10

స్పందన

గీత అత్త అంటే ఎంతో అభిమానం రామానికి.

తన తండ్రికుండే అప్పచెల్లెళ్ళందరిలోకీ ఆమె చిన్నది. ఆఖరి సంతానం నాన్నమ్మకి. ఆమె కడపలో ఉండేది. ఏడాది కోసారి ఈ ప్రాంతాలకి వచ్చినప్పుడు ఈ ఊరు తప్పకుండా వచ్చి ఓ పది రోజులపాటు ఉండేది.

గీత అత్త వస్తోందని ఉత్తరం వచ్చేసరికి ఎక్కడలేని ఆనందమూ రామానికి! మనసు ఎందుకో పరవశించిపోయేది!

నాన్నతో కూడా రైలు స్టేషనుకి వెళ్లేవాడు. రైలు ఎంత వేగం వస్తుందా అని ఎదురుచూసే వాడు. రైలు ఆలస్యం అయితే, దాని డ్రయివరు మీద కోపం వచ్చేది. రైలు రాగానే గీత అత్త కోసం ఆడవాళ్ళ పెట్టె దగ్గరకి పరుగుతీసేవాడు.

గీత అత్త ముఖం కిటికీ దగ్గర చిరునవ్వుతో కనిపించగానే రామం ముఖంమీద చిరునవ్వు ప్రతిబింబించేది.

అబ్బ! ఎంత నిర్మలంగా, అప్పుడే విచ్చిన పువ్వులా ఉంది అత్త ముఖం! ఎవరన్నా అంత దూరం రైల్లో ప్రయాణం చేసివస్తే ముఖం లోటకూర కాడలా తయారయిపోతుంది. బట్టలనిండా బొగ్గు గుండతో, లంఖణాలు చేసినట్టు మొహాలతో దిగుతారు. కాని గీత అత్త మాత్రం రైలు ఎక్కినప్పుడు ఎంత ఫ్రెష్‌గా ఉండేదో, రైలు దిగేటప్పుడూ అంత తాజాగానూ ఉండేది.

జుత్తు బర్మాముడి చుట్టి, దానిచుట్టూ పువ్వులు ముడుచుకొనేది. కళ్లకి కాటుక. నుదుట ఎర్రటి చిన్న బొట్టు. చెవులకి రాళ్ల దుద్దులు — ముక్కుకి మూడు రాళ్ల బేసరీ. చేతులకి నాలుగు జతల బంగారం గాజులు.

ఇంక గీతత్త కట్టుకొనే చీరల గురించి ఊహించటమే రామానికి కష్టమైపోయేది ఆ రోజుల్లో, అంటే ఆ చవక రోజుల్లో కూడా యాభై రూపాయలకి తక్కువ ఖరీదు చేసే చీ కట్టేదే కాదు! ఎర్రటి రిబ్బన్ బోర్డరు... నల్ల చీర... ఎర్రటి రవిక — జరీ బోర్డర్ కుంకు రంగుచీర, దానికి మేచింగ్‌గా తెల్లటి రవిక... ఇల రకరకాల రంగుల కలయికలు — ఏ చీర కట్టుకున్నా ఆమెకు అమిరేది. కాళ్లకి అకు చెప్పులు!

రైలు ఆగగానే... "ఒరే రామం



daCunha-S-22 TL

ఇక్కడున్నాను ?'' అంటూ మృదుమధుర కంఠంతో పిలిచేది.

ఒక ట్రంకుపెట్టె... రెండు బుట్టలు... ఓ హేండ్‌బ్యాగు... వాటిని నాన్న స్వయంగా దించేవారు.

రామం పరుగున వెళ్ళి గీత అత్త చెయ్యి అందుకొనేవాడు. చంప రెండో చెయ్యి పట్టుకొనేది. శ్రీను తమతో కలబడేవాడు.

''దిగనీండ్రరా ముందు !'' అంటూ నవ్వుతూ అనేది --

సామాన్లు జట్కాలో పెట్టేక, అత్తకీ, చంపకీ, శ్రీనుకీ మాత్రం చోటు ఉండేది. శ్రీనుగాడ్ని లాగేసి, రామం కూర్చోబోగా, అత్త మందలించేది ... ''ఒరే రామం ! నువ్వూ, నాన్నా నడిచి రండి ! శ్రీను నీ కన్నా చిన్నవాడుగా ? శ్రీనూ, చంపా నాతో వస్తారు !''

రామానికి ఎంతో నిరుత్సాహం కలిగేది. ఇంటికి అత్త చేరుకొనే సమయానికే తాము చేరుకుంటేనే గొప్ప ! ''నాన్నా ! మనమూ జట్కా ఎక్కుదాం !'' అంటూ మారాం చేసేవాడు. నాన్న ఓ క్షణం ఆలోచించి ... ''సరే ! ఒరే శ్రీనూ ! నువ్వూ ఇలా వచ్చి. మనం ముగ్గురం ఒక జట్కా ఎక్కుదాం !'' అని అనగానే తను ఆనందంతో గెంతు వేసేవాడు.

ఇంటి దగ్గర రెండు జట్కాలూ ఆగగానే, ముందు దిగి, ''అమ్మా ! గీతత్త ఒచ్చింది !'' అంటూ ఓ గావు కేకవేసి, అత్త చెయ్యి పట్టుకుని,

స్పందన

ఇంట్లోకి తీసుకువెళ్ళేవాడు. అమ్మ వీధిగుమ్మంలోనే ఉండేది, అంతా ఎప్పుడు వస్తారా అని ఎదురు చూస్తూ.

గీత అమ్మని వాటేసుకొని, ''ఏం వదినా ! ఇంతలా చిక్కిపోయేవ్!'' అనేది ఎంతో ఆప్యాయంగా!

''ఏం చెప్పమంటావ్ గీతా ! చాకిరీ ! చాకిరీ ! తెల్లవారుజామున లేచిన దగ్గర్నించి రాత్రి పది వరకూ చాకిరీ తప్ప మరోటి లేందే !'' అంటూ తన గొడవంతా ఏకరవు పెట్టేది.

నాన్న ... ''సర్లేద్దూ ! నీ సోదెంతా తరవాత కాని, ముందు ఇన్ని కాఫీ చుక్కలు పడి ... ఆ చేత్తో నాక్కూడా ఒక చుక్కియ్యి !''

''అమ్మా ! నాక్కూడా !'' రామం వంత పాడేవాడు.

* * *

గీతత్త ఉన్నన్నాళ్లూ రామానికి తన హోదా ఎంతో పెరిగిపోయినట్లనిపించేది. తన స్నేహితులతో గొప్పగా చెప్పకొనేవాడు ! ''మా ఆంటీ ఒచ్చింది ! కడపలో ఉంది తెల్సునా ? అంత దూరం నించీ ఒక్కర్తె రైల్లో వచ్చేసింది ! ఎంత ధైర్యం అనుకున్నావ్ ? ఆంటీకి రౌడీలంటే భయమేలేదు ! ఓ సారేమయిందో తెలుసునా ?'' అంటూ ఓ కథ చెప్పేవాడు గీతత్త ధైర్యసాహసాల గురించి.

రామం అసలు చెప్పదలచుకున్నదీ, కాని చెప్పలేనిదీ, అతడి మనసు లోతులలోనే ఉండిపోయి దోబూచులాడుకొనేది, అత్త తాలూకూ అందం !

అత్త ఎంతో అందమైనది ! అత్త ఎంతో అధునాతనంగా ఉంటుంది ! అత్తకి అన్ని ఫేషన్లూ తెలుసు ! గీతత్త, ఈ తమపట్నంలోని ఎందరో షోకైన ఆడవాళ్లకన్నా షోకైనది ! ఈ ఊళ్ళోని ఎంత అందమైన ఆడదైనా, గీతత్త కాలి గోరుకి సాటిరాదు ! ఇవీ గీతత్త గురించి రామం భావాలు-- ఈ భావాలకి మాటల రూపం ఇవ్వడం కష్టమయ్యేది.

కాని ఒక కోరిక ఉండిపోయింది... గీతత్తని తన స్నేహితులంతా చూసి అబ్బుర పడాలి ! వారంతా గమనించగా తను అత్తతో తిరగాలి !

గీతత్త, పెద్దత్త ఇంటికీ, బుచ్చత్త ఇంటికీ వెళ్ళినప్పుడు ఆమెతో కూడా వెళ్ళేవాడు రామం. తనకుండే మంచి బట్టలు కట్టుకొనేవాడు.

అప్పటికీ తృప్తి ఉండేది కాదు. అత్తతో తను తిరగడం, ఎందరో స్నేహితులు చూడడం అయ్యేది కాదు. అందువల్ల, ''అత్తా ! సినిమాకి వెళ్దాం !'' అంటూ మారాం చేసేవాడు. సాయంత్రం ఆరు గంటల ఆట సినిమాకి గీతత్తతో వెళ్తే తన స్నేహితులందరూ చూస్తారు. ఎందుకంటే, పార్కు దగ్గరున్న సినిమా హాల్స్ దగ్గర తచ్చాడుతూ ఉంటారు తన మిత్ర బృందం. గొప్పగా తను అత్త పక్కన నడుస్తూ ఉండగా వాళ్లు నోళ్ళు వెళ్లబుచ్చుకొని ఆశ్చర్యపోవాలి !

గీతత్తని సినిమాకి ఆయత్తపరచడమే కష్టమయ్యింది. అత్త ఒక్కర్తీ వెళ్లదు కదా ? అమ్మ

రావాలి, చంపా రావాలి, శ్రీనూ రావాలి! అదీకాక, సినీమా టిక్కట్లకి డబ్బు అత్తచేత ఖర్చు చేయించడం నాన్న ఒప్పుకోరు. నాన్న చేతిది కనీసం ఐదు రూపాయలు వదిలిపోతుంది. కాబట్టి, రామం ఎన్నిసార్లు సినీమా టాపిక్ తెచ్చినా అత్త ఉత్సాహం కనపరచేది కాదు. "సరేలేరా! నేను వెళ్ళిపోయే ముందు మిమ్మల్నందర్నీ తీసుకవెళ్తాను!" అనేది. అందరూ రావడం రామాని కిష్టంలేదు. తనూ, గీతత్తే సినీమాకి వెళ్ళాలి! "అత్తా! నిన్ను నేను పిక్చర్‌కి తీసుకవెళ్తా!" అనగలుగుతే ఎంత బాగుణ్ణు! కాని తనదగ్గర డబ్బులేవీ? ఎంత వేగం చదివేసి, ఓ ఉద్యోగం సంపాదించి, జీతం అందగానే అత్తని సినీమాకి, హైయెస్ట్ క్లాసుకి తీసుకవెళ్దాం అనిపించేది.

అనుకోకుండా ఒక అవకాశం వచ్చింది. ఓ హిందీ సినీమా ఊరికి వచ్చింది — అది పాత సినీమా. అత్తకి నచ్చిన పాటలన్నీ అందులో ఉన్నాయిట! ఆ సినిమా చూస్తానంది! అది హిందీ సినీమా కాబట్టి ఇంట్లో ఎవరూ చూడ్డానికి ఎగబడలేదు! ఎవరికీ అర్థమయిచావదు. కలర్ పిక్చర్ కాదు — డాన్సులు లేవుట —

అత్తంది... "ఒరే రామం! నాతో సినీమా కొస్తావా?" అని అడగడం ఏమిటి రామం ఆనందానికి అవధులు లేవు.

"స్కూలు నించి తిన్నగా వచ్చే! ఇక్కడా అక్కడా చక్కర్లు కొట్టకు!" అంటూ వార్నింగిచ్చింది.

స్కూల్లో గొప్పగా చెప్పేడు ఫ్రెండ్స్‌తో ... "ఇవాళ నేనూ, మా అత్తా హిందీ పిక్చర్‌కి వెళ్తున్నాం ఫస్ట్‌షోకి!" అని.

"ఏం అర్థమయి చస్తుందిరా?" అని అడిగేరు.

"మా అత్తకి ఎంతో బాగా హిందీ వచ్చు! నాకు అర్థం చెప్తుంది!!" అన్నాడు. కాని వారెవ్వరూ అసూయ పడడం కాని, ఉడుక్కోడం కాని చెయ్యకపోవడంతో నిరుత్సాహ పడ్డాడు. ఇలాకాదు! అత్తపక్కని తను గర్వంగా నడుస్తూ ఉండగా వీళ్ళు చూడాలి! అప్పుడు ఏడ్చుకుంటారు!

సాయంత్రం ఐదు గంటలకే అత్త తయారయి పోయింది — రామం తనకున్న ఒక్క పంట్లామూ వేసుకున్నాడు — దానిమీద బుష్‌కోటు. పంట్లాం కొక గుండీ ఊడింది — కుడదామని స్పేర్ గుండీ కోసం వెతికాడు, దొరకలేదు. చంపామీద చిర్రుబుర్రులాడేడు. తనకున్న పన్నీ నిక్కర్లే—పంట్లాంకి పిన్ను పెట్టేడు.

తీరా బయల్దేరే వేళకి శ్రీను కూడా వస్తానన్నాడు. చంపా తయారయింది. అంత ఎత్తున ఎగిరిపడ్డాడు రామం — "మీకేమన్నా అర్థమవాలా, ఏడవాలా?"

"నీకు మాత్రం ఏం అర్థమయి ఏడుస్తుంది?" శ్రీను అడిగేడు.

"ఒరే ఇడియట్! నేను అత్తకి సాయం వెళ్తున్నాను!"

"ఒరే స్టుపిడ్! నేనూ అత్తకి సాయం వెళ్తాను!" శ్రీను ...

"నన్ను స్టుపిడ్ అంటావా!" అత్త ముందు అవమానం జరిగినట్టు స్వరుస లేచేడు!

"మరి నన్నెందుకు ఇడియటన్నావ్?"

"నా ఇష్టం! నే అంటాను! నీ కన్న పెద్ద క్లాసులో ఉన్నాను!"

"నేనూ అంటాను! నీకూ నాకూ ఒక్క ఏడాదే భేదం!" శ్రీను —

ఇలా వాక్ యుద్ధం జరిగేక హాల్‌వరకూ వెళ్ళి, అత్తని హాల్లో కూర్చోపెట్టి వస్తానని పట్టు పట్టేడు. అప్పుడు కోపం పట్టలేక, శ్రీనుని చెంప పెట్టు పెట్టేడు రామం. శ్రీనుకీ ఇది అవమానం అయింది — రామంమ్మీద విరుచుకుపడ్డాడు—రామం జుత్తు పీకేడు, రెండు చేతులతోనూ గుద్దుతూ — నాన్న ఇంట్లో లేరు —

అత్త ఇద్దర్నీ విడిపించి అంది ... "మీ ఇద్దరూ రావద్దు! నేనూ, చంపా వెళ్తాం!"

రామం కళ్ళ వెంబడి గిర్రున నీళ్ళు తిరిగేయి. "నేనింక నీతో ఎక్కడికీ రాను!" అంటూ బట్టలు విప్పేసి, పాత బట్టలు కట్టుకొని, తన చిన్న కొట్టు వంటి చదువుల గదిలోకి పోయి, ఏడుస్తూ కూర్చున్నాడు.

కొంత సేపయ్యాక అత్త వచ్చి బతిమిలాడింది. "లేరా! రాము! లే! నువ్వూ, నేనే వెళ్దాం పద!" అంటూ కుదిపేది.

ఇంతలో నాన్న రావడంతో శ్రీనూ, చంపా రంగం నించి తప్పుకొనేవారు. "ఏమయింది మీ సినీమా ప్రోగ్రాం?" అంటున్న నాన్న గొంతు విని పించగానే, గబుక్కున రామం లేచి, ఏమీ జరగ నట్టు బట్టలు మార్చుకొని, సినీమాకి బయల్దేరే వాడు.

అత్త పక్కని రోడ్డుమీద నడుస్తూ ఉంటే ఎంతో గర్వం, ఎంతో గొప్ప — మాటి మాటికీ రోడ్డంతా చూసేడు తనకి తెలిసిన వాళ్ళు తనని గమనిస్తున్నారా లేదా అని! ఔను! అత్తని అందరూ గమనిస్తున్నారు ఈ అధునాతన మహిళ ఎవరా అని.

హాల్ దగ్గర తన క్లాస్ పిల్లలు కాని, స్కూలు పిల్లలు కాని ఎవరూలేరు! అంత శ్రమా వృధా అయినట్టనిపించింది రామానికి. సినీమాకి రద్దీ లేదు. కుర్చీ టిక్కెట్లు కొన్నది గీతత్త. తనెప్పుడూ నేల క్లాసే!

మొదటిసారిగా వెళ్ళి కుర్చీ క్లాస్‌లో కూర్చున్నాడు! హాలంతా ఖాళీ! కుర్చీ సీట్లలో కూర్చున్న మగాళ్ళు అత్తకేసి అదోలా చూడగా, రామానికి అవమానకరంగా అనిపించింది. తనకే బలం ఉంటే, వాళ్ళలా అత్తని చూసినందుకు చితుగ్గా తన్ని ఉండును! అత్త ఇవేవీ గమనించ నట్టు ఖాతరులేనట్టు కూర్చుంది.

సినీమా ఎంతో బోర్ కొట్టింది. ఒక్క సీనరూ అర్థం కాలేదు! అత్త మాత్రం ఎంతో దీక్షగా చూసింది.

ఇంటర్వెల్ సమయంలో కూల్‌డ్రింక్‌లు ఇప్పించింది. పకోడీ పొట్లాలు కొంది.

సినీమా వదిలేసరికి పెద్ద తలనొప్పి పోయి నట్టనిపించింది రామానికి.

దారిలో, రూపాయి ఖర్చుచేసి, అందరికీ పకోడీ, కారంబూందీ పొట్లాలు కట్టించింది అత్త.

"ఎలా ఉందిరా సినీమా?" అని నాన్న అడిగేరు.

"చాలా బాగుంది!" అన్నాడు రామం, అత్త ముందు తనకి అర్థం కాలేదు అనడం ఇష్టంలేక. చంపా ఫకాల్న నవ్వింది — "ఒరే! రామం అన్నా! ఏమ్మిట్రా బాగుంది? తెల్లటి స్క్రీనా? కథేమిటో చెప్పు వింటాను!"

"మీవి మట్టిబుర్రల్లే! మీకు అర్థం కాకపోతే మరెవ్వరికీ అర్థం కావనుకుంటారు!" అంటూ సతాయించేడు రామం!

మర్నాడు సాయంత్రం గీతత్త తన శ్రావ్యమైన గొంతుతో తను చూసిన ఆ హిందీ సినీమాలోని పాటలన్నీ పాడింది. నాన్న శ్రద్ధగా విన్నారు. "ఎంత బాగా పాడతావ్ గీతా!" అన్నారు ఆనందంగా. అత్త ఎంతో సంబరపడిపోయింది!

11

అత్త తెచ్చుకున్న ట్రంకుపెట్టె తెరిపించి ఆమె చీరలూ, నగలూ చూడడం అమ్మకి ఆనందం!

ఆ పెట్టె ఎప్పుడు తెరిచినా రామం ఆ పెట్టె దగ్గర తయారు. ఎందుకంటే, ఆ బట్టలు ఎంతో అందంగా అగపట్టమే కాకండా, ఆ పెట్టెలోంచి అత్తరు వాసన గుమ గుమా గుబాళించేది.

అత్త పెట్టెలో సిల్కు చీరలు, ఖరీదైన జరీపుటాల నూలు చీరలు కాకుండా, అత్త నగలుండేవి. మరొక పెట్టెలో కనీసం ఇరవై రకాల గాజు గాజులుండేవి. వాటిని అమ్మ ఎన్నిసార్లో తీసి చూసేది. తన చేతులకా గాజులు వేసుకొనేది. అత్త చీరలు తను వాడేది. అవి కట్టుకొని, బంధువుల ఇళ్ళకీ, స్నేహితురాళ్ళ ఇళ్ళకీ అమ్మని తీసుకవెళ్ళేది.

అత్త మైసూర్ చందనం సబ్బు తప్ప మరో సబ్బు వాడేదికాదు. ఆమె పెట్టెలో రెండు సబ్బులు అలా పడేసి ఉండేవి, ఆ సుగంధం కోసం. కాని మా ఇంట్లోనో? కార్బలిక్ వాసన వేసే లైఫ్‌బోయ్ సబ్బు తప్ప మరో సబ్బు నాన్న ఏనాడూ కొనరు!

ఇంత అందం ఉన్నా, ఇన్ని బట్టలూ, నగలూ ఉన్నా, ఆమెను పువ్వులా చూసుకొనే భర్త ఉన్నా, అత్తకి ఒకటే లోపం — ఆమెకి పిల్లలు లేరు. వయసు ముప్పయి దాటింది.

"అన్నయ్యా! నాకు పిల్లలు కలగరా? చెయ్యి చూసి చెప్పు!"

నాన్న సిగరెట్టు ముట్టించి పొగ వదులుతూ "పిల్లలకేమే గీతా! ఇంకా ఎంత కాలం లేదు!" అంటూ చెయ్యి చూసేవారు.


నాన్నకి చెయ్యి చూడ్డంకన్న జాతకాలు చూడ్డం బాగా వచ్చు. ఆ సంగతి తరవాత —

నాన్న గీతత్త చెయ్యిచూడ్డం ప్రారంభించేసరికి అందరూ మూగేవారు చుట్టూ —

"ఇద్దరు పిల్లలు కనిపిస్తూ ఉంటేనే చేతిలో!"

అత్త ముఖం చేటంత అయ్యేది!

(ఇంకా ఉంది)



'కాళరాత్రి'లో రంగనాథ్, లత

సినిమా

—జి.వి.జి

అమ్మాయి మొగుడు - మామకు యముడు

స్వర్గీయ సి. అన్నాదురై కథ ఆధారంగా డాక్టర్ ఎం. కరుణానిధి స్క్రీన్‌ప్లే రాసి, సమర్పించే చిత్రానికి పై పేరు ఎందుకు పెట్టబడిందని అడిగితే, సంభాషణలకర్త త్రిపురనేని మహారథి తన సహజ ధోరణిలో చెప్పారిలా: "జమ్మిగూడెం జమీందారు అద్దాలమేడలోని ప్రతి గోడ అధికారమనే అహంకారంతో కట్టబడింది. అన్యాయమనే ఆలోచనలతో గట్టిపడింది. ఆ అధికారానికి అధిపతి రాజా రంగదొర అయితే, అహంకారానికి వారసురాలు రాజేశ్వరీదేవి... ఆ మేడలోకి సెక్రెటరీగా అడుగు పెట్టాడొక ఆశయధీశాలి. అతని ప్రతి అడుగు వెనుక — ఆ అహంకారాన్ని అణచాలనే ఆశయముంది. ప్రతి పలుకు వెనుక ఊహ తెలియని వయసులో గాయపడిన గుండె కోరే పగ ఉంది. ప్రతి కదలిక వెనుక కొండను సైతం కరిగించే కన్నీటి గాథ ఉంది... అందుకే — చిన్న వయసులో విషాదం తనను ప్రేమిస్తే, ఆ ప్రేమే ప్రతి క్షణం తనలో ప్రతీకారవాంఛను రగిలిస్తే — అందుకు సమాధానంగా రంగదొర వ్యతికారత్వం, అందలమెక్కిన అహంకార రూపం రాజేశ్వరీదేవిని వలచి, వలపించుకున్నాడు... ఆ ప్రణయం ఒక ప్రళయమై, అక్రమాల వక్రమ మార్గాలలో పయనించే జమీందారు ఆలోచనలకు అడ్డు నిలిచింది. పరమనీచుని పరమాత్ముడిలా పూజించే ప్రజల కళ్ళు తెరిపించింది. కథానాయకుని కార్యసాధనకు తోడ్పడింది. అలా అమ్మాయికి మొగుడై నిలిచాడు; మామకు యముడై గెలిచాడు."

ఈ చిత్రంలో కృష్ణ, రజనీశర్మ, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, గుమ్మడి, సారథి, రాజ్యలక్ష్మి, పుష్పలత, జయమాలిని ముఖ్య పాత్రలు ధరించారు. ఎం. ఎస్. విశ్వనాథన్ స్వరకల్పనలో శ్రీశ్రీ, ఆత్రేయ గీతాలు రాశారు. అమృతం దర్శకత్వంలో సెల్వాం నిర్మాత. "నవంబర్‌లో రిలీజ్ చేస్తున్నాం," అన్నారు నిర్మాణ బాధ్యతలను వహించిన టి. ఎస్. కిశోర్.

గోలనాగమ్మలో కాకిగోల

ఫకీర్ (సత్యనారాయణ), కపాలి (సారథి) ఎక్కడికో బయలుదేరారు. ఇంతలో "అమ్మో! దెయ్యం!" అన్న కేకలు వినిపించాయి. భయంతో పారిపోతున్న ఇద్దరు వ్యక్తుల వెనుక ఒక పిచ్చివాడు (కె. వి. చలం) కనిపించాడు. అతడు ఫకీరును అదేపనిగా చూసి గుర్తుపట్టి, పట్టుకొని, "ఆఁ! నువ్వేకదూ నన్ను బ్రతికించిన మంత్రగాడివి?" అన్నాడు. "నేనా!" అంటూ ఫకీర్ తేరిపార చూసేసరికి "దెయ్యం, దెయ్యం — అని నన్ను చూసి అందరూ పారిపోతున్నారు. స్నేహితులు, బంధువులు అందరూ వెలేశారు. చివరికి కట్టుకున్న పెళ్ళాం కూడా ఇంట్లోకి రాకుండా తరిమేసింది. నా ఆస్తంతా కాజేశారు. నాకిప్పుడు ఉండడానికి ఇల్లు లేదు. తినడానికి తిండి లేదు. కూడు, నీళ్ళు లేకుండా ఇలా బజార్లపాలైనాను. ఇదంతా నీ మూలానే. నా కష్టాలకన్నిటికీ నువ్వే కారణం," అన్నాడు పిచ్చివాడు.

"ఇదేం అన్యాయమయ్యా, ప్రాణదానం చేస్తే కృతజ్ఞత చూపాలిగాని," అన్నాడు ఫకీర్.

"ఎవడు చేయమన్నాడు ప్రాణదానం! నేను అడిగానా? హాయిగా చచ్చినోడ్ని మళ్ళీ బ్రతికించి, నా ప్రాణాలమీదికి తెచ్చావు," అంటూ ఫకీర్ చొక్కా పట్టుకున్నాడు పిచ్చివాడు.

"అయితే, ఇప్పుడేం చెయ్యమంటావురా? నీకే సహాయం కావాలో చెప్పరా!"

'నన్ను చంపెయ్! ఈ బతుకు నేను బ్రతకలేను. అందరూ నన్ను కాకులు పొడిచినట్టు పొడుచుకుతింటున్నారు."

"అయితే, నిన్ను కాకిని చేస్తాను. నిన్ను ఇప్పుడు కాకుల్లా పొడుచుకుతినే వీళ్ళంతా చచ్చిన తరువాత — వీళ్ళకు వేసే పిండాలు నువ్వు తింటే తప్ప, వీళ్ళకు పరలోకంలో గతులు ఉండవు... భం! భం! బసవేశ్వరా!" అంటూ ఫకీర్ మంత్రదండం తిప్పగానే పిచ్చివాడు కాకిగా మారిపోయాడు.

కపాలి "నీ పీడ విరగడైపోవాది పో! సచ్చినోళ్ళకి వేసే పిండదానాలే నీకు విందుభోజనాలు — నీ ఫుడ్ అయిపోనాది పో!" అన్నాడు.

కావు కావు మంటూ కాకి ఎగిరిపోయింది. ఫకీర్, కాపాలి నడక సాగించారు.

హాస్య నటుడు కె. కె. శర్మ నిర్వహణలో తయారయ్యే రైన్‌బో సినీ ఆర్ట్స్ "గోల నాగమ్మ" చిత్రానికి డి. వి. నరసరాజు రచయిత. చక్రవర్తి సంగీత దర్శకుడు. దేవరాజ్ ఛాయాగ్రాహకుడు పి. వి. రాజు దర్శకుడు. కె. వి. జి. కె. రెడ్డి సమర్పణలో తలాటం వెంకటేశ్వరరావు, కొండేపూడి సుబ్బారావు నిర్మాతలు.


సమయం సందర్భం
సహజమైన
విషయం మాకు తెలుసు
బిన్నీ



'ప్రేమాభిషేకం'లో..



'సీతాదేవి'లో...

* * *

ఇరుగు - పొరుగు

★ 1965 తర్వాత రేడియో పాకిస్తాన్ ప్రసారం చేసిన ఒకే ఒక మనదేశ చిత్రగీతం "ఆప్ జైసా కోయి". "ఖుర్బానీ" చిత్రంలోని ఈ హిట్ సాంగ్ లండన్‌లో కేవలం ఏడు వాద్యాలతో రికార్డు చేయబడింది.

★ డి. ఎస్. సుల్తానియా నిర్మించే "ఫార్ములా జడ్" చిత్రంలో అశోక్‌కుమార్‌తో పాటు అతని కూతురు ప్రీతి గంగూలి, అల్లుడు దేవన్‌వర్మ నటిస్తున్నారు

★ "షాన్" చిత్రం రీరికార్డింగ్‌కు సంగీత దర్శకుడు ఆర్. డి. బర్మన్ 150 వాద్యాలు ఉపయోగించాడట.

★ డైరెక్టర్ ఐ. వి. శశి గతంలో విజయనిర్మలవద్ద సహాయదర్శకుడుగాపనిచేశాడు.

★ "నట్వర్‌లాల్" తర్వాత "జిల్ జిలా" చిత్రంలో అమితాబ్‌బచ్‌చన్ పాటలు పాడాడు. ఇతను అమెరికాలో లతతోపాటు స్టేజ్‌మీద కొన్నిపాటలు పాడబోతున్నాడు.

★ తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, హిందీ, గుజరాతీ, పంజాబీ, బెంగాలీ, అస్సామీ, మరాటీ వగైరా పలుభాషా చిత్రాల్లో నటించిన రాధాసలూజా ఒక ఆంగ్ల చిత్రంలో నటించ డానికి అమెరికాకు వెళ్లబోతోంది.

★ "భగవద్గీత"ను ముస్లిమ్ నటుడు, దర్శక నిర్మాత సంజయ్‌ఖాన్ తెరకెక్కిస్తాడట. ఆరు మాసాలపాటు నిర్విరామ చిత్రీకరణతో పూర్తవుతుందట. ఆ తర్వాత "టిప్పు సుల్తాన్" చిత్రాన్ని నిర్మిస్తాడు.

★ "మాస్టర్‌జీ" చిత్రానికి దిలీప్‌కుమార్ స్క్రిప్టు రాస్తున్నాడు. ఒక వంక బొంబాయి షెరీఫ్‌గా బిజీగా ఉన్నా, మరో వంక "క్రాంతి" వగైరా చిత్రాల్లో నటిస్తున్నా – తీరుబడి దొరికినప్పుడల్లా ఆ స్క్రిప్టు తయారు చేస్తున్నాడు. ఇటీవల అతనెక్కడికి బయలు దేరినా – చేతిలో ఆ స్క్రిప్టుఫైల్ ఉంటోంది. దానికి మాతృక ఒక బెర్నార్డ్ షా నవలట.

★ "భారత్‌కీ సంతాన్" చిత్రంలో మన ప్రధాని ఇందిరా గాంధి గెస్ట్‌గా దర్శనమిస్తుంది. ఎమర్జన్సీ కాలంలో '20పాయింట్ ప్రోగామ్'ను సమర్థిస్తూ ఆ చిత్రం తీయబడింది. ఆ తర్వాత జనతా ఏలుబడిలో ఆ చిత్రాన్ని విడుదల చేయ డానికి సాహసించలేకపోయాడు నిర్మాత భగవంత్ ఎస్. ఆనంద్. ఇప్పుడు ఇందిరా గంధీ పునరా గమనంలో ఆ నిర్మాతకు పోయిన ప్రాణాలు లేచివచ్చినట్లయింది.

★ శివాజీగణేశన్ షూటింగ్‌లకు తప్ప ఇతర చోట్లెక్కడికి బయలుదేరినా కారును అతని కొడుకు రాంకుమార్ డ్రయివ్ చేయ వలసిందే. శివాజీ ప్రొడక్షన్స్ కొత్త చిత్రానికి రాంకుమార్ కథ, మాటలు రాస్తున్నాడు.

గురు శిష్యులు

"ఆడ వాసన అస్సలు పడని కృష్ణకు అమ్మాయిల్ని ఎలా బుట్టలో వేసుకోవాలో నేర్పిస్తారు ఎ. ఎన్. ఆర్. ఈ ప్రేమ పాఠాలు ఆసక్తికరంగా ఉంటాయి. వాస్తవానికి వీళ్ళిద్దరు ఏకోదరు లన్న విషయం వీళ్ళకు తెలీదు. ఒకరు సంపన్నుల ఇంట్లో, మరొకరు మధ్య తరగతి వారింట్లో పెరుగుతారు. ఒకరికి బుద్ధిబలమైతే, మరొకరిది బాహుబలం. సత్యనారాయణది ప్రతి డైలాగ్‌కు ముందు ఒక పాపులర్ పాట పాడేసే వెరైటీ పాత్ర," అంటూ వైజయంతీ కంబైన్స్ తాజా చిత్రం "గురు శిష్యులు" గురించి డైరెక్టర్ కె. బాపయ్య వివరించారు. సుజాత, శ్రీదేవి, అల్లురామలింగయ్య, నాగభూషణం, గిరిబాబు, ఎస్. వరలక్ష్మి తక్కిన పాత్రధారులు. గుహనాథన్ కథకు జంధ్యాల సంభాషణలు రాశారు. మహదేవన్ సంగీత దర్శకుడు.

నటుడు మాదాల రంగారావు నిర్మాణ సారథ్యంలో ఎఱ్ఱ మల్లెలు

"స్క్రిప్ట్ వర్క్ పూర్తయింది. నవంబర్‌లో సాంగ్స్ రికార్డ్ చేస్తాం. డిసెంబర్‌లో ఒంగోలులో ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తిచేస్తాం," అన్నారు "యువతరం కదిలింది" చిత్రంతో ఒక ఊపు ఊపిన మాదాల రంగారావు. తొలి చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులే ఈ మలి చిత్రానికి కూడా పని చేస్తారట.



పరిశుద్ధమైన గ్లిసరిన్ సబ్బు ఇదే మీ చర్మాన్ని యవ్వనంగా
ఉంచుతుంది, చర్మం ఆరకుండాను, ముడతలు పడకుండా సదా ఉంచుతూ
చమ్మను కాపాడుతుంది. ఇంత పరిశుద్ధమైనది మరి ఏ యితర
గ్లిసరిన్ సబ్బు దీనిలా లేదు—మృదువైన హిమానీ

ఎక్కువ నురుగుతో హిమానీ మీ ప్రతి అంగాలలో మన్ను మురికిని నిర్మూలించగలదు.

మీ చర్మాన్ని ఏ విధంగా వుంచాలో అటువంటిదే హిమానీ ఒక స్వచ్ఛమైన పారదర్శకమైన సబ్బు.
ఇప్పుడు మీ పట్టణానికి కూడా వచ్చింది.

గ్యారంటీ

60 సంవత్సరముల నుండి హిమానీ గ్లిసరిన్ సబ్బు ప్రకృతి శుద్ధమైన నూనెలతో తయారు చేయబడుతుంది ధరలు బాగా హెచ్చింప
బడుతున్నాయి అయినా సరే, మరి ఏ యితర గ్లిసరిన్ సబ్బులలా ...



గ్రహణం విడిచిందిలో గుమ్మడికాయ దానం

డబ్బున్న వాడికి లోకం దాసోహం అంటుంది. వాడేం చేసినా — సంఘం లోలోపల బాధపడుతున్నా, పైకి మాత్రం చప్పట్లు చరుస్తుంది. ఆ ఊరంతటికీ గొప్పవాడు మైనరుబాబు (నూతన్‌ప్రసాద్). అతని చుట్టూ వందిమాగధులు ఎప్పుడూ ఉంటారు. అతను అనుకున్న పని జరిగినప్పుడు తెల్లారిన తర్వాత గుమ్మడికాయ దానం చేయడం అలవాటు ... అలా ఓ రోజు దానం చేయడానికి సిద్ధంగా ఉండగా — వందిమాగధులు ఓ కుర్రాణ్ని ఎత్తుకొని వచ్చారు. మైనరుబాబు చకితుడై, "ఏంట్రా, వీణ్ణి తీసుకొచ్చారు? ఈ ఊళ్ళో ఇంకెవరూ లేరా?" అన్నాడు.

"లేరండి. ఏ మూల్నో ఉన్న వాళ్ళందరూ ఎక్కడో పెళ్ళి జరుగుతోందని సంబరానికెళ్ళిపోయారండి. అందుకని ఈ బుడతల్ని పట్టుకొచ్చాం," అన్నాడొకడు.

"రామరామ! ఎంచక్కా ఈ గుమ్మడికాయకు ముత్యాల ముగ్గులు కూడా పెట్టాం. దానం పుచ్చుకోడానికి బ్రాహ్మడే దొరకలేదా? ఊఁ సరే... ఇదుగో, మీ బాబు చదివేవోడే ఆ మంత్రం చదివెయ్," అన్నాడు మైనరుబాబు.

కుర్రాడు తెల్లమొహం వేసి, "నాకు రాదండి. నేనింకా పుస్తకమే పట్టుకోలేదు," అన్నాడు.

"నీ పిండాకూడు," అంటూ మైనరుబాబు తన జట్టులోని ఒకతని వంక తిరిగి, "ఓరేయ్, నువ్వు చదివెయ్యరా!" అన్నాడు.

"నాకు నోరు తిరగదండి," అన్నాడు వాడు.

"నీ శ్రాద్ధం ... ఏమీలేదురా! ఇష్టకామ్యార్థ సిద్ధిరస్తు — అనేయ్!"

"యిట్ట కర్మార్థ సిద్ధిరస్తు!"

"అప్పుడా! మిమ్మల్ని వేరతీయడం నిజంగా నా కర్మే!"

ఇంతలో అక్కడికి వచ్చిన గోపయ్య (మురళీమోహన్) "చేసిన కర్మకాండలన్నీ ఈ విధంగా కడిగేసుకుంటున్నారన్నమాట? ఊళ్ళోకొచ్చిన పంతులమ్మలందరూ నారిం తిరక్కుండానే ఎందుకెళ్ళిపోతున్నారో ఇప్పుడర్థమైంది," అన్నాడు.

"అర్థమైంది కదా? అయితే కడుపులో దాచేసుకో. ఎక్కడన్నా కక్కావనుకో, చిక్కుల్లో పడిపోతావ్. అందులోనూ ఒంటరిగాడివి."

మైనరుబాబు బెదిరింపులను లెక్క చేయకుండా "మైనరుబాబూ? బరితెగించిన మనిషికీ, బరిమీద పడ్డ పాముకీ ఏదో ఒకరోజున ప్రాణాపాయం తప్పదు. గుర్తుంచుకోండి," అంటూ గోపయ్య విసురుగా వెళ్ళిపోయాడు.

వి. బోస్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. ఎం. రెడ్డి, కె. తేజేశ్వరరావు నిర్మించిన కళ్యాణ చక్రవర్తి పిక్చర్స్ "గ్రహణం విడిచింది"లో కవిత నాయిక. దాసం గోపాలకృష్ణ రచయిత. రమేష్‌నాయుడు సంగీతం, ఎస్.ఎస్. లాల్ ఛాయ ఇతర హంగులు.

ఎ.ఎన్.ఆర్., ఎన్.టి.ఆర్. కలిసి నటించే చిత్రం

ఈశ్వరి చిత్ర వారి చిత్రం షూటింగ్ నవంబర్ 5న హైదరాబాద్‌లో సెట్స్‌కు వెళ్ళింది. ఎ. ఎన్. ఆర్., ఎన్. టి. ఆర్ సరసన శ్రీదేవి, రతి నాయికలు. కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో డాక్టర్ గణేశ్వరరావు, డాక్టర్ వెంకటేశ్వరరావు నిర్మాతలు. సత్యానంద్, చక్రవర్తి, కె.ఎస్. ప్రకాష్ తెరవెనుక కృషి చేస్తున్నారు.

చందమామ పిక్చర్స్ తొలి చిత్రం

"నవంబర్‌లో పాటలు రికార్డ్ చేస్తాం," అన్నారు బోయిన సుబ్బారావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. వి. కృష్ణప్రసాద్ నిర్మించే చిత్రంలో కృష్ణ, జయప్రద, నూతన్‌ప్రసాద్ ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. ఆర్. కె. ధర్మరాజు కథకుడు. చక్రవర్తి సంగీత దర్శకుడు. వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రాహకుడు. "జనవరి 16 నుంచి షూటింగ్ ఉంటుంది," అన్నారు ఈ చిత్రాన్ని సమర్పించే కె. నాగభూషణం.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ మూడు చిత్రాలు

"జనవరి నుంచి మార్చి వరకు కట్టా సుబ్బారావు డైరెక్షన్‌లో ఒకటి, ఏప్రిల్ నుంచి జూన్ వరకు రేఖ హీరోయిన్‌గా తాతినేని రామారావు డైరెక్షన్‌లో ఒక హిందీ పిక్చర్, జూలై నుంచి సెప్టెంబర్ వరకు దాసరి నారాయణరావు డైరెక్షన్‌లో ఎ. ఎన్. ఆర్., హీరోగా ఒక చిత్రం ప్లాన్ చేశాం," అన్నారు పి. ఎ. పి. అధినేత అనుమోలు వెంకటసుబ్బారావు.

శ్రీరస్తు – శుభమస్తు

"నవంబర్, డిసెంబర్, జనవరి మాసాల్లో షూటింగ్ ఉంటుంది" అన్నారు కట్టా సుబ్బారావు ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. నరసింహారావు, వై. వెంకటేశ్వరరావు, దోగిపర్తి సోమయ్య నిర్మించే శ్రీ ఆలయమ్మన్ క్రియేషన్స్ వారి "శ్రీరస్తు – శుభమస్తు" చిత్రానికి అక్టోబర్ 19న తొలి పాట రికార్డింగ్‌తో శ్రీకారం చుట్టబడింది. జయప్రద నాయిక. వీటూరి మాటలు, వేటూరి పాటలు రాస్తున్నారు. జె. వి. రాఘవులు, రంగా, భాస్కర్, ఎస్. కృష్ణమోహనరావు, కాకుమాని నాగేశ్వరరావు ప్రభృత సాంకేతికవర్గం. నవభారత్ ఎంటర్‌ప్రైసెస్ సమర్పణలో నిర్మాణత: వై. చిట్టిబాబు, నిర్వహణ: కొమ్మన కృష్ణమూర్తి చౌదరి. ఈ సంస్థ లోగడ కమలహాసన్ హీరోగా "మరో ప్రేమకథ" చిత్రాన్ని అందించింది.


'బంగారు బావ'లో సత్యనారాయణ, శ్రీదేవి



భోగిమంటలు ప్రారంభం

కృష్ణ హీరోగా విజయనిర్మల స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో టి. ఎస్. కిశోర్ నిర్మించే రోహిణి ఆర్ట్స్ వారి పై చిత్రం షూటింగ్ నవంబర్ 9న రామచంద్రపురంలో ప్రారంభమైంది. తొలి షెడ్యూల్ 23 వరకు జరుగుతుంది. రతి, సుధాకర్, సత్యనారాయణ, గుమ్మడి, నూతన్‌ప్రసాద్, ప్రభాకరరెడ్డి, గిరిబాబు, అల్లు రామలింగయ్య, కాకరాల, అంజలీదేవి, కృష్ణకుమారి, రమాప్రభ, ఝాన్సీ, జ్యోతిలక్ష్మి, జయమాలిని వగైరా నటవర్గం. ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, అప్పలాచార్య గీతాలకు రమేష్‌నాయుడు స్వరకల్పన చేశారు. పుష్పాల గోపీకృష్ణ ఛాయాగ్రాహకుడు. రెండవ షెడ్యూల్ నవంబర్ 28 నుండి డిసెంబర్ 3 వరకు, చివరి షెడ్యూల్ డిసెంబర్ 13 నుండి 20 వరకు ప్లాన్ చేసినట్లు ఈ చిత్రాన్ని సమర్పించే రచయిత మహారథి చెప్పారు.





'అమ్మాయి మొగుడు—మామకు యముడు'లో కృష్ణ, రజనీశర్మ

సి ని మా

పార్వతీ పరమేశ్వరులు

"నవంబర్‌లో రిలీజ్ చేస్తున్నాం," అన్నారు ఛాయాగ్రాహకుడు ఎస్. వెంకటరత్నం. ఈయన నిర్మించిన "పార్వతీ పరమేశ్వరులు"లో చంద్రమోహన్, చిరంజీవి, ప్రభ, స్వప్న, సత్యనారాయణ, జానకి, అల్లు రామలింగయ్య నటించారు. ఎం. ఎస్. కోటారెడ్డి దర్శకుడు.

త్యా గ య్య

సుందర సుకుమార సాహిత్య సంగీత కళామతల్లిని అలంకరించి, భక్తిపూరిత నీరాజనాలర్పించిన త్యాగయ్యగా జె. వి. సోమయాజులు నటించే నవత సినీ ఆర్ట్స్ వారి భక్తిరస సంగీత చిత్రాన్ని బాపు దర్శకత్వంలో ఎన్. కృష్ణంరాజు నిర్మిస్తున్నారు. అక్టోబర్ 20న తొలి కీర్తన ధ్వనిముద్రిక చేయబడింది. ముళ్ళపూడి వెంకటరమణ స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాస్తున్నారు. మహదేవన్, బాబా ఆజ్మీ, భాస్కరరాజా, రామచంద్రయ్య, టి. ఎం. సంతానం, కె. వి. రావు ప్రభృత సాంకేతిక సహకారంతో నిర్వహణ: ఎన్. అచ్యుతరామరాజు. డిసెంబర్‌లో చిత్రీకరణ ప్రారంభమవుతుంది.

జ్యోతిచిత్ర

"వేటూరి రాసిన ఐదుగు పాటలు రికార్డయ్యాయి," అన్నారు నిర్మాత కె. మురారి. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించే జ్యోతి చిత్ర వారి చిత్రంలో రాంజీ, అరుణ, అల్లు రామలింగయ్య, ప్రభాకరరెడ్డి, రమాప్రభ, చాట్ల శ్రీరాములు, రాళ్ళపల్లి పాత్రధారులు. మహదేవన్, గోపాల్‌రెడ్డి, కళాధర్, జి. జి. కృష్ణారావు వగైరా సాంకేతికవర్గం. "మన రాష్ట్రంలో డిసెంబర్ ఒకటో తేదీనించి షూటింగ్ జరుగుతుంది," అన్నారు ఈ చిత్రానికి మరో నిర్మాత అయిన విజయ బాపినీడు.

డైరెక్టర్ పి. చంద్రశేఖరరెడ్డి చిత్రావళి


"నవంబర్‌లో 'మానవుడు — మహనీయుడు, కాళరాత్రి, నవ్వుతూ బ్రతకాలి' చిత్రాలు విడుదలవుతున్నాయి," అంటూ తను కొత్తగా స్క్రీన్‌ప్లే, దర్శకత్వ భారాలు వహించే చిత్రాల గురించి పి. సి. రెడ్డి వివరించారు.

ఎస్. ఎల్. మూవీస్ "భోగ భాగ్యాలు" చిత్రానికి నవంబర్‌లో పాటల రికార్డింగ్, డిసెంబర్‌లో షూటింగ్ మొదలెట్టబడతాయి. కృష్ణ, శ్రీదేవి, గుమ్మడి, నూతన్‌ప్రసాద్, మోహన్‌బాబు, రమాప్రభ నటిస్తారు. వేమా వెంకటరెడ్డి సమర్పించే యామినీ ప్రొడక్షన్స్ "ఇల్లాలే ఇలవేల్పు" ద్విభాషా చిత్రంలో తండ్రీ కొడుకులుగా శరత్‌బాబు తొలిసారిగా ద్విపాత్రాభినయం నిర్వహిస్తారు. మద్దిపట్ల సూరి సంభాషణల కర్త. సత్యం సంగీత దర్శకుడు. ఎం. సి. శేఖర్ ఛాయాగ్రాహకుడు. వీరయ్యచౌదరి సహ నిర్మాత. డిసెంబర్‌లో పాటలు రికార్డ్ చేయబడతాయి. జనవరి నుంచి షూటింగ్ ఉంటుంది. డి. చెన్నారెడ్డి నిర్మాత. ఈశ్వరీ చిత్ర ద్వితీయ చిత్రం "అందరూ మాయగాళ్ళే" అగ్రశేణి తారాగణంతో తెలుగు, తమిళ భాషల్లో తయారౌతుంది. జనవరిలో పాటలు రికార్డవుతాయి. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో ఔట్‌డోర్‌లో చిత్రీకరణ జరుగుతుంది. పరుచూరి వెంకటేశ్వరరావు రచయిత. దేవి కమల్ మూవీస్ తాజా చిత్రంలో కృష్ణంరాజు హీరో. ఫిబ్రవరిలో గీతాలు ధ్వనిముద్రిక చేయబడతాయి. మార్చి, ఏప్రిల్ నెలల్లో జరిగే షూటింగ్‌తో చిత్రం పూర్తవుతుంది. భీశెట్టి లక్ష్మణరావు రచయిత. శేఖర్‌బాబు నిర్మాత. కృష్ణ, శ్రీదేవి జంటలో జూన్ నుండి శ్రీదేవి ఆర్ట్ పిక్చర్స్ "ఏరువాక" చిత్రం మొదలెట్టబడుతుంది. "ఇవి కాక మరో మూడు ప్రముఖ సంస్థలు తీసే చిత్రాలున్నాయి. వాటి వివరాలు దరిమిలా తెలియజేస్తాను," అన్నారు లోగడ "మానవుడు — దానవుడు, బడిపంతులు, ఇల్లు — ఇల్లాలు, పాడిపంటలు" వగైరా హిట్ చిత్రాలకు దర్శకత్వం నెఱపిన చంద్రశేఖరరెడ్డి.

రిజిష్టర్ చేయబడిన చిత్రాల పేర్లు

శ్రీ అరుణోదయ ఆర్ట్ క్రియేషన్స్ "చిగురాకులలో చిలకమ్మ", రైడింగ్ హుడ్ ప్రొడక్షన్స్ "అబల", వైజయంతి కంబైన్స్ "గురు శిష్యులు", సినిహూలయా ఆర్ట్ పిక్చర్స్ "రాజకుమారి రహస్యం", గోపీకృష్ణ కంబైన్స్ "నీరార్జున", వివేక ఫైన్ ఆర్ట్స్ "బలిదానం", వెంకటేశ్వర నేత్ర దర్శన్ క్రియేషన్స్ "రైల్ కూలీరాముడు", జ్వాలా ఆర్ట్ క్రియేషన్స్ "ఆకలి", దేవీ ఫిలిమ్స్ ప్రొడక్షన్స్ "మాస్టర్ కేడీ" శ్రీ శక్తి క్రియేషన్స్ "పూజా పుష్పం".

'లక్ష్మీ నారాయణ వైభవం'లో లత



సి ని మా

దేవీ ఫిలిమ్ ప్రొడక్షన్స్

"సెంటిమెంట్ అండ్ వెండెట్టా సబ్జెక్ట్," అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయన డైరెక్షన్‌లో పై సంస్థ తయారుచేసే చిత్రానికి అక్టోబర్ 15న ఆత్రేయ గీతం ధ్వనిముద్రిక చేయబడింది. ఎన్. టి. ఆర్., రతి, చిరంజీవి, జయలక్ష్మి, జగ్గయ్య, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య ముఖ్య తారాగణం. సత్యానంద్, మహదేవన్, కె. ఎస్. ప్రకాష్, భాస్కరరాజు, కోటగిరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర తెరవెనుక కృషి చేస్తున్నారు. "నవంబర్ 21న షూటింగ్ మొదలెడుతున్నాం," అన్నారు నిర్మాత కె. దేవీవరప్రసాద్. చివరి షెడ్యూల్ ఫిబ్రవరి 10 నుంచి 20 వరకు.

కాళరాత్రిలో పిశాచరుడు

తప్పతాగి వచ్చిన ఆనంద్ (తంబి)ని చూసి, "ఏమిటిప్పుడొచ్చావ్ ?" అన్నాడు గోపాల్ (శరత్‌బాబు).

"ఎప్పుడైనా వస్తాను. రాత్రీ పగలూ కష్టపడ్డాను. కాని, మీ నాన్నకా విశ్వాసం లేదు. నన్ను దిక్కులేనివాణ్ణి చేసి, బయటకు నెట్టేశాడు. మీ నాన్నను లేపి, లక్ష రూపాయలు ఇవ్వమను," అన్నాడు ఆనంద్.

"ఎందుకో ?"



'రహస్య గూఢచారి'లో ఈశ్వరరావు, లీల

"ఒకటి కాదు; రెండు హత్యలు జరిగినందుకు... ఈ రెండు హత్యలూ మీ నాన్నగారే చేశారు... నా కళ్ళారా చూశాను."

"గుడ్ !"

"ఎ. జి. గారితో స్వయంగా చెప్తాను... రేయ్, గోపాల్ ! ఏమిటి ఏదో కథ వింటున్నట్టు వింటున్నావ్ ? నీకు కోపం రాలేదా ?"


"నిండు సభలో ఆనాడు శిశుపాలుడు, శ్రీకృష్ణుణ్ణి ఇలాగే తిట్టాడు. చివరకు ఏమైందో తెలుసా ?"

అప్పటికిగాని ఆనంద్‌కు మత్తు వదలింది కాదు.

ఈశ్వరీ చిత్రవారి "కాళరాత్రి" చిత్రాన్ని పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో పి. బలరామిరెడ్డి, రెడ్డిశేఖర్ నిర్మించారు. భీశెట్టి లక్ష్మణరావు రచయిత. ఇళయరాజా సంగీత దర్శకుడు.

రాజ్‌బాబు పుట్టినరోజు !

"సమాజం" నుంచి "పిల్ల జమీందార్" వరకు ఇరవై ఏళ్ళలో 400 చిత్రాల్లో నటించిన రాజ్‌బాబు అక్టోబర్ 20న 45 వ ఏట అడుగెట్టిన సందర్భంలో "అందరి ఆశీస్సులూ అందుకుంటూ ప్రతిఫలంగా అందర్నీ నవ్విస్తూ ఆనందంలో ముంచి తేల్చాలన్నదే నా ఆశ. ఇది పేరాశ అన్నా నా కిష్టమే!" అన్నారు. ★



క్లాసు వదిలి బయటికి వస్తున్న స్వాతిని అడిగింది ఉమ.

స్వాతి నవ్వుతూ -- "దేనికమ్మా" అంది.

"ఇవ్వాళ నా బర్త్‌డే మేడమ్!"

"అలాగా! విష్ యూ హేపీ బర్త్‌డే!" అంటూ శుభాకాంక్షలు చెప్పింది స్వాతి.

"ఇప్పుడు కాదు మేడమ్! సాయంత్రం మా ఇంటికొచ్చి చెప్పండి."

"అలాగేలే"

"'అలాగే' అంటే కాదు మేడమ్! తప్పక రావాలి. వస్తారు కదూ!"

"అలాగేనమ్మా! తప్పక వస్తాను" అని స్టాఫ్ రూములోకి వచ్చింది స్వాతి.

"ఎక్కడికి వస్తానంటున్నావ్ స్వాతీ!"

స్వాతి కుర్చీలో కూర్చుని, ప్రక్క కుర్చీలో వున్న కళ్యాణిని చూస్తూ --

"ఉమ అని నా స్టూడెంటు బర్త్‌డేట. సాయంత్రం పార్టీకి పిలిచింది. అవునుగానీ నిన్న మా ఇంటికి వస్తానని రాలేదే" అంది స్వాతి.

"నిన్న కృష్ణతో సినిమాకి వెళ్లాను" అంది కళ్యాణి!

ఆ మాటకు స్వాతి నవ్వుతూ -

"ఊహూ! అయితే మీ ప్రేమ ముదిరి పాకాన పడిందన్న మాట."

"ఇదిగో, ఈ చీర కృష్ణ కొన్నాడు. బాగుందా?"

స్వాతి కళ్యాణి కట్టుకున్న చీరని చూసింది. తెలుపుమీద నీలం పువ్వులున్న నైలెక్స్ చీర. బాగానే వుంది!

"ఈ నెల్లో ఒక వుంగరం చేయించమని అడిగాను. చేయిస్తానన్నాడు"

"కళ్యాణీ! నేనో మాట అడగనా?"

కళ్యాణి స్వాతి వేపు ఆశ్చర్యంగా చూస్తూ - "అడుగు" అంది.

"నువ్వు కృష్ణనా, అతని డబ్బునా ప్రేమిస్తోంది" అంది సీరియస్‌గా.

"ఓస్ ఇదేనా!" అంటూ నవ్వేసి -- "ప్రేమ వర్ధిల్లాలంటే డబ్బు కావాలే!" అంది కళ్యాణి.

ఈ కొత్త సిద్ధాంతం విని తెల్లబోయింది స్వాతి. కళ్యాణికి నగలూ, చీరలంటే ఇష్టం. కాని కళ్యాణిది సామాన్య కుటుంబం. ఆమెమీద ఆధార పడిన జీవాలు చాలా వున్నాయి. తన కోరికలు తీర్చుకోవడం కోసం కళ్యాణి ఈ పద్ధతి అనుసరిస్తోందేమో? అయితే దానికి ప్రేమనే ముసుగు దేనికి? సరే పోనీ! దాని గొడవ అది పడుతోంది! అనుకుంది --

* * *

సాయంత్రం కాలేజీ వదిలాక ఇంటికెళ్లి తయారయి ఆ ప్రాంతంలో ఉమ ఇంటికి బయలు దేరింది స్వాతి!

ఉమ చెప్పిన గుర్తులు ప్రకారం అయితే అదే నాల్గిల్లు అయివుండాలి!

రిక్షాని ఇంటిముందు ఆపింది.

కానీ ఇల్లు నిశ్శబ్దంగా వుంది. ఏ సందడీ కన్పించలేదు!

అనుమానిస్తూనే స్వీటు తీసుకుని లోపలకు వెళ్లింది. స్వాతిని చూసి ఉమ ఎదురొచ్చి --

"రండి మేడమ్!" అంటూ ఆహ్వానించింది.

ముందు గదిలో నాల్గు కుర్చీలు మధ్యలో ఒక టేబిలు వుంది.

"కూర్చోండి మేడమ్!" అంది ఉమ కుర్చీ చూపుతూ.

"ఉమా! ఇంకా ఎవరూ రాలేదా!" అంది స్వాతి చుట్టూ చూస్తూ.

"ఇంకెవర్నీ పిలవలేదు మేడమ్! మిమ్మల్నొక్కర్నే పిలిచాను!"

స్వాతి ఆశ్చర్యపడింది! "నన్నొక్కదాన్నేనా?"

"అవును మేడమ్! నాకు మీరంటే ఇష్టం! మీరొక్కరొచ్చి నన్ను ఆశీర్వదిస్తే చాలు!" అని లోపలికెళ్లింది.

ఆ పిల్లకి తనమీద వున్న అభిమానానికి మనసులో ఆనందం కలిగింది స్వాతికి.

"అన్నయ్యా! ఈవిడే మా స్వాతీ మేడమ్!"

ఆ మాటలకి తలెత్తి చూసింది స్వాతి! ఎదురుగా ముప్పై ఏళ్ల యువకుడు నిలబడి వున్నాడు. పొడవుకు తగ్గ లావుతో ఠీవిగా, అందంగా వున్నాడు.

"మేడమ్! ఈయన మా అన్నయ్య. పేరు రవి. ఈ వూళ్లోనే ఒక ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు!" అంటూ పరిచయం చేసింది ఉమ.

స్వాతి నిలబడి నమస్కారం చేసింది. అతడూ తిరిగి నమస్కారం చేశాడు.

"కూర్చోండి మేడమ్!" అంది ఉమ. స్వాతి కూర్చుంది.

రవి కూడా స్వాతి కెదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు. ఉమ లోపలకు వెళ్లింది.

స్వాతి అతనివేపు చూసింది. రవి స్వాతి వేపే చూస్తున్నాడు. స్వాతి తనవేపు చూడగానే చిన్నగా నవ్వాడు. ఆ నవ్వు చూసి స్వాతి తలదించుకుంది.

ఎందుకలా గుచ్చి గుచ్చి చూస్తున్నాడు! పైగా ఎంతో పరిచయమున్న వాడిలా ఆ నవ్వేమిటి? స్వాతి ఇబ్బందిగా ఫీలయింది.

ఇంతలో ఉమ రెండు ప్లేట్లలో టిఫిను తెచ్చి ఇద్దరి ముందూ పెట్టింది.

"అదేమిటన్నయ్యా! మా మేడమ్‌తో మాట్లాడకుండా అలా కూర్చున్నావే?"

"కంపెనీలో పన్జేసేవాడిని, నాకేం చేతనవును మాట్లాడ్డం? మీ మేడమ్‌గారే మాట్లాడాలి!" అన్నాడు నవ్వుతూ.

"మా మేడమ్ క్లాసులోనే మాట్లాడుతా రన్నయ్యా! బయట మాట్లాడరు" అంది ఉమ.

"మీ మేడమ్‌ని బాగానే వెనకేసుకొస్తున్నావు కానీ, ముందు వెళ్లి మంచినీళ్లు పట్రా." అన్నాడు రవి.

ఉమ లోపలకు వెళ్లాక, "తీసుకోండి!" అంటూ ఒక ప్లేటు స్వాతి ముందుంచాడు.

స్వాతి మెల్లగా తింటోంది.

"మిమ్మల్ని చాలాసార్లు చూశాను. కానీ మీ పరిచయం మాత్రం ఇప్పుడే కలిగింది" అన్నాడు రవి.

"అలాగా! ఎక్కడ చూశారు?"

"ఎక్కడేమిటండీ! మీరు కాలేజీకి వెళ్లేటప్పుడూ, వచ్చేటప్పుడూనూ!"

"మీ కంపెనీ ఎక్కడ?"

చెప్పాడు రవి. అతని కంపెనీ ఒక మూల. తన కాలేజీ ఒకమూల. మరి ఎలా చూసేవాడో! అయినా ఈ మగాళ్ల కింతకన్నా పనేముంది? అనుకుంది స్వాతి.

"ఇవ్వాళ నాకు చాలా ఆనందంగా వుంది!" అన్నాడు రవి.

స్వాతి మాట్లాడలేదు.

"ఎందుకని అడగరే?"

"చెప్పండి!"

"మీతో పరిచయం కలిగినందుకు!" అతని చొరవకి ఆశ్చర్యం వేస్తోంది స్వాతికి. కానీ ఎందుకో అతడలా మాట్లాడుతూంటే ఇంకా వినాలనిపిస్తోంది

ఉమ మంచినీళ్లు, కాఫీ తెచ్చింది.

ఇద్దరూ తీసుకున్నారు.

ఉమ కూడా ఒక కుర్చీలో కూర్చుంది.

"అన్నయ్యా! మా మేడమ్ ఎంత బాగా పాఠాలు చెప్తారో తెలుసా! వళ్లీ పుస్తకం చదవక్కర్లేదు."

"ఆఁ! తెలుస్తూనే వుందిలే!" అన్నాడు రవి స్వాతివేపు చూస్తూ.

స్వాతి కాఫీ కప్పు టేబుల్‌మీద పెట్టింది. ఉమ లేచి ఇద్దరి కాళ్లకూ నమస్కారం చేసింది. రవి వంద రూపాయలిచ్చాడు. స్వాతి పుస్తకాలిచ్చింది.

"మొత్తానికి మేడమ్ అనిపించుకున్నారు!" అన్నాడు రవి నవ్వుతూ

"నేను మేడమ్‌నని కాదు! ఉమ స్టూడెంట్ అని ఇచ్చాను" అంది స్వాతి.

"ఓహ్! నిజం చెప్పారు!"

"ఉమా! మీ అమ్మగారు లోపల వున్నారా?" అనడిగింది స్వాతి.

ఆ మాటలకు ఉమ ముఖం నల్లబడింది. రవి ఉమని దగ్గరికి తీసుకుని --

"ఉమకి అమ్మ లేదండి! నాన్నగారున్నారు. ఆయన ఏదో పనిమీద బయటికెళ్లారు. ఇంట్లో

ఆయా వుంది. ఆవిడే ఉమకి కావల్సినవన్నీ అమరుస్తుంది'' అన్నాడు.

స్వాతి నొచ్చుకుంది.

''ఉమా ! తెలీక అడిగాను. ఏమనుకోకమ్మా ! పుట్టినరోజు పూట నీ మనసు బాధ పెట్టినట్టున్నాను'' అంది.

''లేదు మేడమ్ ! అన్నిటికీ మించి ఇంత మంచి అన్నయ్య వున్నాడు నాకు. అది చాలండీ.''

రవి ఉమ తలని ప్రేమగా నిమురుతూ – ''నిజంగా ఉమకి నేను స్వంత అన్నయ్యనైతే ఎంతో బాగుండుననిపిస్తుందండీ అప్పుడప్పుడు !'' అన్నాడు.

''ఉమకి మీరేమవుతారు ?''

''ఏదో కొద్దిగా దూరపు చుట్టరికం వుంది. దానికన్నా మా మధ్య వున్న స్నేహమే ఎక్కువ'' అంటూ ఉమ కుటుంబానికీ, తనకూ వున్న అనుబంధాన్ని గూర్చి చెప్పాడు.

కొద్ది నిముషాలు గడిచాయి.

స్వాతి వాచీ చూసుకుంటూ – 'వస్తానండీ ! చీకటి పడింది.' అంటూ లేచింది.

రవి, ఉమ కూడా లేచారు.

''మీ నాన్నగారిని పరిచయం చేసుకోలేక పోయాను ఉమా !'' అంది స్వాతి.

''దానికోసమైనా మీరు మళ్ళీ మా ఇంటికి రావాలి మేడమ్ !'' అంది ఉమ.

''అలాగేనమ్మా ! నువ్విచ్చిన పార్టీకి థాంక్స్ ! వస్తాను రవిగారూ !''

గేటు తీసుకుని బయటికొచ్చింది.

రవి రిక్షా మాట్లాడాడు.

''ఉమా ! మీ అన్నయ్యగారిని తీసుకుని మా ఇంటికోసారి రామ్మా !'' అంది.

''అదేమిటి ! నన్నొదిలేసి దాన్తో చెప్తారు ! మీకు తెలీదేమో, ఉమని నేనే తీసుకురావాలి,'' అన్నాడు రవి.

ఆ మాటతో ఫక్కున నవ్వింది స్వాతి.

రవి స్వాతి ముఖంలోకి పరవశంగా చూశాడు.

''మీరూ, ఉమా రండి '' అని రిక్షా ఎక్కింది స్వాతి.

రిక్షా కనుమరుగయ్యేవరకూ చూస్తూ నిలబడ్డారు రవీ, ఉమా.

* * *

స్వాతి తండ్రి గోవిందరావు రెవిన్యూ డిపార్ట్మెంటులో తాసిల్దారుగా చేసి రిటైరయ్యారు.

ఇద్దరు మగపిల్లల తర్వాత పుట్టిన స్వాతి అంటే తల్లి, తండ్రికీ అమిత గారాబం.

స్వాతి ఎమ్. ఎస్సీ ప్యాసయి, తర్వాత బి. ఇడి. చేసింది. వున్న వూళ్ళో వుద్యోగం రావడంతో ఖాళీగ కూర్చోడం దేనికని ఉద్యోగంలో చేరింది.

కురిసిన ప్రతి చినుకూ ముత్యం కాదు ! ముత్యపు చిప్పలో పడితేనే ముత్యమౌతుంది !

అలాగే మంచి మనసున్న పురుషుని నీడలోనే స్త్రీ జీవితం ఆనందమయమౌతుంది !

స్వాతికి అనుకూలుడైన భర్త లభించి ఆమె జీవితం నందనవనం కావాలి ! స్వాతి చినుకు ముత్యపు చిప్పలో పడాలి ! మంచి ముత్యం కావాలి ! అటువంటి వరుని కోసం ఆయన గాలిస్తున్నారు.

* * *

''అమ్మా స్వాతీ ! నీకేదో ఉత్తరం వచ్చిందమ్మా !''

ఉమ పార్టీనుంచి ఇంటికి వచ్చి బట్టలు



~ (పుస్తకం), తిరుబడిగా కుర్చీలో కూర్చున్న స్వాతితో ... అడిగారావు

"ఎక్కడుంది నాన్నా ?"

"రేడియో కింద పెట్టానమ్మా !"

స్వాతి వుత్తరం తీసుకుని చదివింది అది రెండో అన్నయ్య రాసింది విశేషం ఏమీలేదు ... చదువుతుండగా—

"ఎవరు రాశారమ్మా !" అడిగాడు గోవిందరావు

"... అన్నయ్య రాశాడు నాన్నా ! శెలవలకు ... వదిన కూడా నన్ను చూడాలను కుంటోందిట !"

"వెడతావా ?"

"ఇంకా పిల్లల పరీక్షలు కావాలి కదా ! చూద్దాంలే నాన్నా" అంది.

కాస్సేపు తండ్రితో కాలేజీ విషయాలు చెప్పింది

"స్వాతీ ! భోజనానికి రా !" అంటూ లోపలి నుండి తల్లి పిలిచింది !

స్వాతి లేచి వంటింట్లోకి వెళ్లి—"ఆకలిగా లేదమ్మా ! ఒక గ్లాసుడు పాలు ఇవ్వు"

"అదేమిటే ? వేడి చేస్తుంది కొద్దిగా మజ్జిగ అన్నం తిను"

"ఉహూ వద్దమ్మా !"

"సరే, నీ ఇష్టం !" అంటూ గ్లాసుతో పాలు ఇచ్చింది

అవి తాగి తన గదిలోకెళ్లి పడుకుంది స్వాతి.

కళ్లు మూసుకుంది. నిద్ర రావటంలేదు. కళ్లముందు రవి మెదిలాడు. 'రవి' ఎంత చక్కని పేరు ! పేరు కంటే అందంగా వున్నాడు.

దానికి తోడు ఆ మాటలు ! నన్ను రోజూ చూస్తున్నట్ట ! నాతో పరిచయం చేసుకోవాలను కున్నట్ట !

'ఎందుకో ?'

ఏదో పోగొట్టుకున్న వస్తువు దొరికినట్లు తనని చూడగానే అతని కళ్లు ఎందుకలా మెరిశాయి?

అతని అందమంతా ఆ కళ్లల్లోనే వుంది ! వెంటనే తనని తాను సంబాళించుకుంది. ఛ! ఏమిటిది? పరాయి వ్యక్తిని గూర్చి ఈ ఆలోచనలేమిటి ! అనుకుంటూ బలవంతంగా మనసుని ఆ ఆలోచనల నుండి మళ్లించుకుంది స్వాతి.

* * *

ఆ మర్నాటి నుంచీ సాయంత్రం పూట ఆమెకు తెలీకుండానే ఆమె మనసు రవికోసం ఎదురు చూడసాగింది.

రవి వస్తానన్నాడు ! కానీ రాలేదు ! ఎందుకు రాలేదో ? వస్తే బాగుణ్ను !

కాలేజీకి వెళ్లేదారిలో అతని కోసం చూసింది. కానీ కన్పించలేదు పోనీ ఉమని అడిగితే ! ఛీ! ఆ పిల్ల ఏమనుకుంటుంది ? 'మేడమేమిటి ? ఇలా అడుగుతోంది' అనుకుంటుంది. ఆ పిల్ల ముందు చులకన కావడమా ? మరి రవి ఎందుకు రాలేదో ఎలా తెలుస్తుంది ? అయినా రవి వస్తానన్నాడే గానీ ఎప్పుడో చెప్పలేదుగా ! ఇప్పుడిప్పుడే రాడేమో ? అయినా ఇదేమిటి !

అతని కోసం ఇలా కలవరిస్తోంది !

ప్రేమిస్తే ఏమౌతుంది?

అతనెవరు ?

తనెవరు ?

అలా —

ఎంత సర్దిచెప్పుకున్నా ఆమె మనసు అతని కోసం ఎదురు చూడ్డం మానలేదు.

మూడురోజులు గడిచాయి.

నాల్గోరోజు సాయంత్రం కాలేజీనుంచి వచ్చి కాఫీ తాగి, వరండాలో కుర్చీవేసుక్కూర్చుని ఏదో పుస్తకం తిరగేస్తోంది స్వాతి.

గేటు చప్పుడయింది. పుస్తకంలోంచి తల పైకెత్తింది స్వాతి.

రవి నవ్వుతున్నాడు.

స్వాతి ముఖం వికసించింది. గబుక్కున కుర్చీలోంచి లేచి —

"రండి ! రండి !" అంటూ రవిని తన గదిలోకి తీసికెళ్లి కూర్చోబెట్టింది.

రవి కుర్చీలో కూర్చున్నాడు

"ఉమ రాలేదా ?" అని ప్రశ్నించింది స్వాతి.

ఆకాంక్ష

ఆలయంలో చల్లని దేవుడు మాట్లాడుతుంటె
చూడాలనీ

ఆకాశంపై వున్న బంగారు చందమామ నవ్వు
తుంటె చూడాలనీ

ముత్యాల పల్లకిలో ముద్దుల చెల్లెను అత్త
వారింటికి సాగనంపుతుంటె చూడాలనీ

మల్లెపూల మధుర తీరంలో నవకన్యలు జలకా
లాడుతుంటె చూడాలనీ

దోసిటలో వున్న సిరిమల్లెపూవులు ఆణిముత్యాలై
అందంగా రాలుతుంటె చూడాలనీ

అందమైన చిత్రకారుడు శిల్పసుందరి రూపు
రేఖలు చిత్రీకరిస్తుంటే చూడాలనీ!

- మళేకార్ రమేష్

రవి నవ్వుతూ — "ఉమెందుకు మన మధ్య?" అన్నాడు.

అదే ! ఆ చొరవే ! ఎన్నో ఏళ్ల పరిచయ మున్న వాడిలా మాట్లాడుతాడు.

దానికితోడు — అయస్కాంతంలా లాగే అతని చిరునవ్వు ! తనవేపు చూసినపుడు తళుక్కుమనే అతని కళ్లు.

ఇవే ! తనని ఆకర్షించినవి.

"ఈ మూడు రోజులూ రాలేదే ?" అప్రయత్నంగా అంది.

"ఏం ? ఎదురు చూశారా !" నవ్వుతూ అన్నాడు.

స్వాతి సిగ్గుపడుతూ తలొంచుకుంది.

"మీరెదురు చూడాలనే రాలేదు ! మూడు రోజులు ఎదురు చూశారు ! ఇప్పుడు కలుసుకున్నాం! కలయికలోని మాధుర్యం ఇప్పుడు బాగా తెలుస్తుంది! ఏమంటారు ?"

కలయికలోని మాధుర్యం ఏమోగానీ, అతని మాటలు మాత్రం మధురంగా వున్నాయి.

ఆ తర్వాత రవి తన కంపెనీ విషయాలు చెప్పాడు

స్వాతి కాలేజీ విషయాలడిగాడు.

"స్వాతీ ! ఒక విషయం చెప్పనా?" హఠాత్తుగా అన్నాడు.

స్వాతి తలెత్తి ఆశ్చర్యంగా చూసింది

"ఎందుకలా చూస్తున్నారు ! స్వాతీ అని పిలిచినందుకా ? నాకీ పేరు ఇష్టం ! మిమ్మల్ని అలా పిలవడం మరీ ఇష్టం ! ఏం కోపం వచ్చిందా ?"

"లేదు ! లేదు ! మీరలాగే పిలవండి !" అంది స్వాతి

"పిలుస్తాను ! మీరు వద్దన్నా పిలుస్తాను ఈ మూడు రోజులూ నా మనస్సులో ఎన్నిసార్లు పిలుచుకున్నానో తెలుసా !"

స్వాతి మాట్లాడలేదు

"స్వాతీ ! సంవత్సరం నుండి మిమ్మల్ని చూస్తున్నాను మీతో పరిచయం చేసుకోవాలనీ, మీతో మాట్లాడాలనీ ఎంత తపించిపోయానో మీకు తెలీదు మీరు కాలేజీలో పని చేస్తున్నారని మాత్రం తెలుసు కానీ ఎలా కలుసుకోవాలి ! ఎలా మాట్లాడాలి ? ఇలా ఆలోచిస్తూ రాత్రిళ్లు నిద్రకు కూడా దూరమయ్యేవాడిని.

ఉమ పుట్టిన రోజు వచ్చింది 'ఉమ' ఎవర్ని పిలుస్తావమ్మా' అంటే — 'మా స్వాతీ మేడమ్‌ని పిలవాలనుకుంటున్నాను' అంది

నాకు మీ పేరు స్వాతి అని తెలీదు ఉమ పిలిచే మేడమ్ మీరే కావాలి ! మీరే కావాలి ! ఉమ చెప్పిందగ్గర్నించీ దేవుడిని ప్రార్థిస్తూ వచ్చాను దేవుడు నా ప్రార్థనలు విన్నాడు. ఉమ 'మా మేడమ్‌ని చూద్దువుగానీ రా అన్నయ్యా' అని పిలిచింది.

నేను భయపడుతూనే వచ్చాను. మిమ్మల్ని చూశాను. అప్పుడు నేను పొందిన ఆనందం వర్ణనాతీతం ! నాలో సంతోషం కట్టలు తెంచుకు పొంగింది. మిమ్మల్ని చూసిన ఆ సంతోషంలో ఏవేవో మాట్లాడేసానప్పుడు మీరేమీ అనుకోలేదు కదా !"

స్వాతి అతనివేపే చూస్తోంది

"ఏమిటలా చూస్తున్నారు ? ఇదంతా నిజమా? కల్పనా ! అనా ?"

"ఉహూ ! కాదు - మీరు చెప్పేది నిజమని నాకు తెలుసు"

కొద్ది క్షణాలు మౌనంగా కూర్చున్నారిద్దరూ.

రవి స్వాతివేపే చూస్తున్నాడు రెప్పవాల్చకుండా

ఆ చూపుల్ని తట్టుకోలేక — "వుండండి ! ఇప్పుడే వస్తాను" అని స్వాతి లోపలికెళ్లి టీ తెచ్చింది

"మీరూ?" అన్నాడు రవి స్వాతివేపు చూస్తూ.

"నేను మీరు వచ్చేముందే తాగాను !"

"నేనేనా తాగంది ! పోనీ ఫిఫ్టీ, ఫిఫ్టీ" అంటూ తను సాసర్లో పోసుకుని కప్పు స్వాతికిచ్చాడు

అయిదు నిముషాలు కూర్చుని లేచాడు - "వస్తా"నంటూ

'మళ్లీ ఎప్పుడు వస్తారు' అని అడగాలనిపిం


మిగిలిన తెల్లదనాలని మైమరపించే స్వచ్ఛమయిన
తెల్లదనం యిచ్చే స్కోర్—నీలం డిటర్జెంట్ బిళ్ల.
ప్రకాశవంతమయిన తెలుపు. తెల్లని తెలుపు.
సాటిలేని తెలుపు! స్కోర్ నీలం డిటర్జెంట్ బిళ్ల
మీ దుస్తుల మురికిని పోగొట్టి వాటికి
పరిశుభ్రమయిన తెలుపుని యిస్తుంది.
స్కోర్ నీలం డిటర్జెంట్ బిళ్లతో ఎన్నో బట్టలు
ఉతకవచ్చు. ఎంతో తెల్లగా. రంగు దుస్తులకి
కూడా మెరుపుతనం తెస్తుంది.
విజయ సాధనలో
తళ తళ మెరిసే తెలుపు!
స్కోర్
నీలం డిటర్జెంట్ బిళ్ల
కేరళ స్టేట్ డిటర్జెంట్స్ & కెమికల్స్ లిడ్.
(ఒక ప్రభుత్వ సంస్థ)
LATEST
Score
BLUE DETERGENT CAKE
విజయ సాధనలో
తళ తళ మెరిసే తెలుపు!

చింది స్వాతికి. కానీ అతడేమన్నా అనుకుంటాడేమో నన్నే బిడియంతో వూరుకుంది.

రవి తనే — "మళ్ళీ వస్తాను" అన్నాడు.

స్వాతి తలూపింది.

"ఎప్పుడని అడగరే ?" అన్నాడు నవ్వుతూ.

"చెప్పండి !"

"ఎల్లుండి ఆదివారంగా ! సాయంత్రం అయిదింటికి వస్తాను' అని గేటు తీసుకుని వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి నిద్ర పట్టలేదు స్వాతికి. రవి మాటలే జ్ఞాపకం వస్తున్నాయి.

ఏడాది తనకోసం ఎదురు చూశాట్ట ! తనని గూర్చి ఆలోచిస్తూ రాత్రిళ్ళు నిద్ర కూడా పోలేదుట.

ఆడదానికి అంతకంటె ఏం కావాలి ? ఒక పురుషుడిచేత ప్రేమించబడి, ఆరాధింపబడడం కన్నా స్త్రీ కోరుకునేదేముంది ?

మనసంతా తీయని అనుభూతితో నిండిపోయింది స్వాతికి.

* * *

ఆదివారం ఠంచనుగా అయిదింటికి వచ్చాడు రవి.

అతనొచ్చేసరికి గోవిందరావు ఇంట్లోనే వున్నాడు. స్వాతి తండ్రిని పరిచయం చేసింది. ఆయన కాస్సేపు రవితో మాట్లాడి వాకింగ్‌కి వెళ్ళిపోయారు.

రవి, స్వాతి గదిలో కూర్చున్నారు.

"మీరు పాటలు బాగా పాడ్తారటగా !" రవి అన్నాడు.

"ఎవరు చెప్పారు ?" అంది స్వాతి.

"ఉమ చెప్పింది. నాకు పాటలంటే చాలా ఇష్టం. ఒక్క పాట పాడండి !"

స్వాతి అతని అభ్యర్థనని కాదనలేకపోయింది. మెల్లగా పాట అందుకుంది.

మధురమైన ధ్వని తరంగాలు గాలిలో వ్యాపించి చెవికి హాయిగా సోకుతుంటే మైమరచి వింటున్నాడు రవి.

పాట ఆగింది.

ప్రేమిస్తే ఏమౌతుంది?

"అద్భుతంగా పాడారు !" అంటూ మెచ్చుకున్నాడు.

చిన్నగా నవ్వింది స్వాతి.

"నిజం స్వాతీ ! చాలా బాగుంది. సంగీతం నేర్చుకున్నారా ?"

"ఆఁ! వీణ కూడా నేర్చుకున్నాను !"

"అయితే, ఒకరోజు మీచేత కచ్చేరీ పెట్టించాల్సిందే !"

స్వాతి నవ్వి వూరుకుంది.

క్షణం ఆగి అన్నాడు — "ఇంట్లో మీరొక్కరే అనుకుంటా ! ఎలా పొద్దు పోతుంది ?"

"ప్రస్తుతం ఒక్కదాన్నేనండీ ! అన్నయ్యలు ఉద్యోగాల నిమిత్తం వెళ్ళిపోయారు. ఇంట్లో అమ్మ, నాన్నగారు, నేనూ. ఇక కాలక్షేపం అంటారా — పుస్తకాలున్నాయిగా !"

గది నాలుగువైపులా చూస్తూ — "ఇది మీ గదేనా ?" అని ప్రశ్నించాడు రవి.

"ఆఁ ! నా రీడింగ్ రూమ్ !" అంది స్వాతి.

ఎదురుగా వున్న పుస్తకాల రాక్‌ని చూస్తూ — "అవేనా, మీరు చదివే పుస్తకాలు ?" అంటూ లేచి పుస్తకాల రాక్ దగ్గరికెళ్ళి — "చాలా వున్నాయ్ ! నాకూ పుస్తకాలంటే చాలా ఇష్టం !" అని, రెండు మూడు పుస్తకాలు చూసి పెట్టేశాడు.

"ఇప్పుడు రాస్తున్న రైటర్స్‌లో మీ కెవరంటే ఇష్టం ?" అని అడిగాడు స్వాతిని.

"నాకు అలాటి యిష్టాయిష్టాలేవీ లేవండి కనబడిన ప్రతి పుస్తకాన్ని చదవడం, బాగుంది అని అనిపించిన ప్రతి పుస్తకాన్ని కొని దాచుకోవడం, ఇదే నా హాబీ !" అంది స్వాతి.

"బాగుంది ! అయితే మనిద్దరి అభిరుచులూ ఒకటే నన్నమాట !"

ఒక పుస్తకం తీసుకుని కుర్చీలో కూర్చున్నాడు. నల్లని చీకటి తెరలు వ్యాపిస్తున్నాయి.

స్వాతి లేచి లైటు వేసింది.

రవి వాచీ చూసుకుంటూ — "ఇక సెలవిప్పిస్తారా ?" అన్నాడు.

స్వాతి దిగులుగా చూసింది. ఇంకాస్సేపు రవి మాటలు వినాలనివుంది. రవితో మాట్లాడుతుంటే గంటలు క్షణాల్లా దొర్లిపోతాయి.

రవి లేచి 'వస్తాను' అని వెళ్ళిపోయాడు

స్వాతి అలాగే కుర్చీలో వెనక్కి వాలింది

* * *

రవి అప్పుడప్పుడు వస్తున్నాడు అరగంటో, గంటో కూర్చుని వెడుతున్నాడు.

ఉదయం లేచిన దగ్గర్నించీ సాయంత్రం ఎప్పుడవుతుందా ! అని ఎదురుచూస్తూ వుండేది స్వాతి.

క్లాసులో పాఠాలు చెప్తున్నా, ఏ పని చేస్తున్నా రవి మాటలే జ్ఞాపకం వచ్చేవి

ఒకరోజు స్వాతి అడిగింది — "నా గురించి అడిగారు, మరి మీ గురించేమీ చెప్పలేదు !"

"ఏం చెప్పను ! నాకు అమ్మ, రాధా వున్నారు."

స్వాతి ముఖం చిట్లిస్తూ — "రాధా ! అవిడెవరు ?" అంది.

"మా మావయ్య కూతురు ! చిన్నప్పుడే తల్లీ, తండ్రీ దూరమైతే మా ఇంట్లోనే పెరిగింది."

స్వాతి మనస్సులో అనుమానం రేగింది. 'మా మావయ్య కూతురంటే' రవికి కాబోయే భార్యన్న మాట ! ఆ వుద్దేశం లేకపోతే వాళ్ళమ్మగారు ఇంట్లో ఎందుకుంచుకుంటారు ?

"అదేమిటి ? హఠాత్తుగా అలా మౌనంగా అయిపోయారు ?"

"ఏంలేదు ! నేను మీ అమ్మగార్ని చూడొచ్చా!" అంది.

"ఓయస్ ! దానికేం. నెక్స్ట్ సన్‌డే తీసికెడతాను" అన్నాడు.

ఆ రాత్రి రోజూలా ప్రశాంతంగా నిద్రపోలేకపోయింది స్వాతి.

రవి తనని మోసం చెయ్యటంలేదు కదా ! ఇలా తన మనసుతో ఆడుకుని చివరికి మావయ్య కూతురినే చేసుకుంటాడా ? అయినా మావయ్య కూతురున్నప్పుడు తనతో ఎందుకు స్నేహం చెయ్యాలి ? తనతో చేసేది ఒట్టి స్నేహమేమో ! తనమీద ప్రేమ లేదేమో !

ప్రేమ లేకపోతే తనతో ఎందుకలా తీయతీయగా మాట్లాడాలి ? తన మనసుని ఎందుకు కదిలించాలి?

తొలిసారిగా తనని చూసిన ఆ చూపులే జ్ఞాపకం వస్తున్నాయి స్వాతికి.

ఎదురు చూసిన ఆదివారం రానేవచ్చింది

సాయంత్రం నాలుగ్గంటలకు వచ్చాడు రవి.

స్వాతి అప్పటికే తయారయివుంది. రవికి 'టీ' ఇచ్చింది.

"వెడదామా !" అంది రవి టీ త్రాగాక.

రవి స్వాతి కట్టిన పసుపురంగు చీరని చూస్తూ —

"స్వాతీ ! ఈ చీరలో మీరు చాలా బాగున్నారు" అన్నాడు.

మరొకప్పుడైతే ఆ మాటలకు ఆనందించేది స్వాతి.

(ఇంకా ఉంది)

దీక్షా మాలిక

విరిసింది హరివిల్లు
కరిసింది నా వొళ్ళు
సప్తవర్ణ సమ్మేళనం
సప్తార్ణవ సంక్షోభం !
అంతరంగపు టుదధిమదించి
ఆశయాల మణులు సేకరించి
ఉత్తుంగ తరంగ వినవముల
సొత్తంతా 'కనుపాపల్లో' కుదించి,
గర్జించే సింహాలను;
గాండ్రించిన బెబ్బులులను;
మండుతున్న సూర్యుణ్ణి;
గుండె గదిలో బంధించి,

ఉరికే కన్నీటితో
మురిగే మురికిని కడిగి,
సడలిన సత్వంలో
చేతన తత్వం చేర్చి,
నిశ్శబ్ద నిశిని విస్మరించి,
నిర్మల కాంతిని స్మరించి,
అరిష్టాల విషాన్ని హరించి,
ఆనంద కాహళి పూరించి,
అందిస్తున్నానీ లోకానికి !
అనమాన సందేశ కానుక !
ఆశిస్తున్నా నీ తరంవారి పూనిక !
అచంచల దీక్షాయుత మాలిక !!

— పి. కామేశ్వరరావు

ఇంటా లేదా విదేశాల స్త్రీలందరూ విశ్వసించేది హెలెన్ కర్టిస్ వారి షాంపూలు.





అమెరికా, యూరప్, జపాన్, భారతదేశంలో...స్త్రీలందరూ ఇష్టపడేవి హెలెన్ కర్టిస్ వారి షాంపూలు. ఎందు కంటే వారి జుట్టుకు సరిపోయే పోషణ, నిగనిగలు, తళతళలు కేవలం హెలెన్ కర్టిస్ వారు మాత్రమే ఇవ్వగలరని వారికి బాగా తెలుసు. భారతదేశంలో, మీ జుట్టుకు హెలెన్ కర్టిస్ వారి టియారా ట్రీట్‌మెంట్ నివ్వండి. టియారా షాంపూలు ఏరకమైన జుట్టుకైనా సరిపడేలా తయారు చేయబడ్డాయి.

- టియారా ఎగ్ షాంపూ : తగిన పోషణ లేని జుట్టు కోసం,
- టియారా షీకాకాయ్ షాంపూ : నిడుపాటి జుట్టు కోసం, ఆమ్లా మరియు బ్రాహ్మిలతో.
- టియారా బ్యూటీషాంపూ ; ఒత్తైన జుట్టుకు, ఎక్కువ నురగతో మృదుత్వాన్నిచ్చేది.

టియారా షాంపూ

హెల్త్ మరియు బ్యూటీ షాంపూలు

HELENE CURTIS

కేశసంరక్షణ విషయాలలో ప్రపంచ నాయకులు

everest/80/JKH/450-tl

బొద్దెంకలు

సోమసుందర్



"గత వేసవిలో మా అన్నా, నేనూ బొంబాయి వెళ్ళాం!" అంది లక్ష్మి. చాలాకాలం తర్వాత కలుసుకున్నానేమో, ఎడతెరిపిలేకుండా చెప్పేస్తోంది. పదిహేడేళ్ళకే ఎంత ఆరిందాలా మాట్లాడేస్తోంది! అసలే వాగుడుకాయ! నిజానికదో వార్తా కాదు; ఈ కథకు ప్రారంభమూ కాదు ... లక్ష్మి చెబుతూనే వుంది—

"రకరకాల వాతావరణాలనుంచీ, రకరకాల ప్రదేశాలనుంచీ శరవేగంతో దూసుకుపోయింది మా ట్రెయిను. బొంబాయి చేరేసరికి మధ్యాహ్నం పన్నెండయింది ...

స్టేషనులో దిగిన జనం కిటకిట లాడుతున్నారు. అంత పెద్ద బొంబాయికి అంత చిన్నగేటు పెట్టడం అన్యాయమే అనిపించింది. అయినా మేమేం చేయగలం? జనమంతా వెళ్ళే వరకూ ఆగడం మంచిదనుకున్నాం. ఒక ప్రక్కగా నుంచున్నాం. చిత్రమేమంటే మర్యాదకోసం వెనక్కు ఉండిపోయినందువల్ల ఒరిగే లాభమేమీ ఉండదు. పైగా చేతగాని తనం బయటపడుతుంది!...తెలుగు మహాకవి ఒక్కిన్నే అన్నాడా? – 'వెంకపడితే వెనకే నోయ్!' అని ... అచ్చంగా ఆలాగే అయింది మా పని! ...

టిక్కెట్లు వాపసుచేసి, బయటపడేసరికి కనీసం పావుగంటయినా పట్టి ఉంటుంది. ఆ స్టేషను ఠీవి, ఆ అందం, హుందాతనం! అబ్బ చూసితీరవలసిందే! మేమూ బయటకి వచ్చామో లేదో, స్టేషను కెదురుగా, టాక్సీ స్టాండింగు ప్రక్కనే, ట్రాఫిక్ ఐలెండు లాన్ దగ్గర ఒక పెద్ద గుంపు ప్రోగుపడి వుంది. ఇంచుమించు స్టేషన్‌లో బయటపడ్డవాళ్ళంతా అక్కడ చేరి తమాషా చూస్తున్నట్లుంది. రకరకాల కేకలు... బొబ్బలు... ఏమిటో ఎవరికీ తెలియదు!"

నేనాశ్చర్యంగా వింటున్నాను. నా ఆశ్చర్యం చూస్తూ కాస్సేపు ఆపింది లక్ష్మి...

"జాగ్రత్తగా చూస్తూండు; ఇది బొంబాయి తెలుసా?" అన్నాడు మా అన్న సామానులు టాక్సీ స్టాండింగు దగ్గర దింపిస్తూ... తాను గబగబ అడుగులు వేస్తూ గుంపుకేసి వెళ్ళిపోయాడు. చుట్టూ దీర్ఘకాయులు నిలబడి ఉన్నారు. నాకు బొత్తిగ ఏం జరుగుతున్నదీ తెలియటంలేదు. నేనొక కంట సామాను చూస్తున్నాను, రెండో కంట గుంపును పరిశీలిస్తున్నాను.

పది నిమిషాలు గడచింది; మా అన్న రాలేదు... మా అన్న ఆజానుబాహుడు. వస్తాదులా ఉంటాడు. దెబ్బలాటలంటే చొరవగా దూసుకు పోతాడు. ఏం జట్టీ తెస్తాడో ఏమో?... నాకు ఆదుర్దా పెరిగిపోతోంది. సుమారు ముప్పయ్యారు గంటలు ఏకటాకీని బండిలో కూర్చుని ఉన్నామేమో, నా బుర్ర బోరెత్తిపోతోంది. విసుక్కున్నాను. మా అన్నను తిట్టుకున్నాను. 'ఛీ యిదెక్కడి మేళం? ఎంతకీ రాడేమిటి! వెధవ గొడవ...'

2

పోలీసులు మాత్రం ప్రత్యక్షమయ్యారు! గుంపును చెదరిపొమ్మని కేకలు వేస్తున్నారు. లాఠీలు


జీవం ఉట్టిపడేలాగ మురియండి
Liril
THE FRESHNESS SOAP
Liril

నేలపై బాదుతున్నారు... గుంపు చీలింది. ఇద్దరు పోలీసులు చెరో ప్రక్కా నడుస్తున్నారు. మధ్యలో ఒక నడివయస్కురాలుంది. దానిని నడుపుకుంటూ నా ముందునుంచే తీసుకుపోతున్నారు. ఆమె చేతుల్లో ఒక పసిపాప ఉంది. పది నెలల వయసుంటుందేమో ? రాగి రంగు శరీరం; నల్లనిజుత్తు... గుండ్రంగా రబ్బరు బొమ్మలా చక్కగా ఉంది. ఎందుకో గుక్క తిప్పకుండా ఏడుస్తోంది. ఆడమనిషి మాంచి బలంగా, మోటుగా ఉంది. తాంబూలం నములు తోంది. పెదవులు ఎర్రగా ఉన్నా — పళ్ళ గారెక్కి నల్లగా ఉన్నాయి. మరాటీలో ఏదో గొణుగుతూ నడుస్తోంది. పోలీసులు అదమాయిస్తున్నారు...

"ఇంతకీ జరిగిందేమిటి ?... ఎందుకు ప్రోగు పడ్డారు జనం ? ఆ మనిషెవరు ?" అంటూ గబగబ ప్రశ్నలు కురిపించాను. లక్ష్మి నవ్వుతూ అందుకుంది.

"చెబుతానుండండి. అప్పటికింకా నాకేమీ తెలియందే ! మా అన్న యింకా రావడంలేదని విసుక్కుంటూనే ఉన్నాను. సరిగ్గా అల్లంత దూరంలో వస్తూ కనిపించాడు. ప్రక్కనే ఎవరో ఉన్నారు. మాట్లాడుకుంటూ నెమ్మదిగ వస్తున్నారు. ఎర్రగా,నిండుగా,ఎత్తుగా ఉన్నారాయన. చక్కని ఖరీదయిన సూటు వేసుకున్నారు. గౌరవంగా పెద్దమనిషి తరహాగా ఉందాయన మొగం ! వాళ్ళిద్దరూ నా దగ్గరగా వచ్చేశారు. అన్నతో ఆయన తీవ్రంగా చర్చిస్తున్నారు. హిందూస్తానీ యింగ్లీషూ కలగలిపి మాట్లాడుతున్నారు వాళ్ళిద్దరూ ! నాకు దగ్గరగా వచ్చిన తర్వాత, ఆ పెద్దమనిషి, "రండి, నా కారు వచ్చింది ! మిమ్మల్ని డ్రాప్ చేస్తాను" అన్నారు గౌరవంగా !

వెంటనే మా అన్న — 'అక్కర్లేదండి, థాంక్స్, మా చెల్లీ నేనూ అంధేరీ వెళ్ళాలి !' అన్నాడు. పరస్పర అభినందన లాంఛనాల్నీ ముగిశాయి. ఆ పెద్దమనిషి చిరునవ్వుతో వెళ్ళి పోయాడు, అది నన్నుద్దేశించో మా అన్నని ఉద్దేశించో నా కర్థంకాలేదు. నన్ను సమీపిస్తూనే మా అన్న — "సామాను జాగ్రత్తగా ఉందా ?" అన్నాడు, పరీక్షించాడు. టాక్సీని పిలిచాడు. సామాను పెట్టించాడు. ఎక్కి కూర్చున్నాం.

షట్టర్సు వేస్తూ మా అన్న స్వగతంగా అన్నట్లు అంటున్నాడు —

"వెధవ డబ్బు ! — డబ్బుకోసం మనుషులు ఎంతటి ఘాతుకమైనా చేస్తారు ! రాను రాను మరీ రాక్షసత్వం పెరిగిపోతోంది !" అని.

నాకేం అర్థం కాలేదు. దేన్ని గురించి చెబుతున్నాడో ! ఇంతట్లోకే ఇంత విరక్తి ఎందుకు కలిగిందో ? — ఏమీ అర్థం కావడంలేదు ...

3

"ఏమిటి జరిగిందసలు ? ఏమిటా గుంపు ?" అని అడిగాను — అంటూ లక్ష్మి చెప్పుకుపోతోంది. తాను వచ్చేముందో ఆడదాన్ని పిల్లతో సహా పోలీసులు తీసుకుపోవడం చూశావా అని వాళ్ళన్న అడిగాడు. 'అదీ అసలు కారణం' అంటూ ముక్తాయించాడు.

"ఆఁ... ఆఁ... అవునవును. దుఃఖంలా వుంది



అంచనాలకు మించిన అత్యధిక మెజారిటీతో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి శ్రీ రోనాల్డ్ రేగన్ (69) అమెరికా 40వ అధ్యక్షునిగా ఎన్నిక కావటంతో ప్రపంచ రాజ్యాల చూపంతా యిప్పుడు అమెరికామీద ఉన్నది. శ్రీ రేగన్ జనవరిలో పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు.

బొద్దెంకలు

పాప ! గుక్కపెట్టి ఏడుస్తోంది." అని జవాబు చెప్పింది లక్ష్మి ! వాళ్ళన్న చెప్పిన దాని కథను లక్ష్మి చెబుతోంది.

"ఆ జనం పోగయిన స్థలంలో ఆ మనిషి పాపను చూపిస్తూ అడుక్కుంటోందట ! ఆ పిల్ల పుట్టు గుడ్డిదని, ఎవరూ దిక్కులేనిదనీ చెబు తోందట ! పాప కళ్ళను ఒక గుడ్డతో కట్టేసిందట! డబ్బులు బాగానే రాల్తున్నాయి. ఉదయం నుంచీ అడుక్కుంటూనే ఉందట !..." అంటూ మా అన్న కథంతా చెబుతున్నాడు. టాక్సీ వేగంగ పోతోంది, రోడ్డు దాటుకుంటూ, జనాన్ని తప్పించుకుంటూ... ఒక కంటితో నేను బొంబాయి నగర శోభ తిలకిస్తున్నాను. మేడలు ఆకాశాన్నంటుతున్నాయి. రెండో కంట మా అన్నని కనిపెడుతున్నాను. వాడి ముఖం ఉద్రేకంతో జేవురించి ఉంది. ఊపిరి గట్టిగా పీలుస్తున్నాడు. "అయితే ఏం జరిగింది ?" ఉత్కంఠతో ...

"ఇప్పుడు నన్నిక్కడికి దిగపెట్టిపోయాడు చూశావా ? ఆయనొక గొప్ప డాక్టర్. బొంబాయిలో పేరుమోసిన కంటి వైద్యుడు. ఆయనా యిప్పుడే ట్రెయిను దిగి వస్తున్నాడు. అందరినీ అడిగినట్టే ఆయన్నీ ధర్మం అడిగిందట అది. వెంటనే ఆయన పైసలిచ్చేసి యథాలాపంగా తన దారిని తానుపోలేదు. 'ఏదీ ఆ కట్టు విప్పి చూపించు. వీలయితే నేనా కళ్ళు బాగుచేస్తాను' అంటూ దీవ్రగత్తె నడిగాడట. 'వద్దులెండి బాబూ, మీ దారిని మీరు వెళ్ళండి — అదే చాలు !' అన్నదేకాని కట్టు విప్పలేదట.

డాక్టర్‌కు పట్టుదల పెరిగింది. అనుమానమూ వచ్చింది. కట్టు విప్పమని వత్తిడి చేశాడు. జనం పోగవ నారంభించారు. డాక్టర్‌గారి మాట విని కట్టు విప్పి చూపించమని, ఒత్తిడి చేశారు. ఆ ముష్టిది వినలేదు. జనానికి పట్టుదల పెరిగింది. ఎవరో మొండివాళ్ళు ఆ మనిషిని గట్టిగా పట్టుకొని — పిల్ల కళ్ళకి కట్టినగుడ్డ విప్పేశారు! ఆ ముష్టిదాని బండారం బయటపడిపోయిందని లబోదిబోమని అరవ నారంభించింది. నోటికి వచ్చిన కారుకూతలు కూస్తోంది."

"అసలు పాప గుడ్డిది కాకపోయినా అలా మోసం చేస్తోందా ?" అన్నాను అమాయకంగా ! సాధారణంగా ఇలాంటి నటన ముష్టివాళ్ళకు పరిపాటే కదా అన్న దృష్టితో ! "అబ్బే ! కాదు చెల్లీ ! ఆ పాప కళ్ళమీద రెండు బొద్దెంకల్ని పెట్టి కట్టేసింది. ఆ బొద్దెంకలు పసిదాని కనుగుడ్లు పొడుచుకు తినేస్తున్నాయి !" అన్నాడు మా అన్న తీవ్రబాధతో మూలుగుతూ !

"అయ్యబాబోయ్ ! బొద్దెంకలే !" అన్నాను నేను. శ్రోతగా నాకే యింత ఆశ్చర్యం కలిగితే లక్ష్మి ఎంత బాధపడిందో !

"చూడు చిత్రం ! తద్వారా నోరెరుగని పసికూనని గుడ్డిదాన్ని చేసి తన పబ్బం గడుపు కోవాలని ఆ ముష్టిదాని ఆలోచన ! ఎంత దారుణాలు చేస్తారో చూడు !" అన్నాడట వాళ్ళన్న !

వాళ్ళన్న కళ్ళలో కోపమూ, అసహ్యమూ, స్పష్టంగా నాకే కనిపించాయి !

"ఎంత దారుణం ? మానవత్వం మంటకలసి పోతోంది ! తర్వాత ఏమైంది ?"

"డాక్టర్‌గారు ఒదిలిపెట్టలేదు. కళ్ళులేని నిర్భాగ్యులకు నేత్రదానం చేయడమే తన జీవిత ధ్యేయంగా పెట్టుకున్నాడు. సృష్టి యిచ్చిన నేత్రాల్ని మనిషి తన స్వార్థంకోసం కావాలని విచ్ఛిన్నం చేస్తుంటే ఎలా చూసి ఊరుకుంటాడు ? పోలీసుల్ని పిలిపించారు. కేసు పెట్టించాడు. ఆ ముష్టిదాన్ని అరెస్టు చేయించాడు. అక్కడున్న వాళ్ళని సాక్ష్యం వేయించాడు !'


"ఇలాంటి దుర్మార్గులకి తగిన శిక్ష పడాల్సిందే !" అని లక్ష్మి తన అభిప్రాయం ప్రకటిస్తే — వాళ్ళన్న — "పేదరికం, ఆకలి, అజ్ఞానం మనిషిని ఎంత రాక్షసిగా మారుస్తోందో !" అన్నాడట ! ఇందులో ఏది నిజమో శ్రోతగా నేను చప్పున తేల్చుకోలేకపోయాను.

బిడ్డ పుట్టగానే కొందరు ముష్టివాళ్ళు సూదితో పిల్లల కళ్ళు కుట్టేసి, పెంచ నారంభిస్తారట ! అంధత్వం వాళ్ళ వ్యాపారానికి గొప్ప పెట్టుబడి. అలాంటి కథలు నే నిదివరకే ఎన్నో విన్నాను. బొద్దెంకల కథ చిత్రమే మరి !

ఏమైతేనేం — దేశమంతా రకరకాల గ్రుడ్డి వాళ్ళ గుంపులాగ పెద్ద ఆర్తనాదం చేస్తున్నట్లు తోచింది నాకు. దీనజన సముద్రం ఘోషిస్తున్నట్లు వినిపించింది నాకు ! ★


"ఈగిల్ గార్డ్సాం గురించి వేరే చెప్పాలా ?"





"ఇది అన్ని వేళల్లోనూ
మీ సేవకు సిద్ధం..."
ప్రొద్దున్న, మధ్యాహ్నం, రాత్రి

"ఇది సదుపాయమైనది..."
దుమ్మును ఏమాత్రం లోనికి పోనివ్వదు...24 గంటలకు పైగా
వేడిని ఏమాత్రం బయటికి రానివ్వదు



"మరేమిటనుకున్నారు,
ఇది ఈగిల్ వాక్యూమ్ ఫ్లాస్క్."

ఈగిల్ శ్రేణిలో 123 వేర్వేరు నమూనాలు.

ASE-112-244-TEL

త్వరలో

ప్రారంభం కానున్న

సీరియల్స్

రాగలహరి

రాగబంధితులు

నర్సింగ్ హోమ్

రాగజ్వాల

ప్రేమ తీర్థం

(18వ పేజీ తరువాయి)

బాధ్యత లేకుండా వదిలేస్తారనుకోలేదు." దీపవంక విసుగ్గా చూస్తూ కారు ఎక్కి రయ్‌మని వెళ్ళిపోయింది డాక్టర్ !

దీప కేం జరుగుతోందో అర్థం కానంత అయోమయంలో పడి పోయింది. దగ్గరలో వున్న స్థంభం ఆనుకొని నిలబడి పోయింది.

"చంద్రా ! ఆవిడ చెప్పింది నిజమేనా! నువ్వు ఎందుకు దాచావ్ ఈ విషయాన్ని!" దీప గొంతులో అంత దీనత్వం ఏనాడూ విన లేదు చంద్రం.

"నీకు ఎప్పటి కప్పుడు చెప్పాలనే ప్రయత్నం చేసాను దీపా ! కాని నువ్వు ఆ విషయం విని తట్టుకోగలవో లేవో అని భయపడ్డాను. అందుకే, నువ్వు బాబు బాధ్యత వదిలేసి పోతానన్నప్పుడల్లా కలవరపడే వాడిని. మెల్లగా నీలో మార్పు వస్తుందని ఎదురు చూసాను. అందుకే చెప్పలేదు."

దీప నుంచి సమాధానం రాలేదు. కళ్ళ నిండా నీళ్ళు. ప్రయాణంలో అలసి వాడిన మొఖంతో, దీనంగా వుంది ఆమె రూపు.

"దీపా ! బాధపడకు. బాబు ఆరోగ్యం త్వరలో బాగుపడుతుంది."

"నా జీవితం ఎటువైపు పరిగెత్తు తోందో అర్థం కావటంలేదు చంద్రం – ఎందుకనీ... ఎందుకనీ... జరిగిన తప్పు సరి చేసుకొనే అవకాశం నాకు భగవంతుడు ఇవ్వటంలేదు..." ఏడుపు నిగ్రహించుకోవటం దీప వశం కాలేదు !

"ఛ... పిచ్చిపిల్లలా వున్నావ్ ! నీకేమి కాలేదు. తప్పకుండా నీ భవిష్యత్ అందంగా వుంటుందన్న నమ్మకం నాకుంది. అనవస రంగా ఆలోచించి మనసు పాడు చేసుకోకు." దీప తల మృదువుగా తట్టుతూ అన్నాడు చంద్రం !

(ఇంకావుంది)



సలహా

పి. ఎస్. నారాయణ పంతుల

ఆరోజు ఆదివారం కావటం మూలాన మాష్టారు ఇంటి దగ్గరే వున్నారు మాష్టారంటే నాకో సదభిప్రాయం వుంది. అందుక్కారణం మాష్టారు నాకప్పుడప్పుడిచ్చే సలహాలు. నేను సరిగ్గా మూడేళ్ళక్రితం ఇలాగే మాష్టార్ని సలహా అడిగాను నేను ఎస్.ఎస్.సి. పూర్తిచేశాక ఐ. టి. ఐ. లో జాయిన్ అవటమా, కాలేజీలో జాయిన్ అవటమాని అందుకు అప్పుడు మాష్టార్ని సలహా అడిగాను. అందుకాయన "చూడు రవీ, ఈ బియ్యేలు, ఎమ్మేలు కూడుపెట్టి, ఉద్యోగాలొచ్చే రోజులు పోయాయి.నామాట విని ఐ.టి.ఐలో జాయినవ్, టెక్నికల్ ఏదైనాతెల్సుంటే ఉద్యోగం పిల్చి ఇస్తారు" అన్నారాయన అప్పట్లో ఐ. టి. ఐకి, పెద్ద డిమాండ ఉండేదికాదు మా వూర్లోనే చాలామంది ట్రైనింగయి ఖాళీగా ఉంటున్నారు. అయినప్పటికీ నేను ఐ టి ఐలోనే జాయినయ్యాను. ట్రైనింగయిపోగానే నాకు వైజాగ్ లో ఉద్యోగం వచ్చింది. మళ్ళా ఇప్పుడు ప్రైవేటు కంపెనీవాళ్ళు హైదరాబాద్ రమ్మన్నారు. లేకపోతే నేను కాలేజిలో జాయిన్ అయివుంటే ఈ సరికింకా ఇంటర్ కంప్లీటయి వుండును. దాని ప్రయోజనం ఉండకపోవచ్చు. ఇప్పుడు నిషేపంలా ఐదువందలు జీతం వస్తోంది. పార్ట్‌టైం చేసుకుంటే మరో నూరో నూటయాభయ్యో సంపాదించుకోవచ్చు. దీనికంతకీ కారణం మాష్టారు సలహా ఇవ్వటమే

అసలు మా నాన్నగారికీ, మాష్టారికీ మధ్యన పచ్చగడ్డివేస్తే భగ్గుమంటుంది. అప్పట్లో మాష్టారు నన్ను ఐ. టి. ఐ.లో జాయిన్ అవమనటాన్కి కారణం మా నాన్నగారి మీద ద్వేషమే. ఆ విషయం మాష్టారే ఎవరితోనో అన్నారట. మా వూళ్ళో ఐ.టి ఐ ట్రైనింగయిఖాళీగా ఐదారుగురు ఉండేవారు. వాళ్ళలాగే నేను ఖాళీగా తిరుగుతాను అనుకున్నారట. అందువల్ల ఆయనకు ప్రయోజనం లేదు కాని,నేను ఖాళీగా ఉండటం మా నాన్నగార్కి ఇబ్బందిగా ఉండవచ్చుననుకుని ఆ రకంగా ఆయన ద్వేషం నామీంచి మానాన్నగారిమీద ప్రయోగిద్దామనుకున్నారు. నేను ఐ. టి. ఐ పూర్తిచేసేప్పటికి మా వూళ్ళో ట్రైనింగయిన వాళ్ళందరికీ ఉద్యోగాలొచ్చేసాయి. ఆ తర్వాత ఐ. టి. ఐ కి డిమాండు పెరిగిపోయింది. ఆ రకంగా ఆయన ద్వేషమయిన సలహా నా విషయంలో తారుమారయిపోయింది. ఈ విషయాలేం తెలియని నాకు మాష్టారి మీద సదభిప్రాయమే ఉంది.

ఒకనాడెవరో మాష్టారితో అన్నార్ట. మాష్టారూ, మీ పద్మని మన ప్రెసిడెంట్‌గారబ్బాయి రవికిచ్చి పెళ్ళి చెయ్యకూడదాఅని. అంతే!ఆయన మండిపడుతూ, "ఏంటీవెల్డింగ్ చేసుకునేవాడికి, సైకిల్ షాపు పెట్టుకున్నవాడికి పిల్లనిమ్మనెవడు చెప్పాడోయ్! మా పద్మకేం చక్కనిచుక్క. ఏ ఎమ్మే వాడో లేకపోతే మరో డాక్టరో కళ్ళకద్దుకుని మరీ చేసుకుంటాడు. కాదూపోదూ అంటే మరో రెండేళ్ళు కళ్ళు మూసుకుంటే ఇంటర్ చదివేస్తుంది. అప్పుడు అందానికి అందం చదువుకి చదువూ రెండూ వుంటాయి," అన్నారట.

అసలు కారణం ఏంటంటే అదంతా మా నాన్నగారిమీద కోపం అదేస్థానంలో మానాన్న గారుండకపోతే పిల్లనిస్తానని కాళ్లదగ్గరికి వచ్చును అన్నారు ఎవరో.

కాని ఇన్నిజరిగినా మాష్టారి మీద,వాళ్ళ కుటుంబం మీదా నాకు సదభిప్రాయమేవుంది. మాష్టార్ని ఇప్పుడు ఇంకో సలహా అడగాలి, అది నా పెళ్ళి విషయంలో. ఈ విషయంలో మాష్టారు ఇచ్చే సలహా ఎలాంటిదైనా దాన్ని ఆచరించటానికి సిద్ధపడే మాష్టారి దగ్గరికి వచ్చాను. మాష్టారు అప్పుడే భోజనం





సలహా

పూర్తి చేసుకుని, వక్కపొడి నములుకుంటూ వరండాలోకి వచ్చారు.

'నమస్కారం మాష్టారూ!' అంటూ వినయంగా కుర్చీలోంచి లేచి నిలబడ్డాను. ఆయన మందహాసం చేస్తూ, 'ఆఁ ఏమోయ్ కులాసాగా ఉన్నావా! కూర్చో'అంటూ ఆయన ఈజీ చెయిర్లో నడుంవాల్చారు.

"ఏదో మీ దయవల్ల కులాసాగానే ఉన్నానండీ" అంటూ అక్కడున్న కుర్చీలో కూర్చున్నాను.

"ఏమోయ్! ఎలావుంది నీ ఉద్యోగం" అన్నారు.

"బాగానే వుందండీ, ఎటొచ్చీ హోటల్ భోజనం పడటంలేదు" అన్నాను ఏదోవకాటి మాట్లాడాలి కదా అని.

ఇంతట్లో భోంచేస్తూ చేస్తూ అంట చేత్తోనే వాళ్ల అమ్మాయి పద్మ నా గొంతు విని ఇవతలికి వచ్చి చూసి, చిరునవ్వుతోనే పలకరించి మళ్ళా వెళ్లిపోయింది. సమాధానంగా నేనూ నవ్వాను. ఇవేమీ మాష్టారు గమనించలేదు.

"హోటల్ భోజనం ఇంకెన్నాళ్ళు! మీ వాళ్ళు పెళ్లి చేసేస్తారటగదా! మొన్న పాలెం నుండి ఏదో సంబంధం వచ్చిందని విన్నాను."

"అవునండీ!ఆ విషయంలోనే మిమ్మల్ని సలహా అడుగుదామని వచ్చాను" అన్నాను.

అడుగుదామనుకున్న విషయం ఆయనే కదిపినందుకు మనసులోనే కృతజ్ఞత అర్పించుకున్నాను. అప్పుడే లోపట్నుండి పద్మ 'గాడ్రేజ్' కుర్చీ తెచ్చుకుని మాకొంచెం దూరంలోనే వేసుకుని 'వారపత్రిక' చదువుతోంది. ఆ అమ్మాయి పుస్తకం చదవటం లేదనీ, మేము మాట్లాడుకునే విషయాలే వింటోందని గ్రహించి నవ్వుకున్నాను.

"అడగివోయ్ దానిదేముంది! సలహా అడగటంలో తప్పేంలేదు కట్నం విషయంలో తగూలొచ్చాయా? పిల్ల నల్లగా వుందనా! ఏమిటి" అన్నారు నవ్వుతూ.

"అదేంకాదు మాష్టారూ! నేనూ ఐ. టి. ఐ లో జాయినయే ముందే ఓ అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని మాటిచ్చానండి. కాని వాళ్ల ఫాదర్‌కి నేనంటే సదభిప్రాయంలేదు. అందుకని ఆయన మా పెళ్లికి ఒప్పుకోడేమో అని భయంగా వుంది. మావాళ్ళు చూసే

పాలెం సంబంధం చేసుకోమని బలవంతం చేస్తున్నారు. అందుకని ముందు నేను వాళ్ళ ఫాదర్ని సంప్రదించి ఏదోలా ఒప్పించి ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకుందామని ..."

"చూడబ్బాయ్ వాళ్ళ ఫాదరేం చేస్తున్నా డన్నావ్." అన్నారు.

"నేనింకా అన్లేదండి, ఏదో కాలేజీలో లెక్చరర్."

"సరి, సరి వాళ్ళది మనశాఖేనా..."

"మన శాఖే అనుకుంటానండి... సరిగ్గా తెలీదు."

"అనుకుంటున్నావా ... పోనీ అమ్మాయి పేరు గుర్తుందా" అన్నారు నవ్వుతూ.

"జా న కం డీ" అన్నాను పద్మని గమనిస్తూ.

పుస్తకంలోంచి ఒకసారి త్రుళ్ళిపడ్డట్టు నా వంక చూసింది పద్మ. చిరునవ్వు నవ్వాను ఆ అమ్మాయి మళ్ళా పుస్తకంలోకి తల దూర్చేసింది.

"చూడు రవీ! ప్రస్తుతం మీ వాళ్ళు ఎలాగూ పెళ్ళి చేసేద్దామనుకుంటున్నారు. నువ్వు ఎలాగూ వుద్యోగం చేసుకుంటున్నావు, అంటే నీ కాళ్ళమీద నువ్వు నిలబడ్డావన్న మాట. ఆ అమ్మాయి నిన్ను పెళ్ళి చేసుకుందుకు ఎలాగూ ఒప్పుకుంది. ఏం" అంటూ ఆగారు

'చెప్పండి' అన్నట్టు ఆయనకేసి చూసాను.

"ఒకవేళ వాళ్ళ నాన్నగార్ని అడిగావనుకో, ఆయన ఒప్పుకోకపోతే ఏంజేస్తావు ?"

"ఒప్పుకోకపోతే ఆ అమ్మాయి ఇష్టం మీద ఎక్కడికైనా తీసుకువెళ్ళిపోయి పెళ్ళి చేసుకుంటాను" అన్నాను.

మాష్టారి దగ్గర ఏ విషయం అయినా జంకూ, గొంకూ లేకుండా, ధైర్యంగా మాట్లాడటం నాకలవాటు. ఆ సంగతి ఆయనకీ తెలుసు.

"ఆ పని ముందే చెయ్యటం మంచిదని నా ఉద్దేశం. ఏమంటే ఒకవేళ నువ్వాయన్ని అడిగావనుకో,ఆయన ఒప్పుకోకపోతే, నువ్వా అమ్మాయిని తీసికెళ్ళిపోతే, నువ్వే ఆ అమ్మాయిని తీసికెళ్ళిపోయినట్లు ఆయనకి ఖచ్చితంగా తెలుస్తుంది. ఆ తర్వాత ఆయన పోలీసు రిపోర్టు గొడవలూ నానా అల్లర్లూ. అంచేత నామాట విని ఆ అమ్మాయిని ఎవరికీ చెప్పకుండా ఏ అన్నవరమో తీసుకుపోయి పెళ్ళి చేసేసుకుంటే ఏ బాధా ఉండదు. ఓనేళ తర్వాత తెలిసినా చచ్చినట్టు కుక్కిన పేనులా నిమ్మా ,ఆ అమ్మాయినీ ఆశీర్వదించి తీరుతాడు. నువ్వడిగితే వాళ్ళని సంప్రదించినా, ఒప్పుకోనివాడు ఎలాగూ ఒప్పుకోడు అన్నారు. తర్వాత పాలెం వాళ్ళతో మాత్రం ముందు చెప్పేయ్! మీ సంబంధం చేసుకోమని. లేపోతే వాళ్ళని బాధ పెట్టిన వాడివి అవుతావు." అన్నారు.

"సరే, మాష్టారూ నేనుకూడా మరోసారి ఆలోచించుకుని మీరు చెప్పినట్టే చెయ్యటానికి ప్రయత్నిస్తాను" అని మరో గంట అక్కడే కూర్చుని ఏదో లోకాభిరామాయణం మాట్లాడుకున్నాము. తర్వాత పద్మకీ, వాళ్ళ అమ్మగారికి చెప్పి వెళ్ళిపోతూ మాష్టారితో "వెళ్ళొస్తానండీ" అన్నాను. అప్పుడాయన పంచాంగం చూస్తున్నారు.

"సరేనోయ్! వైజాగ్ సాయంత్రం వెళ్తున్నావా ?' అన్నారు పంచాంగంలోకే చూస్తూ.

త్వరలో

రాగజ్వాల

సీరియల్

"లేదండీ!రేపు మధ్యాహ్నం వెళ్తానండీ' అన్నాను.

"అయితే రేపుర్రాత్రికే నేన్జెప్పినట్టు ఆ అమ్మాయిని తీసుకెళ్ళి...ఎల్లుండి పంచమీ బుధవారం బాగుంది. ఆరోజు ఏ అన్నవరం లోనే పెళ్ళి చేసేసుకో — అక్కణ్ణించి వచ్చాక ఎప్పుడైనా ఆ అమ్మాయిని నాకు చూపించేం. ఏమంటే,ఈ పెళ్ళి నా చేతుల మీద జరిగిన పెళ్ళిలా భావిస్తాను.అందుకని ఏం" అన్నారు.

"తప్పకుండా! అలాగేనండీ" అంటూ మెట్లు దిగిపోయాను.

నేను సందు మలుపు తిరిగేవరకూ పద్మ నాకేసే చూస్తోంది.

మాష్టారు తన సలహాకి తనని తానే అభినందించుకున్నారు.

సాయంత్రం నాలుగు దాటింది. సూర్యుడు శాంతపడి యుద్ధాన్ని విరమించుకున్న రాజులా పడమటి కొండ దాటుదామని పరిగెడు తున్నట్టు నడుస్తున్నాడు.

అప్పుడే స్కూలు వదిలారు. పిల్లలు కేరింతలాలు, కేకలూ అరుపులతో, ఇళ్ళకి పోతున్నారు. వాళ్ళ వెనుకే మాష్టార్లందరూ మెల్లగా నడుస్తున్నారు.

రంగనాథం మాష్టారు ఇల్లు చేరుకున్నారు ఇంట్లో అలికిడేమీ లేదు. తిన్నగా గదిలోకి వెళ్ళి చేతిలో పుస్తకాలు, కళ్ళద్దాలు టేబిలుమీద ఉంచబోతూండగానే ఆయనకి కాగితం కనబడింది. 'ఏమిటో ఈ కాగితం' అనుకుంటూ కళ్ళద్దాలు తగిలించుకుని కాగితంలోని అక్షరాలకేసి ఆతృతగా చూడసాగారు.

ఆ వుత్తరం చదువుతున్నంతసేపూ ఆయన ముఖం నిండా క్రోధం, మనసు నిండా బాధ నిండసాగింది.

నాన్నా !

నేను,ప్రెసిడెంట్‌గారి రవి. అంటే నిన్న మిమ్మల్ని సలహా అడిగిన రవి, ఆ రవితో అతన్ని పెళ్ళి చేసుకుందికి వెళ్ళిపోతున్నాను. రవి ఎవరిచేతో రెండుసార్లు నా పెళ్ళి విషయం మీ దగ్గర కదిపించాడట. మీరు ఇష్టపడలేదని తెల్సుకుని నిన్న మీ దగ్గరికి వచ్చి కథని మార్చి నన్నే జానకిగా పేరు మార్చి మిమ్మల్ని సలహా అడిగాడు మీ సలహా అక్షరాలా పాటిస్తున్నాడు. రవి,నేనూ టెన్త్ క్లాసులోనే ప్రేమించుకున్నాం. ఈ పెళ్ళికి నువ్వెలాగూ ఒప్పుకోవని భయపడ్డాను. కానీ నేను ధైర్యం చెయ్యటాన్కి భయపడ్డాను. కాని రవి మనస్తత్వం మీద నాకు పూర్తి నమ్మకం వుంది. అందుకనే ఆయన వెనుక ధైర్యంగా వెళ్తున్నాను. ఇంతకుముందు వాళ్ళమీదున్న ద్వేషాన్ని మరచిపోయి మమ్మల్ని దగ్గరికి క్షమించి మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తావు కదూ! ఆశీర్వదిస్తావన్న నమ్మకంతోనే రవి కూడా ధైర్యంచేసాడు.

అమ్మ నేను ఇల్లు వదిలేప్పుడు పక్కవీధిలో అత్తగారింటికి వెళ్ళింది. అమ్మ రాగానే విషయం చెప్పి క్షమించమన్నానని చెప్పు.

మేము నువ్వూహించినట్లు అన్నవరం, సింహాచలంలోనూ వుండకపోవచ్చు మేం విశాఖపట్నం వెళ్ళేప్పటికే రవీ వాళ్ళ

ప్రెండ్సందరూ కారుతో సిద్ధంగా మాకోసం వెయిట్ చేస్తూంటారని రవి చెప్పాడు –

క్షమాపణలతో

మీ పద్మ.

సలహా

ఉత్తరం చదవటం పూర్తిచేసి, ముఖాన్ని పట్టిన చెమట తుడుచుకుంటూ నీర్సంగా కుర్చీలో కూలబడి పోయారు రంగనాధం మాష్టారు.

సూర్యుడు కూడా నీర్సంగా పడమటి కొండల్లోకి నిష్క్రమించాడు.

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

డి. వి. ఎల్. ఎన్. కొండపల్లి

రామలక్ష్మిగారు, నేను ఎలక్ట్రీషియన్ పాసై ఐదు సంవత్సరాలైంది. నా నిరుద్యోగ సమస్య తీరేది ఎట్లా ?

చిన్నబోర్డు కట్టినా యీసరికి స్థిరపడేవాడివి కదా తమ్ముడూ! కనీసం ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజిలో పేరు నమోదు చేసుకున్నావా ? అరబ్బు దేశాలలో యిటువంటి టెక్నీషియన్స్‌కి ఎంతో అవసరం అంటూ పత్రికలలో ప్రకటనలు చూడటంలేదా? ఏ టూప్‌కాట్ వంటి సంస్థలకో రాస్తే సరి. ధైర్యం పోగొట్టుకోకుండా ప్రయత్నించాలి. విష్‌యు గుడ్ లక్.

పి. పి. ఎస్. నందికొండ

పేద అమ్మాయి పెళ్ళి చేసుకో అంటుంది. కాని ధనవంతురాలితో నా పెళ్ళి కుదిరింది. పేద అమ్మాయి అంటేనే నాకు ప్రేమ.

చూడు బ్రదర్, పేదరికం సినిమాల్లోనే గొప్పగా ఉంటుంది. నిజ జీవితంలో చాలా బాధాకరంగా ఉంటుంది. ఆదర్శాలకి ఎప్పుడూ హద్దులు వుంటాయి. కోరికలకి వుండవు. అందేత పేదదాన్ని పెళ్ళి చేసుకొని కాల్చుకు తినకు. గొప్పావిడని పెళ్ళాడి హాయిగా మోచేతినీళ్ళు తాగు. సుఖంగా వెళ్ళిపోతుంది జీవితం.

పి. ఎస్. ఎమ్. డి. ఏ. ఆర్. సిరిపురియా

హృదయం పసిపాప లాంటిది. అది యేదడిగినా కావాలంటుంది. దీనికి మీ సలహా !

ముందా ఒత్తులని వదలవయ్యా బాబూ ! ఇంతోటి దానికి జంట కవిత్వం కూడానా ? ! హృదయం మాట వినకుండానే మెదడు పెట్టాడు దేవుడు!

ఎమ్. ఆర్. ఆర్ విజయవాడ

తెలివైన వాళ్ళు భవిష్యత్తుకి వర్తమానాన్ని వాడుకుంటారు. అవునా కె.రా గారు.

కాదయ్యా! తెలివైనవాళ్ళు తెలివిగా భవిష్యత్తు ని సమీపిస్తారు ఒక్కొక్క రోజుగా !

వి.ఎమ్, వి.జె, వి. ఆర్, జె,వి.కె. చిత్తూరు

ప్రాణం కంటే డబ్బు విలువనిచ్చే పెద్ద మనుషుల నేమనాలి !?

తెలివైనవాళ్ళు. డబ్బు లేనివాడు డుబ్బుకి కొరగాడని తెలుసుకున్నవాళ్ళు. ప్రాణం పోతే గొడవేలేదు. డబ్బు పోతే అన్నీ గొడవే !

మగవాడి డిగ్రీకి వేలకి వేలు విలువ కడతారు. ఆడపిల్ల డిగ్రీని పైసల్లో కూడా లెక్క పెట్టరు. ఎందుకని ?

జోగీ—జోగీ లాగే డిగ్రీ—డిగ్రీ అని తెలియక !

ఎమ్. ఎస్. ఏ. కర్నూలు

ఆత్మకు చావులేదు అని గీత బోధిస్తోంది కదా. మరి ఆత్మహత్య అంటూ ఆత్మను హత్య చేస్తారే?

ఆత్మహత్య అంటే అంతరాత్మ హత్య అనికాదు— సెల్ఫ్ హత్య అనే అర్థం చేసుకోవాలి!

ఎమ్. వి. ఆర్. హైదరాబాదు

మిమ్మల్ని బాధ పెట్టిన వారిపై కక్ష సాధించాలని అనిపించదా మీకు?

కక్ష తీర్చుకోడానికి బెస్టు దారి— చేసిన ద్రోహం మరిచిపోవడమే అని నమ్ముతాను నేను. ఎంతమంది మీద, ఎన్నింటి మీద కసి తీర్చుకుంటాం?

మంచి పేరు నిలుపుకోవాలంటే?

నిరంతరం పాటుపడాలి. మంచి పేరు తెచ్చుకోవడం ఎంత కష్టమో— అది నిలబెట్టుకోవడం కూడా అంతే కష్టం.

దుడుసుతనానికి ఫలితం?

కాటు తినడం!

అన్ని రంగాలలో అంతా ఆశాజనకంగా కనిపిస్తోంది అంటారు రాజకీయ నాయకులు. నమ్మవచ్చా?

ఎలా నమ్మడం? అంతా స్వప్నంగానే కనిపిస్తోంది అన్నప్పుడే—ఎక్కడో ఏదో చూసి చూడగ నట్టు పూర్చుకోవడం జరిగి ఉంటుంది— అనుకోవాల.

స్వేచ్ఛ ఎవరికి ఉండదు

ఎదుటివారికి స్వేచ్ఛనివ్వని— ఎవరికీ స్వేచ్ఛ ఉండదనట్టే అనుకోండి.

ఆర్. డి. పి. — రాయగడ

నా ప్రశ్నకు మీదెన్నవ సమాధానం?

మీది 'అన్‌టెస్ట్' ప్రశ్నఅయితే నాది 'ఎస్ట్' సమాధానం అనుకోండి—ఏం పోయింది.

టి. ఎస్. కాకినాడ

ముందు కట్నం వద్దన్నారు. అందుకు ఒప్పుకున్నాను కాని లాంఛనాలకి సుమారు వేలు కావాలట.

నీ కోపం అర్థం అవుతోంది చిట్టి. నీ డబ్బు నీపేర వేస్తానంటారు, అన్నమాట బాగు కాని ఒక్కటి— ఆ డబ్బే మీ తండ్రిగారిని ఇవ్వమను. హాయిగా ఫిక్స్‌డ్ డిపాజిట్ వేసి ఉద్యోగం చేస్తున్నావు. స్వేచ్ఛగా బ్రతుకుతున్నా నీ మనసుకు నచ్చినవాడు తారసపడకపోడు. అ రాబోయే అధిక రాబడిచూసి, పెట్టుబడి చూసే పె చేసుకుందుకు సిద్ధపడతారనుకోకు. ఇప్పుడిప్ప - - సంపాదనాపరులవుతున్న యువకులే అను కోడానికి విముఖత చూపిస్తున్నారు.

ఎస్. కె. హైదరాబాదు


మా ఇంటిఇరుప్రక్కలవాటాలవాళ్ళూ ఆడవ వాళ్ళు వారిని హింసిస్తున్నారు... మావారు వా లొంగిపోయారు.

మీవారేం అంత గోపాలస్వామిలా? మన్మథులా? చుట్టుప్రక్కల ఆడవాళ్ళంతా గోవ్రస్త్ర జనంలాగా ఎగబడడానికి! చూడు సోద ముందు— ఎవరు నాటకం ఆడుతున్నారో గ్రహిం ప్రయత్నం చెయ్. తరువాత— పెట్టు కిలెరి. వాట! అంతేగాని, ఓ చెవి పై ఏడుస్తూ కూర్చుం వాళ్ళకింకా సరదాగా ఉంటుంది.

సి. హెచ్. ఎస్. నిడదవోలు

అత్తా కోడళ్ళ దెబ్బలాటల్లో భర్త అవ పక్షమే వహిస్తాడు. అలాంటప్పుడు నాకు అనేవాళ్ళు ఎవరూ లేరని బాధపడతాను.

దీనికి బెడ్ రూం సత్యాగ్రహం ప్రారంభిం డమే మందు. కనీసం అప్పుడు ధైర్యంగా తల తరఫున వకాల్తా పుచ్చుకోరు మెల్లిగా పనివుం అంటూ రోడ్డెక్కి వచ్చే వాళ్ళు— అన్నీ సద్దుకున్నాక రావచ్చునని!



హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

శ్రీ పి. టి. రెడ్డికి విశిష్ట సభ్యత్వం :

సుప్రసిద్ధ చిత్రకారుడు, శిల్పి శ్రీ పాకాల తిరుపతిరెడ్డిని కేంద్ర లలిత కళా అకాడెమీ అక్టోబరు 27 న విశిష్ట సభ్యత్వంతో (ఫెలోషిప్‌తో) గౌరవించింది. శ్రీ రెడ్డి రాష్ట్ర లలిత కళా అకాడెమీ గౌరవ కార్యదర్శి, కేంద్ర లలిత కళా అకాడెమీ ఉపాధ్యక్షుడూను. జూబిలీ హాలులో జరిగిన విశిష్ట సభ్యత్వ ప్రదాన మహోత్సవానికి మాజీ కేంద్ర మంత్రి, పార్లమెంటు సభ్యుడు శ్రీరామ నివాస్ మిర్ధా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేయవలసిన ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య విచ్చేయలేక పోయారు. శ్రీ పి. టి. రెడ్డి 40 సంవత్సరాలుగా చేస్తున్న కళారాధనను, విశిష్టతను పురస్కరించుకుని ఈ విశిష్ట సభ్యత్వ ప్రదానం జరుగుతున్నదని శ్రీ మిర్ధా ప్రసంగించారు. కేంద్ర లలిత కళా అకాడెమీ అధ్యక్షుడు, ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ కె. కె. హెబ్బార్ ప్రసంగిస్తూ శ్రీ రెడ్డి అర్ధశతాబ్దం కింద బొంబాయి జె. జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో చేరినపుడు తొణికిసలాడిన చైతన్యం కార్యదీక్ష నేటికీ తరగలేదని, ఆ దీక్షలోనే, చైతన్యంతోనే వేనకు వేలు చిత్రాలు , శిల్పాలు రచించారని ప్రశంసిస్తూ విశిష్ట సభ్యత్వ ప్రదానం చేశారు. పిదప రాష్ట్రంలోని వివిధ లలితకళా సంస్థల వారు మిత్రులు శ్రీ పి. టి. రెడ్డిని పూలహారాలతో ముంచెత్తారు. "ఈ చిత్ర శిల్పికి అండగా ఉన్న శ్రీమతి యశోదారెడ్డికి నా దండ" అంటూ శ్రీమతి బోయి హైమవతి భీమన్న శ్రీ రెడ్డి సతీమణికి దండ వేశారు. శ్రీ పి. టి. రెడ్డి ధన్యవాదాలు సమర్పించిన పిదప, కేంద్ర లలితకళ అకాడెమీ పక్షాన శ్రీ బర్తలోమియో కృతజ్ఞతా వందనాలు తెలిపారు. తర్వాత అతిథులకు గౌరవార్థం విందు జరిగింది. అంతకు ముందు శ్రీ రెడ్డి చిత్రశిల్పాల ప్రదర్శనం కళాభవన్‌లో జరిగింది. దీనిలో 40 సంవత్సరాల నాటివి మొదలు నేటి వరకు రచించినవి ఉన్నాయి. ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య దీనిని ప్రారంభించ వలసిందినికాని, ఆయన రాలేక పోయినందున శ్రీమిర్ధా ప్రారంభోత్సవం జరిపారు.

విదేశాంధ్రులకు కళాశాల సీట్లు :

రాష్ట్ర విద్యాశాఖ మాజీ మంత్రి శ్రీమండలి వెంకట కృష్ణారావు అక్టోబరు 25 న ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యను కలుసుకొని విదేశాలలోని తెలుగు వారికి రాష్ట్రంలో కేటాయించిన ఇంజనీరింగ్, వైద్య కళాశాలల సీట్ల విషయంలో మూడేళ్లగా జరుగుతున్న అన్యాయాలను వివరించి వాటిని తొలగించాలని కోరారు. ఏటా ఈ రెండు రంగాలలో చెరిమూడు సీట్లు విదేశాలలోని తెలుగువారికి, ముఖ్యంగా మలేషియా మారిషస్, ఫిజీ, దక్షిణాఫ్రికా వంటి వర్ధమాన దేశాల తెలుగు వారికి కేటాయిస్తుండగా 1978—79, 79—80, 80—81 సంవత్సరాల వైద్య కళాశాలల తొమ్మిది సీట్లు అమెరికాలోని తెలుగు వారికే కేటాయించడం జరిగిందని ప్రక్కన ఉన్న తమిళనాడు ప్రభుత్వం ఏటా మలేసియాలోని తమిళులకే వైద్య కళాశాలలలో ఎనిమిది సీట్లు కేటాయించిందని శ్రీ మండలి వివరించారు. ముఖ్యమంత్రి సావధానంగా విని ఈ సంవత్సరం నుంచి కనీసం 10 మంది విదేశీ తెలుగు వారికి వైద్య కళాశాలల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

నగ్న సత్యం !

ప్రసంగాల పర్వత పంక్తుల నుండి
జారిపడ్డ సింధువును నేను !
ఆజ్ఞల సింహాసనాల నుండి
ఆలోచనా వీచికనై
దిగబడ్డ దిగంబరిని నేను !
గమ్యా గమ్యాల జీవితంలో
న్యాయా న్యాయాల పోరాటంలో
నలిగిపోతున్న నా సోదరులకోసం
కరుగుతున్న క్రొవ్వొత్తిని నేను !
నా పేరే కవిత !
నా వూరు సమత !

— సత్యాదేవి

బి. జె. పి. కార్యవర్గం విమర్శ :

భారతీయ జనతా పార్టీ కార్యవర్గం అక్టోబర్ 24, 25 26 లలో జరిపిన సమావేశాల చివర వివిధసమస్యలపై తీర్మానాలుచేసింది. పార్లమెంటులో తనకు మెజారిటే వున్నా, దేశంలో పంటలు బాగా పండినా శ్రీమతి గాంధి సుస్థిర ప్రభుత్వాన్ని గాని, సుస్థిర ఆర్థిక వ్యవస్థను గాని నెలకొల్ప లేక పోయిందని, దేశంలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా వున్నా, అంతా సవ్యంగా వుందని ప్రధాని ప్రకటించడం ఆశ్చర్యకరమని ఒక తీర్మానంలో విమర్శించింది. శ్రీమతి గాంధి ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరిలో ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు పెరిగిన వస్తు ధరలు, నిరుద్యోగం, ఆర్థికసంక్షోభం, విదేశవాణిజ్యంలో లోటు అని ఆ తీర్మానంలో వివరించబడింది. పార్టీ జాతీయ మండలి ఎన్నికలు డిసెంబరు ఏడు లోగా పూర్తి కాగలవని పార్టీ కార్యదర్శి శ్రీ మురళీమనోహర్ జోషి తెలియజేశారు.

ముఖ్యమంత్రి హామీ :

నూతన ముఖ్య మంత్రి శ్రీ టి. అంజయ్య అక్టోబరు 20న ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ కౌన్సిల్ తనగౌరవార్థం రవీంద్రభారతిలో జరిపిన సభలో ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కవులు, పండితులు, నటులు, కళాకారులకు సహాయం చేస్తుందని ప్రకటించారు. సికిందరాబాద్‌లో రవీంద్ర భారతి వంటి ఆడిటోరియం నిర్మాణం అవసరమని, ఈ విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు. స్టూడెంట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ టి. సుబ్బ రామిరెడ్డి ప్రసంగిస్తూ, ఆడిటోరియం నిర్మాణం కోసం15లక్షల రూపాయలు సేకరించామని ప్రభుత్వ సహాయం ఉంటే నిర్మాణం ప్రారంభిస్తామని అన్నారు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కధలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం,విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ,చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి— హామీపత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కధలుగాని, యితర రచనలుగాని త్రిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ల లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తరప్రత్యుత్తరాలకి తావులేదు కాని—తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయ వలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, వివరంగా వ్రాయందే, వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ల లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్ట్యూన్‌లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతీ కార్ట్యూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్ట్యూన్‌ల కవర్సపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ రచనల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్ట్యూనిస్టులకు [ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికి] అవి పడ్డ "ప్రతు"లను— కాలక్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము.కాపీలు టపాలోపోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు.

సం ॥

తప్పెవరిది?



పోతుకూచి వెంకటేశ్వర్లు

గోదావరి రైల్వేస్టేషన్‌లో గందరగోళంగా వుంది. ఎంతో సందడిగా వుంది. దడ పుట్టించేదిగా వుంది. అందరు గుమిగూడారు. కారణం ?

పారాణి కుండ పగిలినట్లుంది. తిలకం వలికినట్లుంది. ఎర్రని కార్పెట్టు పరిచినట్లుంది. రక్తం గడ్డకట్టినట్లుంది. ఆ నడుమ ఓ నడివయస్కురాలి ఆకారం పడి వుంది.

మూగిన జనానికి మైకం కమ్మింది. చేయవలసిన కర్తవ్యం తోచకుండా వుంది. శవాన్ని గుర్తించటంగాని, యీ విషయాన్ని పోలీసులకు తెలపాలని గాని తెలియక కాదు, తెల్సి తెల్సి చేతులు కాల్చుకోవటం దేనికని! అందుకే ఆ శవం ఆ వూరి దమయంతి దని తెలిసి, ఆ విషయం పోలీసులకు చెప్పే గుండె ధైర్యం అక్కడ మూగిన వాళ్ళకి లేదు.

రైలు వెళ్లి చాలసేపే అయినా — జనం యింకా అక్కడ కుప్పపోసి నట్లుండేటప్పటికి అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్‌కి అనుమానం వచ్చింది—ఓ పోర్టరును పోయి విషయం తెలుసుకురమ్మన్నాడు. వెళ్లిన పోర్టరు విస్తుపోయాడు — ముచ్చెమటలు పోసాయి. కాళ్ళు వణికాయి. దమయంతి తనకు తెలుసు— తన పిల్లలు ఆవిడ స్కూల్లోనే చదువుకుంటున్నారు. అయితే యీ దారుణం ఎందుకు జరిగింది? ఎలా జరిగింది? సరే యిప్పుడు జరగాల్సింది? అసిస్టెంటు స్టేషన్ మాస్టరుకు యీ విషయం చెప్పి తన ఆలోచనల్లో పడ్డాడు. అయితే యిది స్టేషన్ మాస్టరుకు, తర్వాత రైల్వే పోలీసులకు తెలిసింది. అక్కడ పోలీసు కాపాలా పెట్టారు.

శవాన్ని గుర్తుపట్టారు కాబట్టి, ఆయిన వాళ్ళని పిలిపించారు. అక్కడున్న వాళ్ళని అడిగారు. చాల విషయాలు బయట పడ్డాయి.

* * *

దమయంతి ఓ హైస్కూలు టీచర్. అదే స్కూల్లో పనిచేస్తున్న రామారావుతో పరిచయం పెరిగింది. పరిణయంగా మారింది. అయితే అది కులాంతర వివాహం. అందుకే అయిన వాళ్ళందర్నీ ఎదిరించి— అందర్నీ వొదులుకుని - యిద్దరూ యిక్కడకు వచ్చేసారు.

కొత్త కాపురం— కాలం తెలియకుండా యిద్దరూ కలిసిపోయి బ్రతుకుతున్నారు. వారి కోరికల ఫలితంగా నీరజ రూపు దాల్చుకుంది.

విధి మహా చెడ్డది. చక్కని జంటను చూసి సమాజానికి కన్ను కుట్టింది. దిష్టి పెట్టింది. ఫలితంగా రామారావుకి సుస్తి చేసింది. అదే తగ్గి పోతుందని తోసుకు తిరిగాడు చాలా కాలం.

అయితే పరిస్థితి విషమించి స్థితి కోల్పోయిన సమయంలో హాస్పటల్‌కి తరలించడం జరిగింది. అది మెదడు వ్యాధి (మెనింజైటిస్) అన్నారు. చాలాకాలం వుండాల్సి వుంటుందన్నారు. జాగ్రత్తగా మందులు వాడాలన్నారు. మందులకే బోలెడంత డబ్బు ఖర్చయింది. అంతకు మించిన ఖర్చులు ఎన్నో అయినాయి.

స్కూల్లో కాలు నిలవటం లేదు దమయంతికి. అదివరకటంత ఏకాగ్రత, దీక్ష, దక్షత లోపించాయి. ఫలితంగా తన సెక్షన్ పిల్లల ఫలితాలు దెబ్బతిన్నాయి.

బాధగా వుంది అయినా సంచయగలదు. రోగిష్టి భర్తను హాస్పటల్లో వుంచాల్సి వచ్చింది. యింటిపెడుపని చేసుకుని, అన్నం తిని, అన్ని సర్దుకుని హాస్పటల్‌కి వెళ్ళి, భర్తకు అన్నీ సమకూర్చి, పిల్లను తండ్రివద్ద వుంచి స్కూలుకి చేరుకుంటుంది. అయినా మనస్సంతా అక్కడే వున్నప్పుడు అన్యమనస్కంగా ఏదో చెబితే ఫలితాలు ఎలావుంటాయి? తనూ శెలవు పెడదామంటే ఆధారం యింకా భర్త పెట్టుకున్న లీవు సాంక్షన్ అవలా. రామారావుకి పూర్తి స్వస్థత చిక్కుతుందని డాక్టర్లు నిర్ణయింగా చెప్పలేకపోతున్నారు.

యీ స్థితితో స్కూలు సెక్రటరీ నుంచి పిలుపొచ్చింది. స్వయంగా వెళ్ళి విషయం విడమర్చి చెప్పింది.

అందుకు ఓ విషపు నవ్వు నవ్వాడు. ఓ ఓర చూపు చూచాడు, పడగవిప్పిన త్రాచులా చూచాడు.

తనకూ కొన్ని కష్టాలున్నాయట. తనకూ కొన్ని కోరికలున్నాయట తనకు దమయంతి మీద ఎప్పుడో కోరిక కలిగిందట అసలు రామారావుని తొందరపడి పెళ్ళి చేసుకోకుండా వుంటే తనే పెళ్ళాడేవాడట. పెళ్ళిచేసుకొన్న భార్య మంచాన పడిందట. తినే ఉప్పుకారం ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయట. తను వూరుకోలేకన్నాడు. తమాయించుకోవటం కష్టంగా వుందట.

పరిస్థితి విషమిస్తున్నదని తెలుసుకుంది. అక్కడ తనకు దిక్కెవరూ లేరని తెలుస్తోంది. అందుకే నేర్పుగా తప్పించుకోవాలని తరువాత వస్తానంటూ వెనుదిరిగింది దమయంతి.

అయితే చేయి పట్టుకు ఆపాడు. గింజుకుంది. లాభం లేకపోయింది. కాళ్ళమీద పడింది. నీ స్థానం అది కాదంటూనే గుండెల మీదకు లాక్కున్నాడు. దమయంతి గుండె ఆగిపోయింది. తర్వాత గుండె రాయి చేసుకుంది. అంతా అయింతర్వాత తీరిగ్గా చెప్పాడు, విడమర్చి మరీ చెప్పాడు— ''ఇది ఎక్కడన్నా చెప్పుకున్నావో— వాడా రోగిష్టి మనిషి. నీకూ ఉద్యోగం వూడుతుంది. ఒకో ముద్ర పడింతర్వాత అది నువ్వే బట్టబయలు చేసుకుంటే తర్వాత నీ బ్రతుకు, నీ కూతురి భవిష్యత్ ఆలోచించుకో. మీవాళ్ళెవ్వరూ మిమ్మల్ని ఆదరించరు ఆదుకోరు మంచిగా వున్నావా నేనే నీకు ఆధారం కల్పిస్తా— ఆదరణ చూపిస్తా !''

కళ్ళు వర్షిస్తున్నాయి. కాళ్ళు చచ్చుపడినాయ్. వళ్ళు ముద్దయింది మెదడు మొద్దుబారింది.

''నీకు సెక్షన్ బాధ్యత కొంచెం తగ్గించే ఏర్పాటు చేస్తా. దిగులుపడకు. నువ్వు చెప్పినా చెప్పకపోయినా క్లాసు యింకెవరికన్నా అప్పచెప్పే ఏర్పాటు చూస్తా. అయితే అవసరమైతే కబురుపెట్టి నప్పుడు నీ శరీరం నా కప్పగించు' అంటూనే— 'అవసరానికి వుంచు' అంటూ ఓ నోట్ల దొంతర చేతిలో పెట్టి చేతులు దులుపుకున్నాడు.

మిగిలిన శక్తి కూడగట్టుకుని ఎలాగో బయటపడి యిల్లు చేరుకుంది. గోడు గోడున ఏడ్చింది తల గోడకేసి బాదుకుంది. కర్తవ్యం ముందు సంగతి ఆలోచించ మంటోంది. ఆ కాగితాలు చించెయ్యాలను కుంది తన్ను తాను తగలబెట్టుకోవాలను కుంది ఫలితం ?


మంచాన వున్న రామారావు, ఎదుగుతున్న నీరజ! ఏమి చెయ్యలేని స్థితి ఆ స్థితిలో స్థిమితం కోల్పోతున్నా ఆలోచించింది. రామారావు కోలుకోవాలన్నా, తిరిగి మనిషిగా తిరగాలన్నా తనకు వుద్యోగం వుండాలి, డబ్బూ అవసరమే !

అందుకే చాలసేపటికి ఓ నిర్ణయానికి వచ్చింది. కళ్ళు తుడుచుకుంది. చీర మార్చుకుంది. హాస్పటల్‌కి వెళ్ళింది డాక్టరు నడిగి మంచివి, ఖరీదైనవైనాసరే మందులు రాసిమ్మన్నది తన రాముం త్వరగా కోలుకో వాలన్నది. డాక్టరు పెద లిస్టే యిచ్చారు చాలానే అయింది అయినా యిప్పుడు లెక్క చెయ్యాల్సినపనిలేదు. చేతినిండుగా డబ్బు దిమరి. అన్ని అమరటంతో రామారావు పరిస్థితి మెరుగైంది. లేచి తిరగ్గలుగుతున్నాడు. అయితే జ్ఞాపకశక్తి కొంచెం తగ్గింది. చేతుల్లో కొంచెం పటుత్వం తగ్గింది. క్రమంగా అన్నీ సర్దుకుంటాయని కొన్ని మందులు వ్రాసి యింటికి పంపారు. అయితే యింకా సంవత్సరం పాటు మందుల వాడా లన్నారు

అయితే యింట్లో వాతావరణం చూస్తే రామారావుకి అనుమానం వచ్చింది. ఇద్దరూ సంపాదించే రోజుల్లో కూడ యిన్ని సమకూడంది, ఒక్కరి సంపాదనతో ఎలా సాధ్య పడిందో అర్థం అవటంలా? అదే అడుగుతే— ప్రావిడెంట్‌ఫండ్ లోనని, కొన్ని ట్యూషన్స్ ఒప్పుకున్నానని ఏదో వొకటి చెబుతుండేది. నిజమే అయుంటుంది అందుకే సాయంత్రం వేళ కొంతసేపు యింటివద్ద వుండేది కాదు.

క్రమేపీ కోలుకున్నాడు రామారావు. అయితే చాలా కాలమే పట్టింది. తిరిగి వీధిలో అడుగు పెట్టగలిగాడు అయితే చాల చెడు వినాల్సి వచ్చింది. అప్పుడప్పుడే కోలుకుంటున్నవాడల్లా మానసికంగా దెబ్బతిన్నాడు.

కారణం— దమయంతి కారక్టర్ గురించి చెడుగా చెప్పుకుంటున్నారు వూరంతా. అంతా అయోమయంగా తోచింది. అందుకేనా ఇంతగా సౌకర్యం సమకూరింది. అయినా ఏం చేయ



తప్పెవరిది ?

గలడు? చేయగలననుకున్నాడు దమయంతిని నిలదీసి అడిగాడు. మొదట్లో మొరాయించినా ఆపరిస్థితుల్లో తనుబల్లైపోయానంది తన్ను బలిపసువుగా తయారు చేసారంది. మాటా మాటా పెరిగింది. వుద్యోగం మానెయ్యమన్నాడు. అయితే తీరిగ్గా ఆలోచించిన మీదట రామారావు తిరిగి వుద్యోగంలో చేరే వరకన్నా కూటికోసం దమయంతి వుద్యోగంలో సాగాల్సి వుందవిపించింది. అంతకుమించి అప్పట్లో వేరే మార్గంలేదు.

కొంచెం స్వస్థత చిక్కింతర్వాత స్వయంగా వెళ్లి హెడ్‌మాస్టరుని కలుసుకున్నాడు. తనదేముంది సెక్రటరీని చూడమన్నాడు. వాడ్ని చూస్తేనే చిరాకెత్తింది. అయినా తమాయించుకున్నాడు. అర్జీ అందుకున్నాడు. యింకా పూర్తిగా కోలుకున్నట్లులేరే అంటూ అనుమానం వెలిబుచ్చాడు. వీడు వుద్యోగంలో చేరుతే ఎలా అని అనుమానంగా చూచాడు. కావాలనే అవమాన పరిచాడు.

అహం దెబ్బతింది రామారావుకి. అందుకే ఎదిరించే మాట్లాడాడు. అవసరమనుకుంటే వైద్యపరీక్షకు పంపమన్నాడు. తను పూర్తిగా కోలుకున్నానన్నాడు. అలా అని నువ్వనుకుంటున్నావని త్రోసిపుచ్చాడు సెక్రటరీ. కోపంతో నిజంగా త్రోసాడు రామారావు. దాంతో గలాభా జరిగింది.

మతి స్థిమితంలేక రామారావు సెక్రటరీ మీద చేయి చేసుకున్నాడన్నారు. అటువంటి వాడికి ఉద్యోగ మేమిటన్నారు. ఉద్యోగానికి ఉద్వాసన పలికి ఆ పోష్టులో యింకొకర్ని వేస్తే మంచిదన్నారు. అయినా తీరుబడిగా ఆలోచిద్దా మన్నారు.

దమయంతి ప్రార్థనమీద అంతవరకు జరిగిన కాలాన్ని సెలవుగా మంజూరు చేసి ఆ మొత్తం రామారావుకి యిచ్చి, యిక ఆ మ్యూలుతో ఋణం తీరిందన్నారు.

రామారావుకు ఏం చేయాలో తోచల్లా. ఇంట్లో జరుగుతున్నది చూస్తూ వుండలేక పోతున్నాడు. బయట వినే మాటలతో వుడికి పోతున్నాడు. అధికారులు చేసిన అన్యాయాలకు కుతకుతలాడి పోతున్నాడు. పై అధికారులని కలుసుకోవాలనుకున్నాడు. దమయంతితో చాల విషయాలు చర్చించాడు. చాలా చికాకులు వచ్చాయి,

ఎన్నో చిక్కులు ఎదురయ్యాయి. చేయగలిగింది లేదనిపిస్తోంది. అంతా చేతులు జారిపోయినట్లనిపిస్తోంది. దమయంతి ఆ విధంగానైనా వుద్యోగంలో కొనసాగాల్సిన అవసరం ఎంతైనా వుందని ఖచ్చితంగా చెప్పింది. లేకపోతే ఆకలిచావులు తప్పవంది.

'చచ్చినా ఫరవాలేదు. పరువు ముఖ్యం' అన్నాడు.

అది ఎప్పుడో పోయింది. ప్రాణాలన్నా మిగలాలంది. తమకోసం కాకపోయినా ఎదిగిన నీరజ కోసం అన్నా బ్రతకాలంది.

దాంతోతట్టుకోలేకపోయాడు రామారావు. చేతిలోవున్న డబ్బుతో బాధలు మరిచిపోవటానికంటూ మద్యానికి బానిసయ్యాడు. చేతిలో డబ్బు అయింతర్వాత భార్యని అర్థించాడు. తరువాత బ్రతిమిలాడాడు. రాసురాను చేయి చేసుకోవటం జరిగింది. ఒకరినిచూస్తే మరొకరికి అసహ్యం. తీవ్రమైన మనస్పర్ధలు, గొంగళి పురుగుని చూచినట్లు చూసుకునే వారు. అందుకే సాధ్యమైనంతవరకు ఒకరి నుంచి మరొకరు తప్పించుకు తిరుగేవారు. కేవలం డబ్బుకోసమే తన్ను ఆశ్రయిస్తున్న భర్తని చూస్తే చీడపురుగుని చూచినట్లుండేది దమయంతికి.

డబ్బుకోసం యింత నీచానికి దిగజారిన భార్యని చూస్తే చీదరింపుగా వుండేది రామారావుకి.

అయినా పూర్తిగా బంధముక్తి చేసుకోలేక పోతున్నారు. డబ్బుకోసం రామారావు, మగదిక్కుకోసం దమయంతి అలా సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

ఏదోపైములో కొంతప్పుడు కొన్నిరోజులకు కనబడేవాడు. వచ్చినప్పుడు బ్రతిమాలో భయపెట్టో డబ్బు చేజిక్కించుకునేవాడు. తిరిగి ఎక్కడ తిరిగేవాడోగాని ఆ డబ్బు అయేంతవరకు కనబడేవాడు కాదు.

యీ ఖర్చులతో ఒక విధంగా దమయంతి యిరకాటంలో పడింది. అందుకే సెక్రటరీని తానే ఆశ్రయించాల్సి వచ్చేది. తన అవసరాన్ని తీర్చుకుని ఓ పదో పరకో ముట్టచెప్పేవాడు.

నీరజ పెరిగింది. పెద్దదైంది. ఓరోజున తనతో వస్తూ సెక్రటరీ కంట బడింది. తర్వాత కలిసినప్పుడు పిల్లదాన్ని గురించి పరామర్శించాడు. ఏంచేయాలనుకుంటున్నావన్నాడు. పైపు పాసయ్యింది గనుక ఏదన్నా ఉద్యోగంలో పెడదామను కుంటున్నానన్నది.

'తనే వుద్యోగం కల్పిస్తే? తల్లిలాంటి వుద్యోగంలోకి దింపుతే' ఏదో స్ఫురించింది సెక్రటరీకి. 'అయితే యీసారి నీతో తీసుకురా! తెలివితేటలు అవీ చూసి వీలయితే మన స్కూల్లోనే ఏదో ఉద్యోగంలో వేయిద్దాం!'

దమయంతికి ఏమీ తోచలా! యింటివద్ద తల పట్టుకు కూర్చుంది. ఇంతలో రామారావు వచ్చాడు, డబ్బు తెమ్మన్నాడు.

కూతురి భవిష్యత్తు విషయం చర్చించాలంది. యిప్పుడా తీరికలేదన్నాడు. తప్పదంటూ జరిగింది చెప్పింది.

'దాన్ని నాశనం చేస్తాడేమో!?'

'ఆ భయంలేదు, మనం వున్నాంగా! అదన్నా గుట్టుగా ఉద్యోగం చేసుకోగలిగితే మనం ఎక్కడికన్నా పోవచ్చు, ఏం అయినా ఫరవాలేదు.'

'దాన్ని అలాగే చేస్తే' అనుమానంతో రామారావు పదేపదే అనటంతో, దమయంతికి అది నిజమే అనిపించింది. 'అయినా అలా జరక్కుండా చూస్తా'నంది.

'చూద్దాంగా' అంటూ చూస్తుండగానే డబ్బు గుంజుకుని బయటకు నడిచాడు రామారావు.

* * *

సాయంత్రం ఎనిమిది గంటల ప్రాంతంలో చేతులకు తిలకం పూసుకున్నట్లు, హోలీ పండుగ జరుపుకున్నట్లు, ఒంటిమీద గులాం చిలకరించినట్లు, అత్యవసర పనిమీద హడావిడిగా వచ్చినట్లున్నా, ధైర్యంగా పోలీస్టేషన్‌లోకి అడుగుపెట్టిన వ్యక్తిని చూసి సెంట్రీ జంకాడు. తిన్నగా స్టేషన్ లోపలకి నడిచాడు రామారావు.

'నేనే దమయంతిని చంపింది. అనుమానంగా వుందా? ఇదిగో రక్తపు మరకలు. ఇంకో శవం వుంది. అదీ తెలుస్తుంది.'

'నేనెవడ్ని ఎందుకు చంపాననుకుంటున్నారా? నేనే దమయంతి మొగుణ్ణి. మొదట్లో అసలు మొగుణ్ణి. తర్వాత పేరుకు మాత్రం మొగుణ్ణి. అయితే ఎందుకు చంపానంటారా?'

'ఒకళ్లనే కాదుగా! జంటగా నరికేసా.'


తేల్లగుడ్లువేసి చూస్తున్నాడు రైటర్.

'అవును. యీరోజు సాయంత్రం చీకటి పడుతుండగా దమయంతి, అంటే నా పెళ్లాం మా కూతురు నీరజని తీసుకుని స్కూలు సెక్రటరీ యింటికి వెళ్లింది. పూర్తిగా త్రాగినా అలవాటే కాబట్టి నేనూ ఫాలో అయ్యాను. వుద్యోగానికని వచ్చిన పిల్లదాన్ని వృత్తిలోకి దించాలనుకున్నాడా నీచుడు.

బ్రతిమిలాడింది—భయపెట్టింది. అయినా సెక్రటరీ నీరజను చెరపెట్టాడు. అంతా పొంచి చూస్తూనే వున్నా.

అసహాయస్థితిలో నీరజ. సహనం కోల్పోయిన దమయంతి సహాయం కోసం కాబోలు బయటకు పరుగెట్టింది. అదే సమయంలో నేను లోపలికి దూకా. ఆవేశం కట్టలు తెంచుకుంది.

కడుపుకోసం చాల అవమానాలే భరించా, అఖరికి ప్రేమించి పెళ్లి చేసుకున్న



ధర్మపథం

అనుగ్రహ తారతమ్యం

— బులుసు వేంకటరమణయ్య

పరమపదనాథుని దర్శనం కోసం వచ్చిన సనకసనందనులు ఎడ్డుకొన్న కారణంగా ద్వారపాలకులైన జయ విజయులు శాప గ్రస్తులై శ్రీహరికి తీరని విరోధులైనారు. మూడు జన్మలలో వారా విరోధాన్ని సాగించారు. శాపం పొందిన తర్వాత తొలి జన్మలో వారు హిరణ్యాక్ష, హిరణ్యకశిపులైనారు. తర్వాతి జన్మలో రావణ, కుంభకర్ణులుగానూ, మూడవ జన్మలో శిశుపాల, దంతవక్రులుగానూ జన్మించారు. హిరణ్యాక్షుడి కంటే హిరణ్యకశిపుడూ, కుంభకర్ణుడి కంటే రావణుడూ, దంతవక్రునికంటే శిశుపాలుడూ ఎక్కువ పగ కలిగి ఉన్నందున ఈ మూడు జన్మలలోనూ వారే ముఖ్యులుగా పేరు పడ్డారు.

భగవంతుడైన శ్రీహరి చేతిలో వీరు మరణించినందువల్ల ఎక్కువ భోగ భాగ్యాలు లభించాయి. వీరిలో శిశుపాలుడికి మాత్రం భగవంతునిలో లీనమయే భాగ్యం లభించింది. హిరణ్యకశిపులకు మాత్రం ఆ అదృష్టం కలగలేదు. ఇట్టి వ్యత్యాసం ఎందుకు కలగవలెను? అనే సందేహం పూర్వకాలంలోనే మైత్రేయాదులైన కొందరికి కలిగింది. ఆ సందేహానికి సమాధానం విష్ణు పురాణంలో చెప్పబడింది.

రాక్షసులకు రాజైన హిరణ్యకశిపుడు నిరాఘాటంగా రాజ్యాన్ని పాలించడం వల్ల తన్ను ఎదిరించేవారుగాని, తనకంటె అధికులు గాని ఎవ్వరూ లేరనే దృఢ విశ్వాసంతో ఉండేవాడు. శ్రీహరి నామాన్ని ఉచ్ఛరించడం గాని, వినడంగానీ ఇష్టం లేదు. తన్ను సంహరించడానికి వచ్చిన నృసింహమూర్తిని చూచి, వింత మృగమనే తలచాడు. కాని,భగవదవతార మూర్తి అనే భావన కలగలేదు. అందువల్ల శ్రీహరిలో ఐక్యం పొందలేక పోయాడు. భగవంతుని చేతిలో మరణించినందున ఇతరములైన రాజ్య భోగాలను మరుజన్మలో అనుభవింపగలిగాడు.

రావణుడుగా పుట్టినప్పుడు కూడా దురహంకారమే ఉండినది. మానవులను ఏమాత్రం లెక్కచెయ్యలేదు. భగవదవతారమూర్తియైన రామునియందు రావణునికి మానవుడనే భావన మాత్రమే ఉండినది. భగవన్మహిమను అతడు గ్రహించలేదు. నామాన్ని ఉచ్ఛరించలేదు. అందువల్ల మరణానంతరం శ్రీహరిలో లీనం కాలేదు. శ్రీరాముని చేతిలో చచ్చిన పుణ్యంవల్ల ఇతర లాభాలు పొందగలిగాడు.

శిశుపాలుని పద్ధతి వేరు. భగవన్మూర్తియగు శ్రీకృష్ణుని యందు తీరని ద్వేషం ఇతనికి ఉన్నది. అందువల్ల మనసులో ఎప్పుడూ శ్రీకృష్ణుడే మెలగేవాడు. అతన్ని నిందించినప్పుడు, అతని ఘన కార్యాలు పేర్కొనడం, అతని నామములను ఉచ్ఛరించడం ఎడతెగకుండా జరుగుతూనే ఉండేది. ద్వేష భావంతోనయినా సదా శ్రీహరి నామ స్మరణంవల్ల, మహత్కార్యాను పేర్కొనడం వల్ల శిశుపాలునికి అనన్య దుర్లభమైన భగవత్సాయుజ్యం లభించింది. ఇలా ఆయా పరిస్థితులను బట్టి భగవదనుగ్రహంలో వ్యత్యాసం కానవస్తుంది.

తప్పెవరిది!

దమయంతి యీ స్థితికి దిగజారినా, సహించి వూరుకున్నా. ఇంట్లో వుండలేక వ్యసనాలకు బానిసనై, ఆశలన్నీ నీరజ మీదే పెట్టుకుని బ్రతుకుతుంటె, దానికి సమాధికట్టబోతుంటే గింజుకుంటున్న బలిపశువులా అది నాశనం అయిపోతుంటె యిక చూస్తూ వూరుకోలేకపోయాను. ఆవేశంలో వాళ్ళని వదిలాను. అందుకే మొలలోంచి చాకు దూసా. ఒకే వేటుతో సెక్రటరీ నేల కొరిగాడు. నీరజ నిశ్చేష్టురాలయింది. అయితే వెంటనే అక్కడి నుంచి తప్పించుకోవాలని వేగంగా బయటికి వచ్చి గోదావరి స్టేషన్ చేరుకున్నా—

వీలయితే ఏదో ట్రైన్‌లో పూరా వొదిలి పారిపోదామని లేదా గోదావరిలో అంతా తుడిచేసుకుందామని. అయితే అక్కడ మరో సంఘటన.

అక్కడి పోలీసు స్టేషన్‌లో నుంచి బయటకి వస్తోంది దమయంతి. కారణం వూహించగలిగా. బహుశా సహాయం అర్థించి వుంటుంది. నేను ఎదురుపడగానే ఆదుర్దాగా ఏదో చెప్పబోయింది. నీరజని రక్షించాలని కొంత సౌజ్ఞల ద్వారా, కొంత మాటలద్వారా చెప్పబోయింది. అయితే నాలో సహనం చచ్చిపోయింది. కోపం కట్టలు తెంచుకుంది. దీనికంతకూ కారణం నువ్వుకదూ? వొద్దన్నా వినకుండా ఉద్యోగం అనే ఆశ కల్పించింది. ఈ ఊబిలోకి దించింది నువ్వేగా. వెనకా ముందూ చూడకుండా కసిగా ఓ పోటు పొడిచా! కత్తి లాగకుండానే అలాగే వదిలేసి యిలా వచ్చా! చేసుకోండి, యిక మీ యిష్టం వచ్చింది చేసుకోండి. నే ననుకున్నది నెరవేరింది. పాపుల్ని పొడిచేశా. పరలోకానికి పంపించేశా. పాపాన్ని చంపేశా. పాపానికి సమాధి కట్టేశా!"

ఏ భావనా లేకుండా తాపీగా చెబుతున్న రామారావుని చూసి నివ్వెరపోయారు అక్కడి పోలీసు సిబ్బంది!

* * *

యింతకీ తప్పెవరిది?

నిరర్థకజీవి అయిన రామారావుదా?

నిస్సహాయురాలయిన దమయంతిదా?

ఆ నిస్సహాయతను ఆసరాగా తీసుకుంటూ తమ సరదాలు తీర్చుకుంటున్న పెద్ద మనుష్యులదా?

యిట్టి స్థితిగతులకు కారణభూతమైన సమాజ వ్యవస్థదా?

చూస్తూ పట్టించుకోని ప్రభుత్వానిదా?

తప్పెవరిది?

తప్పెవరిది??

తప్పెవరిది???

అవీ - ఇవీ - అన్నీ

నమ్మలేని నిజాలు

రచయిత ఎం. డి. సౌజన్య వివిధ పత్రికలలో రాసిన చిత్ర విచిత్రమైన అంశాలు, సంఘటనలకు చెందిన వ్యాసాలను ఏర్చి కూర్చిన సంపుటం నమ్మలేని నిజాలు. 204 పుటల యీ గ్రంథం వెల 10 రూపాయలు. ముఖచిత్రం బాలి— బాగుంది. ప్రతులకు : శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్ ప్రయిజెస్, గవర్నర్‌పేట, విజయవాడ—2కి వ్రాయవచ్చును.

పూల దోసిళ్లు

గేయరచన : కన్నెకంటి రాజయాల్లాచారి. వెల రు 4—80. ప్రతులకు: శ్రీ రామదాసు అమరనాథ్, కవితా కుటీరం 12—14—8, ప్రకాశ్‌నగర్, నరసరావుపేటకి వ్రాయాలి.

నెఫ్జా వార్షికోత్సవం

నెల్లూరు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యాన, 1981 జనవరి రెండవ వారంలో నెఫ్జా నాటక కళాపరిషత్తు పదిహేడవ వార్షికోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంలో నెల్లూరు టవును హాలులో నాటక, నాటిక, ఏక పాత్రాభినయ పోటీలు రాష్ట్రస్థాయిలో జరుపబడుతాయి. ప్రవాసాంధ్రులు సైతం ఈ పోటీలలో పాల్గొనవచ్చును. దర్శకులు, నటీనటుల, ఇతర సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పోటీలు నిర్వహించబడుతాయి. వివరాలకు : సెక్రటరి, నెఫ్జా నాటక కళాపరిషత్ నెల్లూరుకి వ్రాయవచ్చును.

కవితా కదంబము

వివిధ రచయితల కలంనుండి వెలువడిన కవితలు ఇందులో ఉన్నాయి. వెల మూడు రూపాయలు. ప్రతులకు అభ్యుదయ భారతి, సారస్వతసమితి, నరసరావుపేటకి వ్రాయాలి.

ఉత్తరాలు

(5 వ పేజీ తరువాయి)

సీరియల్స్

శంకు ముఖ చిత్రంతో వెలువడిన 14.11.80 నాటి దీపావళి ప్రత్యేక వారపత్రిక చూడముచ్చటగా ఉంది. కార్టూన్లు, దీపావళి శీర్షిక చదువుతుంటే మా ఇంట్లో దీపావళి పండుగచేసుకున్నట్లు అనిపించింది. ఇకపోతే స్పందన, ప్రేమతీర్థం ఈ రెండు సీరియల్స్ చురుకుగా రేసుగుర్రాల్లాగా పరిగెడుతూ మాలాంటి ఖయిదీలకు కొంత రిలీఫ్‌ను ఇస్తున్నందులకు మీకు మా హృదయపూర్వక అభినందనలు. సినిమా విశేషాలు చాలా బాగున్నాయి.

అలేటి సుశీలా బుచ్చిబాబు,
దేవి రాజేశ్వరరావ్ [వరంగల్ జైల్]

* * *

ఆంధ్ర పత్రిక వారపత్రికలో నేను మువ్వల మురళి సీరియల్ మొదటినుండి చివరిదాకాచదివాను. ప్రపంచంలోని ఏవరికీ లేని పర్సనాలిటీ కలిగి ఉండి మానసికంగా ఉన్నతుడైన కృష్ణమనూంత్, రచయిత్రిగారు ఎంతో సస్పెన్స్ క్రియేట్ చేశాననుకునే చిన్న విషయాన్ని, తన అర్థాంగి, తన జీవితం సహచరితో చెప్పి, ఆమెని కన్విన్స్ చెయ్యకుండా, ఆమెని మానసికంగా అంత దారుణంగా హింసిస్తాడా? అంత సున్నిత మనస్కురాలైన హారిత మామూలు జీవితంలో అయితే ఆత్మహత్య చేసుకుంటుంది. కాని ఇది సంధ్యా దేవిగారి మువ్వల మురళి కాబట్టి అట్లా జరుగలేదు.

అంతే కాకుండా అన్నా చెల్లెళ్లను పాటకులు ప్రేయసీ ప్రియులేమో అని అనుకొనేలాగ ఆవిడ అభిప్రాయం చూస్తే అసహ్యమేస్తోంది. పైగా అన్నయ్యలను చూడగానే బుగ్గలు గులాబీలా పూస్తాయా? ఏ చెల్లెళ్లకయినా?

డి. రాధారాణి [సూర్యారావుపేట]

వంటలు

17.10.80 ఆంధ్ర పత్రికలో వంటలు శీర్షికన పద్మావతిగారు పూరి బొబ్బట్లు తయారు చేయుడంగురించి వ్రాశారు.

1] అందులో కావలసిన వస్తువులు పట్టికల్లో చక్కెరను గురించి కావలసిన మోతాదును గురించి తెలుపలేదు. కాని తయారు చేయుపద్ధతిలో చక్కెరను వాడారు.

2] పూరీలను ఒత్తుకొని కాల్చాలన్నారు. చపాతీలను కాలుస్తారు. కాని పూరీలను కాల్చరనుకొంటాను. పూరీలను వేయిస్తారు.

కె. బాబూప్రసాద్ [హైదరాబాద్]

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


"అమ్మాయి మొగుడు - మామకు
యముడు" లో జయమాలిని
NO
VETAPALEM